# వరంగల్ వార్త

వరంగల్, హనుమకొండ, మహబూబాబాద్, జయశంకర్, జనగామ, ములుగు

మంగళవారం 15, జూలై 2025 16 పేజీలు




బిఆర్ఎస్ హయంలో మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదు..

స్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి.. రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## కోటీశ్వర్లుగా చేసేందుకే

# ఇందిరా మహిళా శక్తి..



కాటారం, జూలై 14, ప్రభాతవార్త


మహిళా స్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం మంథని నియోజకవర్గ పరిదిలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హార్ మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బాంక్ లింకేజీ, ప్రమాద భీమా, రుణ భీమా, మహిళా సంఘాలు ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు, ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని తెలిపారు.

2 లో..

## కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి ప్రజా జీవనంలో కలవండి

2వ పేజీలో...

### మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పోస్టర్లు



ములుగు జిల్లా క్రైం బ్యూరో, జులై 14 , (ప్రభాతవార్త) అడవిలో ఉండి అన్నలు ఏం సాదించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపొవాలని మావోయిస్టు ఆత్మపరి రక్షణ ప్రజాప్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి.

## ఇచ్చిన అప్పు తీర్చమంటూ కిడ్నాప్

మూడు రోజులు బంధించి వేధింపులు

కిడ్నాపర్ల చెర నుండి తప్పించుకుని వందకు డయల్

సకాలంలో సహాయం అందించని పోలీసులు




9వ పేజీలో...

## వరంగల్‌లో మహిళా డాక్టర్ ఆత్మహత్య కలకలం

భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టిన ఇన్ స్టాగ్రామ్ రీల్స్

భర్త వేరొక మహిళతో వివాహేతర సంబంధం కారణమా

ఎంజీఎం ఆస్పత్రి మార్చారీకి డెడ్ బాడీ తరలింపు

రీల్స్ చేసే అమ్మాయితో తన భర్త ప్రేమాయణం అని

అనుమానం... అనాద లైన చిన్నారులు...

2 లో..



# స్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలి..

## బిఆర్ఎస్ హయంలో మహిళలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదు..

## కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకే ఇందిరా మహిళా శక్తి..

## రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

## కాటారంలో ఘనంగా ఇందిరా మహిళా శక్తి సంబరాలు




కాటారం, జూలై 14, ప్రభాతవార్త

మహిళా స్వశక్తి సంఘాలు క్రియాశీలకంగా పనిచేసి ఉపాధి అవకాశాలు పెంచుకోవాలని రాష్ట్ర ఐటి, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు తెలిపారు.సోమవారం మంథని నియోజకవర్గ పరిదిలోని కాటారం, మహాదేవపూర్, మహాముత్తారం, పలిమెల, మల్హర్ మండలాల పరిధిలోని స్వయం సహాయక సంఘాలకు జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ, సెర్ఫ్ ఆధ్వర్యంలో వడ్డీలేని రుణాలు, బాంక్ లింకేజీ, ప్రమాద భీమా, రుణ భీమా, మహిళా సంఘాలు ద్వారా నడుపుతున్న ఆర్టీసీ బస్సుకు అద్దె చెల్లింపులు, ఇందిరా మహిళా శక్తి సంబురాలు కార్యక్రమంలో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ ఇచ్చిన హామీ మేరకు కోటి మంది మహిళలను కోటీశ్వర్లుగా చేసేందుకు ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు, సోలార్ విద్యుత్ కేంద్రాలు, ఆర్టీసీ బస్సులు ఇస్తున్నామని తెలిపారు. సోలార్ విద్యుత్ ను రెడ్ కో సంస్థ ద్వారా తిరిగి ప్రభుత్వం కోనుగోలు చేస్తుందని తెలిపారు. ఈ ప్రాంతంలో లభ్యమయ్యే అటవీ ఉత్పత్తులకు మార్కెటింగ్ సౌకర్యాలు కల్పిస్తామని తెలిపారు. మహిళా సంఘాలు ద్వారా దాన్యం కొనుగోలు చేశామని తెలిపారు. ప్రభుత్వ ఉద్దేశ్యం, లక్ష్యం మహిళల ఆర్థికాభివృద్ధి ద్యేయంగా ప్రభుత్వం పని చేస్తున్నట్లు తెలిపారు. 36,34,751 లక్షల రూపాయలు ప్రమాద భీమా, రుణ భీమా 30 లక్షలు, బ్యాంకు లింకేజీ 10.30 కోట్లు, 69.03 లక్షలు వడ్డీలేని రుణాలు పంపిణీ చేసినట్లు తెలిపారు. డివిజన్ లో మొత్తం 3161 మహిళా సంఘాలలో 32070 మంది సభ్యులున్నారని తెలిపారు. మహిళలు తలచుకుంటే చేయలేనిది ఏమి ఉండదని ఇంట్లో వంట నుండి పిల్లల విద్యాబ్యాసం వరకు అన్నింటిలో మహిళలు ముందుంటారని తెలిపారు. గత 10 సంవత్సరాల కాలంలో మహిళలలకు పైసా కూడా వడ్డీలేని రుణాలు ఇవ్వలేదని తెలిపారు. అవసరాన్ని బట్టి రుణాలు, వనరులు సమకూర్చి మహిళలను ఆర్థికంగా అభివృద్ధి చేసి వ్యాపార వేత్తలుగా తయారు చేయనున్నట్లు తెలిపారు. మీ శక్తి, యుక్తి కి వాణిజ్య, వ్యాపార, ఉపాధి అవకాశాలు కల్పనకు ప్రభుత్వం గొప్ప ఆలోచనలతో ముందుకు పోతున్నట్లు తెలిపారు. మహిళా సంఘాల ద్వారా కోటి రూపాయలతో సోలార్ విద్యుత్ ప్లాంట్స్ ఏర్పాటు చేస్తున్నామని, తద్వారా ప్రభుత్వానికి విద్యుత్ విక్రయించి సంఘాల సభ్యులకు ఆదాయం సమకూర్చేలా చర్యలు తీసుకుంటున్నట్లు మంత్రి వివరించారు. వారం రోజుల్లో మండలానికి 100 మంది మహిళలకు కుట్టు మిషన్లలో శిక్షణా కార్యక్రమాలు నిర్వహణకు చర్యలు తీసుకోవాలని డీఆర్డీవోను ఆదేశించారు. మహిళా సంఘాలు తయారు చేసిన ఉత్పత్తులకు ప్రభుత్వమే మార్కెటింగ్ సౌకర్యం కల్పిస్తుందని అన్నారు. 200లోపు ఉచిత విద్యుత్తు, 500లకు గ్యాస్, నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు, రైతులకు రుణమాఫీ, 9 రోజులలో 9 వేల కోట్లు రైతు భరోసా, రేషన్ దుకాణాల ద్వారా పేదలకు సన్నబియ్యం ఇస్తున్నామని స్పష్టం చేశారు. దరఖాస్తు చేసిన ప్రతి ఒక్కరికి నూతన రేషన్ కార్డులు జారీ చేస్తునామన్నారు. జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..రాష్ట్ర ప్రభుత్వం మహిళల ఆర్థికాభివృద్ధికి విశేష కృషి చేస్తున్నట్లు తెలిపారు. మహిళా సంఘాలు ద్వారా ఇందిరామహిళా శక్తి క్యాంటీన్లు, వడ్డీలే ని రుణాలు, దాన్యం కొనుగోలు కేంద్రాలు, యూనిఫామ్స్ కుట్టించే పనులు, గణపురం, మహాదేవపూర్ లో మహిళా సంఘాల ద్వారా పెట్రోల్ బంకులు ఏర్పాటు చేయనున్నట్లు తెలిపారు. ఆర్టీసీ బస్సులు ఇస్తూ ఆర్థికాభివృద్ధి కి కృషి చేస్తున్నట్లు వివరించారు. మహిళా సాధికారితకు టీము వర్కుగా పనిచేయాలని ఆయన పిలుపునిచ్చారు.అనంతరం ఆత్మహత్య చేసుకున్న 6 రైతు కుటుంబాలకు ఒక్కో కుటుంబానికి 5 లక్షలు చొప్పున 30 లక్షలు ఆర్థిక సాయం అందించారు.ఈ కార్యక్రమంలో ట్రేడ్ ప్రమోషన్ ఛైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, స్థానికసంస్థల అదనపు కలెక్టర్ విజయలక్ష్మి, డిఆర్డీఓ బాలకృష్ణ, 5.మండలాల సింగిల్ విండో ఛైర్మన్లు, సమ్మక్క సారక్క జిల్లా మహిళా సమాఖ్య జిల్లా అధ్యక్షురాలు శ్రీలత, కార్యదర్శి రజిత తదితరులు పాల్గొన్నారు.



# కాలం చెల్లిన సిద్ధాంతాలను వీడి ప్రజా జీవనంలో కలవండి

## మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ పేరుతో చర్లలో వెలసిన వాల్ పోస్టర్లు



**ములుగు జిల్లా క్రైం బ్యూరో, జులై 14 , (ప్రభాతవార్త)** అడవిలో ఉండి అన్నలు ఏం సాదించేది లేదని కాలం చెల్లిన సిద్ధాంతాలు వీడి జనజీవన స్రవంతిలో కలిపోవాలని మావోయిస్టు ఆత్మపరి రక్షణ ప్రజాప్రంట్ పేరిట చర్లలో వాల్ పోస్టర్లు సోమవారం రాత్రి వెలిసాయి. సిద్ధాంతాల కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది ప్రశ్నించారు మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మ సంతృప్తిని మిగిల్చింది ఏమిటని అత్మసంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్లనాటి ఉద్యమ బాట ప్రజాధరణ లేక మోడువారిన బీడు భూమిలాగా అయ్యింది.మావోయిస్టు అగ్ర నాయకుల్లారా ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారిన ప్రజల జీవన విధానంలో పాత్రులు కావాలనిఅడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దు అనిఆయుధాలు వదిలేసి జనజీవన స్రవంతిలోకి కలవాలని మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించాలని చర్ల బస్టాండ్ సెంటర్ జూనియర్ కళాశాల రోడ్ ప్రాంతాలలోమావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజాఫ్రంట్ తెలంగాణ పేరిట వెలసిన వాల్ పోస్టర్లు కరపత్రాలలో పేర్కొనిఉంది.

# ఐఈడి పేలి ముగ్గురికి గాయాలు

ములుగు జిల్లా క్రైం బ్యూరో, జులై 14 , (ప్రభాతవార్త)

చత్తీస్‌గఢ్ రాష్ట్రం మద్దేడు పోలీస్ స్టేషన్ పరిధిలోని ధంగోల్ గ్రామానికి చెందిన కొందరు పుట్టకొక్కుల (మష్రూమ్స్) కోసం అటవి ప్రాంతానికి వెళ్లిన క్రమంలో అప్పటికే ఆ ప్రాంతంలో సెర్చ్ ఆపరేషన్ వచ్చే భద్రతా బలగాలను లక్షంగా చేసుకొని మావోయిస్టులు అమర్చిన ఐఈడి బాంబు పేలి ధంగోల్ గ్రామానికి చెందిన కుడియం కవిత కొర్సే సంతోష్ చిదెం కన్నయ్యలకు తీవ్రగాయాలైయ్యాయి.వీరిని హుటాహుటిన బీజాపూర్ జిల్లా వైద్యశాలకు తరలించారు.బర్మర్ తుపాకులు స్వాధీనంబీజాపూర్ జిల్లా జేగురుగొండ పోలీస్ స్టేషన్ పరిధిలోని టేకల్గూడెమ్ పుల్వంపార డిఆర్జీ సిఆర్పిఎఫ్ 150 బెటాలియన్ సంయుక్తంగా సెర్చ్ ఆపరేషన్ చేపట్టారు.ఈ క్రమంలో మావోయిస్టులు అడవిలో దాచి ఉంచిన నాలుగు బర్మర్ తుపాకులను కనిపెట్టి వాటిని స్వాధీనం చేసుకున్నారు.జిల్లా పోలీసు ఉన్నతాధికారులు వెల్లడించారు.



# వరంగల్‌లో మహిళా డాక్టర్ ఆత్మహత్య కలకలం

*భార్యాభర్తల మధ్య చిచ్చు పెట్టిన ఇన్ స్టాగ్రామ్ రీల్స్*

*తన భర్త వేరొక మహిళతో వివాహేతర సంబంధం కారణమా..*

*ఎంజీఎం ఆస్పత్రి మార్చూరీకి డెడ్ బాడీ తరలింపు*

*రీల్స్ చేసే అమ్మాయితో తన భర్త ప్రేమాయణం అని అనుమానం....*

*అనాద లైన చిన్నారులు...*

హన్మకొండ బ్యూరో, జులై 13 ప్రభాతవార్త

నేటి తరం మహిళలు ఉన్నత చదువులు చదువు కొని భవిష్యత్తు కు బంగారు బాట వేసుకుంటున్నారు. తమ కాళ్ళ మీదా స్వయంగా నిలపడుతున్నారు. తమ జీవన ప్రయాణంలో ఏ లాంటి ఆటు పోట్లు వచ్చిన ధైర్యంగా నిలపడుతున్న రోజులు. ముఖ్యంగా ఆర్థిక స్వేచ్ఛ ఎవరిమీద ఆధారపడకుండా జీవనాన్ని సాగిస్తున్నారు. మొదటి నుండి తల్లిదండ్రులు ఆడపిల్లలకు మంచి చదువు మంచి ఉద్యోగం వచ్చేవరకు సపోర్ట్‌గా నిలుస్తున్నారు. రోజులు మారి తరాలు మారిన ఆడపిల్లల ఆత్మహత్యలు ఆగడం లేదు. ప్రతినిత్యం ఏదో కారణం చేత మహిళలు ఆత్మహత్యలు చేసుకుంటున్నారు. ఆర్థిక స్వేచ్ఛ ఉన్నప్పటికీ ప్రేమ వ్యవహారాలు చిన్న చిన్న గొడవలకు మనస్థాపానికి గురై చనిపోతున్నారు. అదే తరహాలో హనుమకొండ జిల్లా కు చెందిన యువ డాక్టర్ ప్రత్యూష సోమవారం ఉదయం ఆత్మహత్య చేసుకున్న సంఘటన జిల్లాలో కలంకం రేపింది. తన భర్త సైతం డాక్టర్ కావడం అతనికి మరో స్త్రీతో అక్రమ సంబంధం ఉందని అనుమానంతో ఆత్మహత్యకు పాల్పడిందని అనుకుంటున్నారు. ప్రత్యూష తండ్రి మాత్రం తన బిడ్డను అల్లుడు వేధించి కొట్టేవాడని, మరో స్త్రీతో అక్రమ సంబంధం పెట్టుకున్నాడు అని పోలీస్ ఫిర్యాదు పేర్కొన్నాడు. మొత్తానికి ఏది ఏమైనా యువ డాక్టర్ ప్రత్యూష ఆత్మహత్య ఒక ఇద్దరు చిన్నారులను అనాధలుగా చేసింది. డాక్టర్ ఆత్మ హత్య స్థానిక పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నారు.

# పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టండి

*బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్*

*ఇంజనీరింగ్ రెవేన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై సమావేశం...*

*సర్వే కోసం **11** బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వుల జారీ*

వరంగల్ బ్యూరో, ప్రభాత వార్త

పారదర్శకంగా నల్లాల సర్వే చేపట్టాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులకు సూచించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లో ఇంజనీరింగ్ రెవెన్యూ అధికారులతో నల్లాల సర్వే నిర్వహణ పై ఏర్పాటు చేసిన సమావేశం లో కమిషనర్ పాల్గొని సమర్థవంతంగా చేపట్టుటకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భం గా కమిషనర్ మాట్లాడుతూ నల్లా లకు సంబంధించి వివిధ సమస్యల పరిష్కారానికి నగరవ్యాప్తంగా ఇప్పటికే సుమారు 70 వేల వరకు నల్లా కనెక్షన్ లు సమసాత్మకంగా ఉన్నట్లు గుర్తించడం జరిగిందని ఇందులో ప్రధానం గా 4 కేటగిరి లకు చెందిన అనధికారిక నల్లా కనెక్షన్ల గుర్తింపు, డబుల్ నల్లాల గుర్తింపు, బల్క్ వాటర్ వినియోగిస్తున్న వారిని గుర్తించడం, సి ఏ ఎన్(దితివి) నంబర్లు లేని నల్లాల గుర్తింపు కు సంబంధించి అసిస్టెంట్ ఇంజనీర్ల ఆధ్వర్యంలో బిల్ కలెక్టర్లు వార్డు ఆఫీసర్లతో 11 బృందాలను ఏర్పాటు చేస్తూ ఉత్తర్వులు కూడా జారీ చేయడం జరిగిందని, ఆయా బృందాల వారి గ్రూప్ లకు చెందిన ఏఈ ల ఆధ్వర్యం లో సర్వే నిర్వహించాల్సి ఉంటుందని ఒక్కో ఏ ఈ సుమారు 2 3 వేల గృహాలను క్షేత్ర స్థాయి లో సమగ్ర నల్లాలకు చెందిన సర్వే చేయాల్సి ఉంటుందని ఈ సర్వే పూర్తయితే నల్లా లకు సంబంధించిన సమస్యలు పరిష్కారం కావడం తో పాటు నల్లా లకు చెందిన గ్రీవెన్స్ ఫిర్యాదుల సంఖ్య గణనీయం గా తగ్గే అవకాశం ఉంటుందని అన్నారు. క్షేత్ర స్థాయి లో వార్డు అధికారులు బిల్ కలెక్టర్‌లు నిబద్ధతతో సర్వే చేపట్టాలని అనుమానాలు ఉంటే సంబంధిత ఏఈల ద్వారా నివృతి చేసుకుంటూ వాస్తవ సమాచారం నమోదుచేయాలని ఇందుకు సంబంధించిన ప్రోఫార్మా తయారు చేయాలని ఈ సందర్భంగా ఐటి మేనేజర్‌ను కమిషనర్ ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఇన్చార్జి ఎస్ ఈ మహేందర్ పన్నుల అధికారి రామకృష్ణ డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఈ ఈ మాధవి లత ఏ ఈ లు వార్డు అధికారులు తదితరులు పాల్గొన్నారు.



# వరంగల్‌కు ప్రధాన్యత తగ్గింది అనడం పెద్ది అవివేకానికి నిదర్శనం

**- మండల పార్టీ అధ్యక్షులు**

**కత్తి కిరణ్ కుమార్**



నర్సంపేట, జూలై 14, ప్రభాతవార్త
వరంగల్‌కు ప్రధాన్యత తగ్గింది అనడం పెద్ది అవివేకానికి నిదర్శనమని మండల పార్టీ అధ్యక్షులు కత్తి కిరణ్ కుమార్ అన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సోమవారం నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ప్రెస్ మీట్ ఏర్పాటు చేసి కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడినాక రాష్ట్రంలో వరంగల్‌కు ప్రధాన్యత తగ్గింది అనడం వారి అవివేకానికి నిదర్శనం కాంగ్రెస్ పార్టీ ఏర్పాడిన మరుక్షణం నుండి ప్రజలకు అందిస్తున్న సంక్షేమ పథకాలను చూసి మతిభ్రమించి మాట్లాడుతున్న మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి ఆనాడు వారు తెచ్చిన వందలకోట్ల పనులను రద్దుచేసి మళ్లీ అవే పనులను టెండర్లు ఎమ్మెల్యే కాంట్రాక్టు దక్కించుకున్నాడు అని అనడం వారి తెలివి తక్కువ తనానికి నిదర్శనం వందల కోట్ల పర్కులు తెచ్చే ముందు ఎన్నికల కోడ్ వస్తుందని తెలియదా ఎన్నికలు సమీపిస్తున్న వేళ ఈ బిఆర్ఎస్ నాయకులకు ప్రజల అభివృద్ధి గుర్తుకు వస్తుంది సాధ్యం కానీ దొంగ జీవోలు తెచ్చి ఈ బిఆర్ఎస్ నాయకులు గత పది సంవత్సరాలు ప్రజలను రైతులను మోసం చేసింది నిజం కాదా అని అన్నారు. గత పది సంవత్సరాలలో కొనుగోలు కేంద్రాలలో రైస్ మిల్లర్లతో కుమ్మక్కై రైతులను నిండా ముంచినది మీ టిఆర్ఎస్ నాయకులు కాదా అని ప్రశ్నించారు. మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి సివిల్ సప్లై కార్పొరేషన్ చైర్మన్‌గా ఉన్నప్పుడు మక్కలు మరియు గోనే సంచుల కొనుగోలు వ్యవసాయ అధికారిని అడ్డుపెట్టుకొని వందల కోట్లు స్కామ్ చేసింది నిజం కాదా స్కాములు మీరు చేసి కాంగ్రెస్ పార్టీని విమర్శించడం మీ చేతగాని తనానికి నిదర్శనమని అన్నారు.




## ఆనకట్ట నిర్మాణంలో పాలకుల విఫలం

చెన్నారావుపేట, జూలై 14, ప్రభాతవార్త



మండలంలోని పాపయ్యపేట సుద్దరేవుల ఆనకట్టను నిర్మించడంలో పాలకులు విఫలమయ్యారని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా. గోగుల రాణా ప్రతాప్‌రెడ్డి విమర్శించారు. స్థానిక నాయకులు, రైతులతో కలిసి సోమవారం పాఖాల వట్టెవాగు ప్రాంతాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా పరిసర ప్రాంతాలు పరిశీలించి రైతులు పడుతున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నో ఏండ్లుగా ఈ ప్రాంతంలో రైతులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. గత బిఆర్ఎస్, ప్రస్తుత కాంగ్రెస్ ప్రభుత్వాలు నిర్లక్ష్యం చేయడం మంచిది కాదన్నారు. పాఖాల వట్టెవాగు అవతల సుమారు 600 ఎకరాల ఆయకట్టు సాగవుతుందన్నారు. మండలంలోని పాపయ్యపేట, పరిసర ప్రాంతాల రైతులు వాగుదాటేందుకు ఎన్నో



ఇబ్బందులు పడుతున్నారన్నారు. అంతేగాక రైతులు చనిపోయిన సందర్భాలు ఉన్నాయన్నారు. ఇన్ని ఇబ్బందులు ఉన్నప్పటికి అధికారంలో ఉన్న పాలకులు స్పందించక పోవడం విడ్డూరంగా ఉందన్నారు. రైతుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకొని ప్రభుత్వాలు స్పందించి వంతెన నిర్మాణం జరిగేలా చూడాలని వారు కోరుతున్నారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకుదవ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, మండల కార్యదర్శి కొండ్లె లక్ష్మీనారాయణ, మరాఠి ఉప్పలయ్య, మేర్గు యాకయ్య, కోటగిరి నారాయణ, సదర్‌లాల్, శశిధర్, కాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్సీ మల్లన్నపై దాడి అమానుష చర్య

నర్సంపేట, జూలై 14, ప్రభాతవార్త



బీసీల కోసం, బీసీ హక్కులు సాధించడం కోసం బీసీ రాజ్యాధికారాన్ని తీసుకురావడం కోసం నిరంతరం శ్రమిస్తున్న తీన్మార్‌మల్లన్నకు సంబంధించిన క్యూ న్యూస్ కార్యాలయంపై ఎమ్మెల్సీ మల్లన్నపై దాడి అమానుష చర్య అని, ఈ దాడులను తీవ్రంగా ఖండిస్తున్నట్లు మెపా(ముదిరాజ్ ఎంప్లాయిస్ అండ్ ప్రొఫెషనల్ అసోసియేషన్) వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, రాష్ట్ర కమిటీ పేర్కొన్నారు. నర్సంపేటలోని డివిజన్ కార్యాలయంలో సోమవారం జిల్లా ప్రధాన కార్యదర్శి పెండ్యాల కృష్ణ ముదిరాజ్ అధ్యక్షతన నిర్వహించిన విలేకరుల సమావేశంలో పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ బీసీ బిడ్డగా బీసీల రాజ్యాధికారమే లక్ష్యంగా నిరంతరం పనిచేస్తున్న నాయకుడు తీన్మార్‌మల్లన్న అని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలో ఎవరికి ఎప్పుడు ఏ ఆపద వచ్చినా ముందుండే తీన్మార్ మల్లన్న కార్యాలయంపై దాడి చేయడం సరికాదన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు పొన్నం రాజు, పులి ప్రభాకర్, నీరటి రాజు, సింగారపు రామకృష్ణ, డివిజన్ నాయకులు ధోని చేరాలు, జెట్టబోయిన రాజేందర్, కమలహాసన్, బండారి ప్రకాష్ ముదిరాజ్‌లు పాల్గొన్నారు.

## డివిజన్ నాయకుడు మహేందర్ ముదిరాజ్‌కి మత్స్య వియోగం

ఖానాపూర్, జూలై 14, ప్రభాతవార్త
గత నాలుగు సంవత్సరాలుగా వరంగల్ జిల్లా ఖానాపూర్ మండలం, అశోక్ నగర్‌కు చెందిన మెపా నర్సంపేట డివిజన్ నాయకులు చెలకలపల్లి మహేందర్ తల్లి చంద్రకళ రొమ్ము క్యాన్సర్ సంబంధిత వ్యాధితో బాధపడుతూ సోమవారం మృతి చెందారు. విషయం తెలుసుకున్న మెపా వ్యవస్థాపక రాష్ట్ర అధ్యక్షులు పులి దేవేందర్ ముదిరాజ్, అశోక్ నగర్ మెపా నాయకులు, కుల పెద్దలు చంద్రకళ మృతికి చింతిస్తూ పూలమాలవేసి నివాళులర్పించారు. అనంతరం పులి దేవేందర్ ముదిరాజ్ మాట్లాడుతూ జాతి బిడ్డల కష్ట సుఖాలతో మెపా ముందుంటుందని మహేందర్ కుటుంబానికి మెపా ఎల్లవేళలా అండదండగా ఉంటుందని, చంద్రకళ మృతి చెందడం బాధకమని, వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. మెపా వరంగల్ జిల్లా నాయకులు చిలక చందు ముదిరాజ్, అశోక్‌నగర్ కుల పెద్దమనుషులు కుంట నరేష్, మొద్దు సాంబయ్య, జినుకల సారంగం, గొర్రె రమేష్, లక్క ప్రవీణ్, శేఖర్, రాజు, సాంబయ్య, సంతోష్, రాజు, యాకంబరం, సతీష్, రాజు, మొగిలి, నాగేష్, మల్లయ్య, వీరయ్యతో పాటు మెపా నాయకులు, గ్రామస్తులు పాల్గొన్నారు.



## గ్రీన్ ర్యాలీ నిర్వహించిన గీతాంజలి హైస్కూల్ విద్యార్థులు

నర్సంపేట, జూలై 14, ప్రభాతవార్త



నర్సంపేట పట్టణంలోని గీతాంజలి ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ విద్యార్థులు మొక్కలు నాటండి-పర్యావరణాన్ని కాపాడండి అనే నినాదంలో అంబేద్కర్ సెంటర్ నుండి వరంగల్ రోడ్డు చౌరస్తా వరకు గ్రీన్ ర్యాలీని నిర్వహించారని పాఠశాల ప్రిన్సిపల్ గూడూరు ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా పాల్గొన్న గీతాంజలి విద్యాసంస్థల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు మాట్లాడుతూ రోజురోజుకు పెరుగుతున్న వాతావరణ కాలుష్యాన్ని దృష్టిలో ఉంచుకొని దానిని నివారించే మార్గాలను అన్వేషించాలని తెలిపారు. పర్యావరణ కాలుష్యం పెరిగి భవిష్యత్తులో మనం పీల్చే గాలిని కూడా కొనుక్కోవాల్సిన పరిస్థితులు వస్తాయని అన్నారు. ఈ పర్యావరణ కాలుష్యాన్ని నివారించాలంటే చెట్లే నాటడం ఒకటే సరైన మార్గమని అన్నారు. ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్ మాట్లాడుతూ విద్యార్థులందరూ తమ పుట్టినరోజున తప్పకుండా ఒక మొక్కను నాటి దానిని పర్యవేక్షించే బాధ్యతను తీసుకోవాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో పాఠశాల చైర్మన్ వేములపల్లి సుబ్బారావు, ప్రిన్సిపల్ ప్రవీణ్ కుమార్, ఉపాధ్యాయుని ఉపాధ్యాయులు పవన్, పూర్ణచందర్, రాజు, రాధా, వీరన్న, అజయ్, మహేష్, సోనీ, శంకర్, మహేందర్, హుస్సేన్, కృష్ణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## మల్లయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటు

**-ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి**

ఖానాపూర్, జూలై 14, ప్రభాతవార్త



మల్లయ్య మరణం ప్రజా ఉద్యమాలకు తీరని లోటని ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి అన్నారు. ఖానాపురం మండలం, దబ్బీర్‌పేట గ్రామానికి చెందిన ఎంసిపిఐయు సీనియర్ నాయకుడు, ఓంకార్ సహచరుడు మాజీ సర్పంచ్ ఆకారపు మల్లయ్య వృద్ధాప్యంతో బాధపడుతూ మరణించారు. ఈ వార్త తెలిసిన వెంటనే ఎంసిపిఐయు రాష్ట్ర కార్యదర్శి గాదగోని రవి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్, ప్రజానాట్యమండలి రాష్ట్ర కార్యదర్శి కన్నం వెంకన్న, ఖానాపురం మండల కార్యదర్శి కలకోట్ల యాదగిరి, ఏఐసిటియు జిల్లా అధ్యక్షులు ఎండి మాషూక్, దబ్బీర్‌పేట గ్రామానికి చేరుకొని మల్లయ్య మృతదేహంపై పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా రవి మాట్లాడుతూ ఆకారపు మల్లయ్య నీతి నిజాయితీగా విలువల కోసం పనిచేశారని, దబ్బీర్‌పేట గ్రామ సర్పంచ్‌గా ప్రజలకు ఉన్నతమైన సేవలు అందించారని ఏనాడు అవినీతి, లంచగొండితనం వైపు చూడలేదని నిస్వార్థంగా బ్రతికిన కమ్యూనిస్టు అని కొనియాడారు. తన వృత్తి పని చేసుకుంటూ సాదాసీదాగా ప్రజలతో మమేకమై ప్రజల కష్టసుఖాల్లో పాలుపంచుకున్నాడన్నారు. ఆయన మరణం పీడిత ప్రజలకు తీరని లోటని వారి త్యాగాల బాటలో కొనసాగుతామన్నారు. ఈ కార్యక్రమంలో వారి కుటుంబ సభ్యులు గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## ఇందిరమ్మ గృహాలు వేగవంతం చేయాలి

దుగ్గొండి, జూలై 14, ప్రభాతవార్త
ఇందిరమ్మ గృహాలు వేగవంతంగా చేయాలని ఎంపిడివో డా. లెక్కల అరుందతి అన్నారు. మండలంలోని రేబల్లె గ్రామంలో సోమవారం ఇందిరమ్మ గృహాల నిర్మాణాలను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇందిరమ్మ గృహాలు నాణ్యత ప్రమాణాలు లోపించకుండా నిర్మాణ పనులు చేపట్టాలన్నారు. త్వరగా పూర్తి చేసి బిల్లులు పొందాలన్నారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి శివ తదితరులు పాల్గొన్నారు.



# కాటారం వార్త

## దివ్యాంగుల సంఘం అధ్యక్షునిగా గోవు రవీందర్

కాటారం, జూలై 14, ప్రభాతవార్త



జయశంకర్ భూపాలపల్లి జిల్లా వికలాంగుల హక్కుల పోరాట సమితి ఆధ్వర్యంలో మండల కమిటీ నియమించినట్లు తెలిపారు. ముఖ్య అతిథులుగా జయశంకర్ భూపాలపల్లి జిల్లా అధ్యక్షులు మాచర్ల వంశీకృష్ణ గౌడ్, ఉపాధ్యక్షులు దుర్గం శంకరయ్య ముఖ్య అతిథులుగా ఎమ్మార్పీఎస్ మండల ఇంచార్జ్ కేసారపు నరేష్, ఎమ్మార్పీఎస్ మండల అధ్యక్షుడు మంతెన చిరంజీవి మాదిగ హాజరయ్యారు. కాటారం మండల అధ్యక్షునిగా గోవు రవీందర్, ఉపాధ్యక్షుడిగా దడిగల సత్యంని ఏకగ్రీవంగా నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో వికలాంగులు, వృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు, బీడి కార్మికులు, గీత కార్మికులు, పింఛన్‌దారులు పాల్గొన్నారు.

## క్రీడా మైదానం ఏర్పాటు చేయాలని మంత్రికి వినతి

కాళేశ్వరం, జూలై 14, ప్రభాతవార్త



మహాదేవపూర్ మండలం కాళేశ్వరంలో క్రీడలు ఆడుకోవడానికి వ్యాయామాలు చేయడానికి యువకులు తీవ్ర ఇబ్బందులు ఎదురుకుంటున్నారు. సోమవారం మహాదేవపూర్‌లో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు పర్యటనలో యువకులు మంత్రి శ్రీధర్‌బాబుకు క్రీడా స్థలం ఏర్పాటు చేయాలని వినతిపత్రం సమర్పించారు. గతంలో పలుమార్లు జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ దృష్టికి తీసుకువెళ్లినప్పటికీ ఫలితం శూన్యమని యువకులు వాపోయారు. ఈసారైనా క్రీడా మైదానం ఏర్పాటు చేసే విధంగా మంత్రి శ్రీధర్‌బాబు చర్యలు తీసుకోవాలని వినతిపత్రంలో వారు కోరారు. స్పందించిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు మైదానం ఏర్పాటు చేసే విధంగా జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో చెమ్మాల సుధీర్ కుమార్, నగునూరి రాజు గౌడ్, పాలం లక్ష్మీ ...స్వామి, బడికల సతీష్, కొండ్రా మణీష్, మహేష్, సంతోష్ పాల్గొన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులను పరిష్కరించాలి

**-రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్**

**-జిల్లా ప్రజావాణిలో 58దరఖాస్తుల స్వీకరణ**

ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి బ్యూరో



సమస్య పరిష్కారం కోరుతూ ప్రజావాణిలో ప్రజలు అందచేసిన దరఖాస్తులు పరిష్కారానికి అధికారులు చర్యలు తీసుకోవాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ పడాల అశోక్ కుమార్ తెలిపారు. సోమవారం ఐడిఓసి కార్యాలయంలో అన్ని శాఖల అధికారులతో నిర్వహించిన ప్రజావాణిలో జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజల నుండి ఫిర్యాదులు, సమస్యల దరఖాస్తులను స్వీకరించారు. ప్రజావాణిలో మొత్తం 58 దరఖాస్తులు వచ్చినట్లు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..పెండింగ్‌లో ఉన్న అన్ని ప్రజావాణి దరఖాస్తులతో పాటు ప్రజాభవన్ హైదరాబాద్ నుండి వచ్చిన దరఖాస్తులు పరిష్కరించి, పరిష్కార నివేదికలు అందచేయాలని ఆదేశించారు. ప్రజావాణిలో వచ్చిన దరఖాస్తులను పెండింగ్‌లో ఉంచొద్దని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ రవి, అన్ని శాఖల జిల్లా అధికారులు తదితరులు పాల్గొన్నారు.

## బిఆర్ఎస్ ఆధ్వర్యంలో బహుజనగణమన పుస్తకావిష్కరణ

కాటారం, జూలై 14, ప్రభాతవార్త



మంథని మాజీ ఎమ్మెల్యే పుట్ట మధుకర్ ఆదేశాల మేరకు బిఆర్ఎస్ కాటారం మండల పార్టీ ఇంచార్జి జోడు శ్రీనివాస్ ఆధ్వర్యంలో గౌరీ శంకర్ రచించిన బహుజనగణమన పుస్తకావిష్కరణ చేశారు. ఈసందర్భంగా నాయకులు జోడు శ్రీనివాస్, జక్కు శ్రావణ్, డివైఎఫ్ఐ నాయకులు శ్రీకాంత్ మాట్లాడుతూ.. జూలూరి గౌరీ శంకర్ బహుజనగణమన పుస్తకంలో బహుజనుల యొక్క సాధక బాధకల పైన అనాదిగా బహుజనులు పడుతున్న ఇబ్బందుల పైన సుదీర్ఘమైనటువంటి, కవితా సంపుటిని రచించి, బహుజనుల యొక్క బాధలను కళ్ళకు కట్టినట్లు చూపించడం జరిగిందన్నారు. తరాలు మారుతున్న తలరాతలు మారని జాతులు ఏవైనా ఉన్నాయంటే వారు బహుజనులేనని, ఇప్పటికైనా మన స్వేచ్ఛ స్వతంత్ర హక్కుల కోసం ఐక్యమత్యంతో పోరాడుదామని, ఆయన రాసిన కవిత్వాలు, రచనలు బహుజనులు నూతన ఉత్తేజాన్ని నింపుతాయని, బహుజనుల హక్కులను చేరుకోవడానికి, ఇవి ఆయుధాలుగా ఉపయోగపడతాయని, అక్షరాలను ఆయుధాలుగా చేసి పదును పెట్టి ఆయన రాసినటువంటి రచనలు బహుజనులలో నూతన ఉత్తేజాన్ని నింపుతాయనీ అన్నారు. కార్యక్రమంలో పూర వెంకటేశ్వరరావు, పంతకాని సదువలి, కొండగొర్ల వెంకటస్వామి, వంగల రాజేంద్రచారి, ఉప్పు సంతోష్, ముల్కలపల్లి శ్రీలక్ష్మీ ...మ చౌదరి, జాడి శ్రీశైలం, అత్కూరి బాలరాజు, ఎండీ మున్నా, గుండ్లపల్లి అశోక్, తూటి మనోహర్, బోడ తిరుపతి, కన్నూరు స్వామి, బొడ్డు సుధాకర్, పాగే రజాకర్, మాదాసు మొండయ్య, జిముడ వంశీ, ఎండీ జమీర్, కాటారపు రాజమొగిలి, రాజు, గూడూరు మల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

## నేడు విద్యుత్ సమస్యల పరిష్కార వేదిక

**మండల ప్రజలు వినియోగించుకోవాలన్న**

**ఏ డి ఈ నాగరాజు**

మల్హర్ రావు, జూలై 14, ప్రభాతవా

పలిమెల మండలంలోని సర్వాయి పేట సబ్‌స్టేషన్ ఆవరణలో నేడు (మంగళవారం) విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కారం కోసం దరఖాస్తు చేసుకోవాలని కాటారం ఏ డి ఈ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు. విని యోగదారుల ఫిర్యాదుల పరిష్కార వేదిక ఛైర్మన్ ఎన్వీ వేణుగోపాలచారితో పాటు విద్యుత్ శాఖ అధి కారులు పాల్గొంటారని తెలిపారు. విద్యుత్ పునరుద్ధ రణ, కాలిపోయిన ట్రాన్స్ ఫార్మర్ల మార్పు దం, వోల్టేజీ హెచ్చుతగ్గులు, డిస్ట్రిబ్యూషన్ సిస్టం పెంపు, లోపాలు ఉన్న మీటర్ల మార్చడం, నూతన సర్వీసుల మంజూరు, అదనపు లోడ్ క్రమబద్ధీకరణ తదితర సమస్యల పరిష్కారం కోసం వినియోగదారుల నుండి రాత పూర్వకంగా ఫిర్యాదులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఫిర్యా దుల స్వీకరణ ఉదయం 10:30 నుంచి మధ్యాహ్నం ఒంటి గంట వరకు ఉంటుందని వివరించారు.

## కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు

చెన్నారావుపేట, జూలై 14, ప్రభాతవార్త



కేంద్ర ప్రభుత్వం ద్వారానే గ్రామాల్లో అభివృద్ధి పనులు జరుగుతున్నాయని బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి డా.గోగుల రాణాప్రతాప్‌రెడ్డి అన్నారు. మండలంలోని పాపయ్యపేట గ్రామంలో సోమవారం కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన స్థానిక సంస్థల ఎన్నికలు జరుపడం లేదన్నారు. దీంతో అభివృద్ధి కుంటుపడుతుందన్నారు. అయినప్పటికి అన్ని రాష్ట్రాల మాదిరిగానే కేంద్ర ప్రభుత్వం తెలంగాణ రాష్ట్రానికి నిధులు కేటాయిస్తుందన్నారు. దీంతో అభివృద్ధి సంక్షేమమే ధ్యేయంగా బిజెపి ప్రభుత్వం పనిచేస్తుందన్నారు.

**-బిజెపిలో పలువురు చేరిక....**

కాగా మండలంలోని పాపయ్యపేట, అమృతండా గ్రామాల నుంచి కోరె మల్లేశం, మేరుగు స్వామి, మేరుగు రాములు, మేరుగు నవీన్, లావుడ్య రమేష్, తేజావత్ సురేష్, బోడ కృష్ణ, లక్ష్మణ్‌తో పాటు మరికొంత మంది వివిధ పార్టీల నుంచి ప్రతాప్‌రెడ్డి సమక్షంలో బిజెపిలో చేరారు. ఈ కార్యక్రమంలో మండల పార్టీ అధ్యక్షులు దామెరుప్పుల శేఖర్, జిల్లా కౌన్సిల్ మెంబర్ దుంకుదవ్వ రంజిత్, సీనియర్ నాయకులు వనపర్తి మల్లయ్య, బిజెవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, మండల ప్రధాన కార్యదర్శి మురహరి విజయ్, మండల కార్యదర్శి కొండ్లె లక్ష్మీనారాయణ, మరాఠి ఉప్పలయ్య, మేర్గు యాకయ్య, కోటగిరి నారాయణ, సదర్‌లాల్, శశిధర్, కాటి హరీష్ తదితరులు పాల్గొన్నారు.

## అకాల మరణంపొందిన కుటుంబాలకు ఆర్థికసాయం అందించాలి

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయంలో తాత్కాలిక బోధనేతర ఉద్యోగులుగా పని చేస్తూ అకాల మరణం పొందిన ఉద్యోగుల కుటుంబీకులకు ఇవ్వాల్సిన ఆర్థిక సహకారం తక్షణమే అందించాలని వర్సిటీ రిజిస్ట్రార్ ఆచార్య వల్లూరు రామచంద్రంను కలిసి వినతి పత్రం అందించారు. సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయ బోధనేతర కాంట్రాక్టు ఉద్యోగ సంఘం ఆధ్వర్యంలో మరణించిన ఉద్యోగుల కుటుంబీకులతో కలిసి రిజిస్ట్రార్ కు వినతి పత్రం ఇచ్చారు. తాత్కాలిక ఉద్యోగి అకాల మరణం చెందితే ఆ కుటుంబానికి రూపాయలు ఐదు లక్షలు ఇవ్వాలని విశ్వవిద్యాలయ ఉత్తర్వులు ఉన్నాయని, కానీ అట్టి ఉత్తర్వులను అమలు చేయకుండా గత అధికారులు తాత్సారం చేయడంతో కుటుంబాలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్నాయని,వెనువెంటనే మరణించిన కుటుంబానికి ఒక్కొక్కరికి ఐదు లక్షల రూపాయల చొప్పున ఆర్థిక సహకారం అందించి కుటుంబాలను ఆదుకోవాలని కోరారు. సమస్యను ఉపకులపతి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేందుకు కృషి చేస్తానని రిజిస్ట్రార్ హామీ ఇచ్చినట్లు సంఘ నాయకులు తెలిపారు. రిజిస్ట్రార్ ను కలిసిన వారిలో నాయకులు డాక్టర్ పొడిచెట్టి విష్ణువర్ధన్, నాగుల శివప్రసాద్, కొడవటిగంటి దయాకర్, బొచ్చు గోపి, మరణించిన కుటుంబీకుల సభ్యులు తదితరులు ఉన్నారు.

## వ్యాస సంపుటి ఆవిష్కరించిన కేయూ విసి..!

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త :

కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల జర్నలిజం విభాగంలో సహాయ ఆచార్యులుగా పనిచేస్తున్న డాక్టర్ రక్కిరెడ్డి ఆదిరెడ్డి సామాజిక, విద్య, వైద్య,ఆర్థిక, వ్యవసాయ రంగంపై రచించిన వ్యాస సంపుటి పుస్తకం సోమవారం కాకతీయ విశ్వవిద్యాలయం ఉపకులపతి ఆచార్య కర్నాటి ప్రతాపరెడ్డి ఆవిష్కరించారు. ఈ సందర్భంగా ప్రొఫెసర్ ప్రతాపరెడ్డి మాట్లాడుతూ ఎప్పటికప్పుడు సామాజిక, ఆర్థిక, వ్యవసాయ రంగాలపై అవగాహన పెంపొందించుకొని వ్యాసాలు రచించడం ఒక మంచి సాంప్రదాయమని, సమాజంలో నెలకొన్న అంశాలను ఎన్నుకొని రచించడం గర్వించదగ్గ విషయం అని ఆయన అన్నారు. ఈ సందర్భంగా కేయూ రిజిస్ట్రర్ ఆచార్య రామచంద్రం మాట్లాడుతూ సామాజిక అవగాహనను కలిగి ఉన్న వ్యక్తులు మాత్రమే ఇటువంటి రచనలు చేయగలరని ఆయన అన్నారు. ఆర్ట్స్ కళాశాల ప్రిన్సిపల్ ప్రొఫెసర్ సుకరి జ్యోతి మాట్లాడుతూ అధ్యాపకులు సామాజిక సమస్యలను అవగాహన చేసుకుని రచనల ద్వారా సమాజానికి తెలియజేయడం మంచి కార్యాచరణ ప్రణాళికన్ని ఆమె అన్నారు. డాక్టర్ ఆదిరెడ్డి, డాక్టర్ హరికుమార్, సీనియర్ పాత్రికేయులు డి.రమేష్, కేయూ పీఆర్ఓ డాక్టర్. పృథ్వీరాజ్ తదితరులు పాల్గొన్నారు.

# కనకదుర్గ లైన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణ స్వీకారోత్సవం

## ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐపిడిజి లైన్ కుందూరు వెంకటరెడ్డి

*జూలై 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:13 07 2025 న లయన్స్ క్లబ్ ఆఫ్ కనకదుర్గ ఇన్స్టాలేషన్ ప్రోగ్రాం హనంకొండ పెన్షనర్స్ అసోసియేషన్ ఆఫీస్ లో జరిగింది. ఈ సందర్భంగా కనకదుర్గ లైన్స్ క్లబ్ నూతన కమిటీ ప్రమాణస్వీకారం జరిగింది. ఈ సమావేశానికి క్లబ్ పూర్వ అధ్యాక్ష్యురాలు లైన్ సి. ఉమాదేవి ప్రీసైడ్ చేశారు. దీనికి ముఖ్య అతిధి గా ఐ పి డి జి లైన్. కుందూరు వెంకట్ రెడ్డి హాజరు కాగా, సమావేశకర్తగా బిల్లా సులోచన వ్యవహరించారు. ఈ సంవత్సరం ప్రెసిడెంట్ గా లైన్. ఎం. అన్నదేవి, సెక్రెటరీ గా జె. శోభా, ట్రెజరర్ గా డి. మంజుల గార్లను లైన్ ఐ పి డి జి. ఎన్.వెంకట్ రెడ్డి ఇంస్టాలేషన్ ఆఫీసర్ గా ఉండి ప్రమాణ స్వీకారం చేయించారు. ఈ సమావేశానికి పిడిజి. లైన్.ముచ్చరాజిరెడ్డి, ఎస్ వి డి జి. లైన్. పుట్ట హరికిషన్ రెడ్డి, పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు ఈ. నర్సింహా రెడ్డి , జీఎస్టీ. లైన్.రేవూరి రమణారెడ్డి, జి ఎల్ టి లైన్. వి. శారదా, ఎఫ్ డబ్ల్యూ సి. లైన్.ఉమార్తా, ఇతర ముఖ్య పెద్దలతోపాటు ఈ క్లబ్ వైస్ పెసిడెంట్ లైన్.శశికల పిఆర్వో లైన్.అడ్డూరి లైన్ సి.హెచ్.రాజశేఖర్, లైన్ ఈ.రాజకుమార్ , మరియు ఇతర క్లబ్ ల నుండి లయన్స్ లీడర్స్, సభ్యులు హాజరయ్యారు. ఈ క్లబ్బు ముఖ్య ఉద్దేశం ఇంతకుముందు ప్రజలకు అనేక సేవాకార్యక్రమాలు చేసి జిల్లాలో ముందున్నాము, ఇప్పుడూకూడా ఇంకా మంచి సేవా కార్యక్రమాలు చేసి జిల్లాలో మొదటి స్థానంలో ఉంటామని




వాగ్దానం చేశారు. ఈ సమావేశంలో భాగంగా లైన్. బిల్లా సులోచన భర్త అగు లైన్.బిళ్ళ సుబ్బారావు లైన్. ఆకూరి రాజేశ్వర్ వారి తధానంతరం వారి శరీరాన్ని కాకతీయ మెడికల్ కాలేజికి డొనేట్ చేస్తానని ప్రకటించటం జరిగింది. ఈ విధంగా లయన్స్ క్లబ్స్ ద్వారా పేద ప్రజలకు,అనాధ పిల్లలకు, దివ్యాంగులకు, మానసిక రోగులకు మరియు వైద్య పరంగా నేత్ర చికిత్స గాని ఇతర వైద్య సహాయం చేస్తూ అనేక సేవా కార్యక్రమాలు చేయడం జరుగుతుందన్నారు. మరియు ఇంకెవరైనా సేవ చెయ్యాలని దాతలు ఉంటే ఈ క్లబ్ లో సభ్యులు కాండీ సేవ చెయ్యండి అని కోరడం జరిగింది.



## సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

*నర్సింహులపేట,జులై14..*



.మండలంలోని జయపురం గ్రామంలో నర్సింహులపేట పోలీస్ ల ఆధ్వర్యంలో మహబూబాబాద్ జిల్లా పోలీస్ జాగృతి బృందం వారిచే సోమవారం రాత్రి కళాజాత అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా జాగృతి బృందం సభ్యులు సతీష్ మాట్లాడుతూ.. సైబర్ నేరాల పట్ల అప్రమత్తంగా ఉండాలని అన్నారు.మూఢనమ్మకాలు డయల్ 100,సీసీ కెమెరాల ఉపయోగాలు,చైన్ స్నాచింగ్ ల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని అన్నారు.సాంకేతిక అంశాలపై ప్రజలు జాగ్రత్తగా ఉండాలని,యువత మద్యం మత్తులో జీవితాలను నాశనం చేసుకోవద్దని సూచించారు.మండలంలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు చోటు చేసుకోకుండా అప్రమత్తంగా ఉంటున్నామని నర్సింహులపేట పోలీసులు తెలిపారు.ఈ కార్యక్రమంలో గ్రామస్తులు ఐలయ్య వాసు నెల కుర్తి అశోక్ రెడ్డి గోపాల్ రెడ్డి భద్రయ్య ఉప్పలయ్య వెంకన్న జాగృతి సభ్యులు, గ్రామస్తులు తదితరులు ఉన్నారు.

# బీసీలు ఏకం కావాలి

## ఛలో హైదరాబాద్ ను విజయవంతం చేయాలి

### ప్రభుత్వ మాజీ చీఫ్ విప్, దాస్యం వినయ్ భాస్కర్

*జులై 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*

:బాలసముద్రంలోని బీఆర్ఎస్ పార్టీ హనుమకొండ జిల్లా కార్యాలయం నందు వెనుకబడిన తరగతుల ప్రజాప్రతినిధుల వేదిక నిర్వహిస్తున్న హలో బీసీ చలో హైదరాబాద్ కార్యక్రమ పోస్టర్ ను సోమవారం రోజున దాస్యం వినయ్ భాస్కర్ ఆవిష్కరించారు.ఈ సందర్భంగా దాస్యం వినయ్ భాస్కర్ మాట్లాడుతూబీసీలతో కాంగ్రెస్ ఓట్ల రాజకీయం చేస్తోందని విమర్శించారు. 2023 సాధారణ ఎన్నికల సమయంలో కామారెడ్డి బీసీ డిక్లరేషన్ పేరుతో బీసీల ఓట్లు దండుకొని కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిందని, కానీ నేడు బీసీ ల రిజర్వేషన్లు అమలు చేయమంటే మాత్రం నాటకాలు ఆడుతోందని అన్నారు. కామారెడ్డి డిక్లరేషన్ లో భాగంగా బీసీలకు బడ్జెట్లో 20 వేల కోట్ల నిధులు కేటాయిస్తామని హామీ ఇచ్చిన కాంగ్రెస్ ప్రభుత్వం గడిచిన రెండు



బడ్జెట్లలో కేవలం 7 వేల కోట్లు, 9 వేల కోట్ల లోపు మాత్రమే కేటాయించిందని వివరించారు.కాంగ్రెస్ పార్టీ బీసీలను రాజకీయంగా, ఆర్థికంగా మోసం చేస్తుందని, కాంగ్రెస్ మోసాన్ని ఎండగట్టేందుకు బీసీలందరూ ఏకమై సమర శంఖం పూరించాలని సూచించారు.జులై 15 న హైదరాబాదులోని ఇందిరాపార్క్ వద్ద నిర్వహించబోతున్న బీసీల మహాధర్నా కార్యక్రమానికి పెద్ద ఎత్తున బీసీలందరూ హాజరుకావాలని కోరారు.పోస్టర్ ఆవిష్కర ణ కార్యక్రమంలో కార్పొరేటర్ సోదా కిరణ్, బీసీ నాయకులు పులి రజినీకాంత్ ముదిరాజ్, నరెడ్ల శ్రీధర్, దూలం వెంకన్న గౌడ్, గండు అశోక్ యాదవ్, మూటిక రాజు యాదవ్, గంద్రకోట రాకేష్ యాదవ్, బుద్దె వెంకన్న పెరుక, పోలపెల్లి రామ్మూర్తి రజక, గుల్లపెల్లి వీరాస్వామి నయీ బ్రాహ్మణ, పబ్బోజు శ్రీకాంత్ చారి, రాజ్ కుమార్, పబ్బతి రాకేష్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## రౌడీ షీటర్లు సత్ప్రవర్తనతో ఉండాలి

### హన్మకొండ ఏ సి పి నర్సింగరావు

*జులై 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్*



:సోమవారం హన్మకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో ఉన్న రౌడీ షీటర్ లకు హన్మకొండ ఏసీపీ నర్సింహారావు హనుమకొండ పోలీస్ స్టేషన్లో కౌన్సిలింగ్ ఇచ్చారు. ఈ సందర్భంగా ఏసిపి నర్సింగరావు మాట్లాడుతూ రౌడీ షీటర్లు భూతగాదాలు, కొట్లాటలు, బెదిరింపులకు పాల్పడితే వారిపై కఠినమైన చర్యలు తీసుకుంటామని, శాంతి భద్రతలకు విఘాతం కలిగించే విధంగా ప్రవర్తిస్తే వారిపై పీడియాక్ట్ నమోదు చేస్తామని, చిన్న పెట్టి కేసులలో కూడా తల దూర్చకుండా సత్ప్రవర్తనతో ఉండాలని హెచ్చరించారు. ఈ కౌన్సిలింగ్ లో హనుమకొండ సీఐ మచ్చ శివకుమార్, ఎస్సైలు కిషోర్, సతీష్ లు ఉన్నారు.

## యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణాన్ని యూనివర్సిటీ భూములలో చేపట్టవద్దు.

*జులై 14, ప్రభాతవార్త, హన్మకొండ టౌన్ :*



సోమవారం కాకతీయ యూనివర్సిటి భూములను కాపాడాలని, యూనివర్సిటీ భూములలో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ నిర్మాణం చేపట్టవద్దని కాకతీయ యూనివర్సిటీ విద్యార్థి సంఘాల ఆధ్వర్యంలో సిపిఐ(లీలి) న్యూ డెమోక్రసీ తెలంగాణ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు జె. వి ఛలపతి కి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సందర్భంగా జె. వి ఛలపతి మాట్లాడుతూ యూనివర్సిటీ కి భవిష్యత్తులో చాలా రకాల కోర్సులు అందుబాటులోకి వస్తాయి, వాటికీ అనుగుణంగా భవనాలు, విద్యార్థులకు సరిపడా హాస్టల్స్, నూతన ఆవిష్కరణల కోసం రీసెర్చ్ సెంటర్లు, అధ్యయన కేంద్రాలు చాలా వరకు భూములు అవసరం పడతాయి, కావున ఏదైతే యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూలు నిర్మాణం కోసం యూనివర్సిటీ పాలకమండలి 15 ఎకరాలను కేటాయిస్తూ తీసుకున్న నిర్ణయాన్ని వెంటనే వెనక్కి తీసుకోవాలని, భవిష్యత్తు లో యూనివర్సిటీ అవసరాల దృశ్య రెసిడెన్షియల్ స్కూల్ ని ఇతర ప్రభుత్వ భూములలో నిర్మించాలన్నరు. ఈ కార్యక్రమం లో పిడిఎస్యు ఉమ్మడి వరంగల్ జిల్లా కార్యదర్శి మర్రి మహేష్, ఏఐఎఫ్డిఎస్ రాష్ట్ర కార్యదర్శి గడ్డం నాగార్జున,డిఎస్ఏ రాష్ట్ర కన్వీనర్ కామగోని శ్రావణ్, ఎస్ ఎస్ యు జిల్లా అధ్యక్షులు ఎల్తూరి సాయికుమార్, ఏఐడీఎస్ఓ జిల్లా ఉపాధ్యక్షులు మధుసూదన్ లతోపాటు విద్యార్థి సంఘ నాయకులు ఉప్పుల శివ, రాజు, చెట్టుపల్లి శివ కుమార్, రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

# రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం

*.శాయంపేట, జులై 14, (ప్రభాతవార్త*

)రైతుల సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయమని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు.ఈ మేరకు సోమవారం మండలంలోని జోగంపల్లి చలివాగు ప్రాజెక్టుకు దిగువన ఉన్న పంట పొలాలకు ఎమ్మెల్యే నీటిపారుదల శాఖ, ఇతర శాఖల అధికారులు, కాంగ్రెస్ నేతలతో కలిసి నీళ్లలో పూలు చల్లి కొబ్బరికాయ కొట్టి తూము గేట్ వాల్వ్ తిప్పి నీటిని కిందికి వదిలారు. అనంతరం ఎమ్మెల్యే మీడియాతో ఎమ్మెల్యే మాట్లాడుతూ రైతు సంక్షేమమే సీఎం రేవంత్ రెడ్డి ప్రజా ప్రభుత్వ ధ్యేయమని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన మొదటి ఏడాదిలోనే రైతులకు ఏకకాలంలో రెండు లక్షల రుణమాఫీ చేసిందన్నారు. రైతులు బాగుంటేనే గ్రామాలు అభివృద్ధి చెందుతాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్యే వెంట పలువురు నేతలు, కార్యకర్తలు ఉన్నారు.



# ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణాలలో వేగం పెంచాలి

.జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ములుగు జిల్లా కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్., అదనపు కలెక్టర్లు సి హెచ్ మహేందర్ జి, సంపత్ రావు లతో కలిసి ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం పై సోమవారం సంబంధిత అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా వ్యాప్తంగా ఇందిరమ్మ ఇండ్లు మంజూరు అయి గ్రౌండింగ్ కాక మిగిలిన ఉన్న ఇండ్లు వారంలోగా నిర్మాణ పనులను గ్రౌండింగ్ చేసేలా సంబంధిత అధికారులు సమన్వయంతో ప్రోత్సహించాలని అన్నారు. ఇందిరమ్మ ఇండ్ల పథకంలో నిర్మాణపు పనులు పూర్తి చేయడంలో జిల్లాను ముందు వరుసలో ఉంచాలని కోరారు. ఇందిరమ్మ ఇంటిని ఎంత త్వరగా పూర్తి చేస్తే అంతే త్వరగా బిల్లులు కూడా అందిస్తామని లబ్ధిదారులకు తెలియజేయాలన్నారు. లక్ష్యానికి అనుగుణంగా ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలు పూర్తయ్యేలా నిరంతర పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ అధికారులను కోరారు. మండలాల వారీగా కేటాయించిన లక్ష్యం, లబ్ధిదారుల నిర్ధారణ, మంజూరీలు తెలిపిన వాటిలో ఎన్ని ఇళ్ల నిర్మాణాలు ప్రారంభం అయ్యాయి, అవి ఏ దశలో ఉన్నాయి, క్షేత్రస్థాయిలో ఏమైనా సమస్యలు ఉన్నాయా అని కలెక్టర్ అధికారులను ఆరా తీశారు. లబ్ధిదారుల ఎంపిక, గ్రౌండింగ్ విషయంలో వెనుకంజలో ఉన్న మండలాలను గుర్తించి, లక్ష్య సాధన కోసం అంకిత భావంతో పని చేయాలని కలెక్టర్ సూచించారు. ముఖ్యంగా పంచాయతీ కార్యదర్శులు క్షేత్రస్థాయిలో లబ్దిదారులను నేరుగా కలిసి, వారు వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా ప్రోత్సహించాలని, ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ ప్రక్రియను నిశిత పర్యవేక్షణ జరపాలని కలెక్టర్ ఆదేశించారు. ఇళ్ల నిర్మాణాలకు నిధుల సమస్య ఎంతమాత్రం లేదని,



నిర్మాణాలు చేపడుతున్న లబ్దిదారులకు ఆయా దశలను బట్టి వెంటవెంటనే వారి ఖాతాలలో నిధులు జమ చేయడం జరుగుతోందని కలెక్టర్ స్పష్టం చేశారు. నిర్మాణ పనులు సకాలంలో పూర్తి చేసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇళ్ల లబ్ధిదారులు ముగ్గు పోసి, ఇల్లు పునాది తీసుకునేలా అధికారులు చొరవ చూపాలన్నారు. ఇందిరమ్మ ఇండ్లు నిర్మాణం చేపట్టిన ప్రతి లబ్ధిదారుడికి ప్రభుత్వం ఉచితంగా ఇసుకను అందజేస్తోందని కలెక్టర్ తెలిపారు. జిల్లాలో ఇసుక అందుబాటులో ఉందని, లబ్ధిదారులకు కేటాయించిన దగ్గరి నుండి తీసుకోవాలని స్పష్టం చేశారు. ఇంటి నిర్మాణం పనులను దశలవారీగా పూర్తి చేస్తూ సంబంధిత ఫోటోలు, వివరాలను వెబ్‌సైట్‌లో తప్పనిసరిగా నమోదు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. నిర్మాణ నాణ్యతకు ఎలాంటి రాజీ లేకుండా పని చేయాలని, లబ్ధిదారులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్లు, ఎంపిడిఓ లు హౌసింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# 5 గురు మావోయిస్టులు లొంగుబాటు

ములుగు జిల్లా క్రైమ్ ప్రభాత వార్త,

ములుగు జిల్లా పోలీసులు, సిఆర్పిఎఫ్ బెటాలియన్ అధికారులు ఆదివాసీ ప్రజల అభివృద్ధి, సంక్షేమం కోసం సంయుక్తంగా చేపట్టిన "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే అవగాహన కార్యక్రమం ఫలితంగా, అలాగే తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు శాఖ కల్పిస్తున్న పునరావాస సదుపాయాల గురించి తెలుసుకొని, నక్సలిజాన్ని విడిచిపెట్టి ప్రశాంతమైన జీవితం గడపాలనే ఉద్దేశ్యంతో నిషేధిత మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాలలో పనిచేస్తున్న ఐదుగురు సభ్యులు (ఇందులో ఇద్దరు మహిళలు) ఈ రోజు జిల్లా ఎస్పీడాక్టర్ శబరిష్.పి, ఐపీఎస్ సమక్షంలో లొంగిపోయారు. వీరిలో ఒకరు ఏసీఎం హోదాలో నలుగురు పార్టీ సభ్యులుగా ఉన్నారు. ఈ సంవత్సరం జనవరి 2025 నుండి ఇప్పటివరకు, ములుగు జిల్లాలో మొత్తం 73 మంది మావోయిస్టు పార్టీకి చెందిన వివిధ హోదాల్లోని సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారని పోలీస్ వర్గాలు తెలిపాయివీరందరికీ పునరావాస పథకానికి అనుగుణంగా తగిన సదుపాయాలు ప్రభుత్వం ద్వారా అందించ బడుతున్నాయన్నారు. మావోయిస్టు పార్టీ రోజు రోజుకూ క్షీణిస్తున్న పరిస్థితిని చూస్తూ, క్రింది స్థాయి క్యాడర్లు పై స్థాయి నాయకత్వాన్ని వ్యతిరేకిస్తూ, రహస్య ఉద్యమ జీవితాన్ని వదిలి



తాము కూడా కుటుంబాల వెంట శాంతియుత జీవితాన్ని గడపాలని భావిస్తున్నారనీ అన్నారు. ఇదే కారణంగా ఇప్పటివరకు ములుగు జిల్లాలోనే 73 మంది సాయుధ మావోయిస్టు పార్టీకి చెందిన సభ్యులు జనజీవన స్రవంతిలో కలిశారన్నారు. అడవుల్లో ఉన్న ఆదివాసీ గ్రామాల ప్రజలు మావోయిస్టులకు సహకరించడం మానేయడంతో, ఆహార పదార్థాలు కూడా అందక, క్యాడర్ల ఆరోగ్యం క్షీణించిందని తెలుస్తోంది. ఒక ప్రాంతం నుండి మరొక ప్రాంతానికి నడవడానికి కూడా శక్తి లేనంతగా శారీరక పరిస్థితి దిగజారినట్టు తెలుస్తుంది. వీరిలో 90!! పైగా క్యాడర్లు నిరుపేద ఆదివాసీలు. తమ కుటుంబాల అభివృద్ధి కోసం మావోయిస్టు పార్టీని వీడి, ప్రజాస్వామ్య ప్రభుత్వాల మార్గంలో అభివృద్ధికి భాగస్వాములవు తున్నారు. ఇది నిజంగా శుభపరిణామం. మావోయిస్టు పార్టీలో ఇంకా ఉన్న సభ్యులకు విజ్ఞప్తి - మీరు కూడా "పోరు కన్నా ఊరు మిన్న - మన ఊరికి తిరిగి రండి" అనే నినాదాన్ని నమ్మి జనజీవన స్రవంతిలో కలవండని అన్నారు. ఇప్పటివరకు లొంగుబాటు చేసిన 73 మంది సాయుధ సభ్యులకు లక్షల రూపాయల నగదు రివార్డులు, తక్షణ సహాయం, పునరావాస సదు పాయాలు అందించ బద్దాయని తెలిపారు. తెలంగాణ ప్రభుత్వం ఆదివాసీల అభివృద్ధి పట్ల బలమైన నిబద్ధతతో ఉన్నదని, పోలీసు శాఖ కూడా తన వంతు బాధ్యతగా కృషి చేస్తున్నదన్నారు. కర్రెగుట్టల అటవీ ప్రాంతాల్లోని ఆదివాసీలు తమ సంపదను స్వేచ్ఛగా ఉపయోగించు కునేలా పోలీసు శాఖ, కేంద్ర బలగాల సహకారం అందిస్తున్నాయన్నారు. ఈరోజు లొంగిపోయిన 5 గురు మావోయిస్టు సభ్యులు శ్యామల రాజేష్, కడ్తి ఇడుమ, ఉకే జోగి, బాడిశ బీమా, ముచ్చకి జోగి ప్రతి ఒక్కరికి రూ.25,000చొప్పున మొత్తం రూ.1,25,000/ ఇవ్వ బడింది. తదుపరి వారి హోదాల ఆధారంగా మిగిలిన మొత్తం రూ.6,75,000/ను ఆధార్ కార్డు, బ్యాంక్ ఖాతా వివరాలు అందిన అనంతరం వారి ఖాతాల్లో చెక్కుల రూపంలో జమ చేయబడుతుందని అన్నారు.

## ప్రజావాణి దరఖాస్తులు పరిష్కారానికి సత్వరమే కృషి...

జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్.

ప్రజావాణికి వచ్చిన ధరఖాస్తులు.

గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15.

**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** ప్రజా సమస్యల సత్వర పరిష్కారం కోసం నిర్వహిస్తున్న ప్రజావాణి కార్యక్రమంలో వచ్చే ఫిర్యాదులకు ప్రాధాన్యతనిస్తూ త్వరితగతిన పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టి.ఎస్. అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి 75 దరఖాస్తులు రాగా అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 30, భూ సమస్యలు 25, ఉపాధి కల్పనకు 02, పెన్షన్ 03, ఇతర శాఖలకు సంబంధించినవి 15 ఫిర్యాదులు అందాయి. జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ రెవిన్యూ సి హెచ్ మహేందర్ జి, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు లకు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. కాగా, అర్జీలను పెండింగ్ లో పెట్టకుండా ఎప్పటికప్పుడు పరిశీలన జరుపుతూ, సమస్యలను పరిష్కరించాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఫిర్యాదులపై చేపట్టిన చర్యలను వివరిస్తూ అర్జీదారులకు సమాచారం తెలియజేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్ వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



# ములుగు వార్త

## మహిళా సంఘాల మగువలకు ఆర్థిక చేకూర్పు

అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. )



**ములుగు జిల్లా బ్యూరో ప్రభాత వార్త,** మహిళలకు ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలకు విరివిగా బ్యాంకు రుణాలు అందించుట జరుగుతుందని అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు (డి.ఆర్.డి.ఓ. ) సోమవారం ఒక ప్రకటనలో తెలిపారు. గత ఆర్థిక సంవత్సరం 202425 కు గాను రూ.223 కోట్ల లక్ష్యానికి గాను 2596 సంఘాలకు రూ.230 కోట్లు ప్రగతి (103.80!!) సాధించినందుకు రాష్ట్రస్థాయిలో ములుగు జిల్లా పురస్కారం అందుకున్నదని తెలిపారు. ఈ ఆర్థిక సంవత్సరం అనగా 2025 26 గాను రూ.222 కోట్ల లక్ష్యానికి గాను ఇప్పటివరకు 618 సంఘాలకు గాను రూ.54 కోట్ల 39 లక్షల ప్రగతి సాదించడం జరిగినదని, వ్యవసాయ పెట్టుబడితో పాటుగా ఈ బ్యాంకు రుణాలతో మహిళలు వివిధ రకాల ఆదాయ అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరుగుతుందని, చిన్న తరహా వ్యాపారాలు ఫ్యాన్సీ స్టోర్లు, కిరాణం, హోటల్, పిండి గిర్నీలు, చికెన్ షాపుల వంటి వ్యాపారాలకి పెటు బడులుగా ఉన్న వ్యపారాలు పెంపొందించుకొడానికి ఉపయోగించుకోవడం జరుగుచున్నదని ఆయన తెలిపారు.

## ఖాళీ బిందెలతో రోడ్డెక్కిన మహిళలు..



**ములుగు జిల్లా క్రైమ్(వెంకటాపురం)ప్రభాత వార్త,** తలాపునే గోదారి ఉన్న గుక్కెడు మంచినీళ్ల కోసం మన్యంలో ఆదివాసి గ్రామాలు అల్లలాడుతున్నాయి. తాగడానికి నీరు లేక అష్ట కష్టాలు పడుతున్న వెంకటాపురం మండలంలోనిభోదాపురం గ్రామస్థులు ఖాళీ బిందెలతో రోడ్డుపై బైఠాయించి నిరసన వ్యక్తం చేసిన ఘటన జిల్లావ్యాప్తంగా సంచలనం సృష్టించింది. తమ గ్రామంలో మూడు నెలలుగా మంచినీటి సౌకర్యం అందుబాటులో లేదని ఖాళీ బిందెలతో నిరసన వ్యక్తం చేసిన మహిళలు ఆగ్రహం వ్యక్తం చేశారు. తాగునీటి సమస్యపై తమ గ్రామ పంచాయతీ కార్యదర్శి దృష్టికి తీసుకెళ్లిన పంచాయతీలో నిధులు లేవు అని తెలిపినట్టు సమాచారం. ప్రజలు మంచినీళ్లు లేక ఇబ్బంది పడుతున్న నిరక్ష్యంగా వ్యవహరిస్తున్న పంచాయతీ కార్యదర్శిని తక్షణమే వీధిలో నుంచి తొలగించాలని గ్రామ ప్రజలు ఆరోపిస్తున్నారని వినికిడి. ఇప్పటికైనా జిల్లా ఉన్నతాధికారులు తక్షణమే స్పందించి తమ గ్రామంలో నెలకొన్న మంచినీటి సమస్యను తక్షణమే పరిష్కరించాలని బోధపురం గ్రామ ప్రజలు కోరుతున్నారు.

## ఉచిత వైద్య శిబిరం

**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** మండల కేంద్రం పరిధిలోని అటవీ ప్రాంతంలో నివసిస్తున్న బండ్లపహాడ్ గొత్తికోయ గూడెంలో సోమవారం ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ శ్రీకాంత్ ఆధ్వర్యంలో వైద్య శిబిరాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా 42 మందికి పరీక్షలు నిర్వహించగా అవసరమైన ముగ్గురికి మలేరియా పరీక్షలు నిర్వహించారు. అవసరమైన వారికి మందులను అందజేశారు. దాంతోపాటు మండల కేంద్రంలో కొన్ని కాలనీలలో ఇంటింటి ఫీవర్ సర్వేను చేపట్టారు. ఇంటి పరిసరాలలో నిల్వ ఉన్న నీటిని పారబోశారు. గ్రామస్తులకు పరిసరాల పరిశుభ్రతపై డాక్టర్ శ్రీకాంత్ అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ చందన, ఏఎన్ఎంలు అనురాధ, స్వప్న, శోభా, హెల్త్ అసిస్టెంట్ వెంకట్ రెడ్డి, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

# సైబర్ వల.. స్పందిస్తే విలవిల..

డిజిటల్ ప్రపంచంలో పెరుగుతున్న మోసాలు
డిజిటల్ యుగంలో కనిపించే కొత్త ప్రమాదం
అప్రమత్తంగా లేకుంటే అంతే సంగతులు
ఎస్బిఐ రివార్డ్, పిఎం కిసాన్ పేరిట వాట్సాప్ లో ఫేక్ ఏపికే ఫైల్స్ లింక్ ఓపెన్ చేస్తే మొబైల్ హ్యాకింగ్ కు గురి
సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి



**ప్రభాతవార్త, వెంకటాపూర్(రామప్ప):** రోజు రోజుకు సైబర్ నేరాలు హద్దులు దాటుతున్నాయి.. డిజిటల్ యుగం పుంజు కుంటున్న కొద్దీ సైబర్ నేరాలు కూడా అదే వేగంతో విస్తరిస్తున్నాయి. సైబర్ నేరగాళ్ల ఆధునిక సాంకేతికతను వాడుతూ వ్యక్తిగత డేటా, బ్యాంకింగ్ సమాచారం, సోషల్ మీడియా ఖాతాలను టార్గెట్ చేస్తున్నారు. ఇంటర్నెట్, మొబైల్, సోషల్ మీడియా వాడకం విస్తృతమైన ఈ కాలంలో వ్యక్తిగతంగా, వ్యవస్థాగతంగా మనం ఎదుర్కొంటున్న అతిపెద్ద సవాలు "సైబర్ నేరాలు". ఇవి కేవలం ఆర్థిక నష్టాలకే కాక, మానసిక, సామాజిక భద్రతకు, ప్రభుత్వ, ప్రైవేట్ సంస్థలకు కూడా పెద్ద ముప్పుగా మారుతోంది..

### వాట్సాప్ లో చక్కర్లు కొడుతున్న ఫేక్ ఏపికే ఫైల్స్

ఈరోజుల్లో వాట్సాప్ ను అందరూ తెగ వాడేస్తున్నారు. ఒకప్పుడు పెద్దలకు, పిల్లలకు వాట్సాప్ అంటే ఏంటో తెలిసేదే కాదు. కానీ ఈరోజుల్లో మాత్రం వాట్సాప్ అంటే తెలియని వారు లేరు. వాట్సాప్ లలో ఫ్రెండ్స్ గ్రూపులని, ఫ్యామిలీ గ్రూపులని, గ్రామానికి సంబంధించిన గ్రూపులని క్రియేట్ చేసుకొని ఏదైనా సమాచారాన్ని గ్రూపుల ద్వారా అందిస్తున్నారు. ఇదే అదునుగా భావించిన సైబర్ నేరగాళ్ల వాట్సాప్ ను టార్గెట్ చేసి ఫేక్ ఏపికే ఫైల్ ని సృష్టించి గ్రూపులలో చేరే విధంగా పంపిస్తున్నారు. ఎవరైనా ఈ ఫైల్ ని ఓపెన్ చేయడం వల్ల వారి ఫోన్ వెంటనే హ్యాకింగ్ కి గురైపోతుంది. వెంటనే వారి ప్రొఫైల్ డిపి మరియు పేరు మారిపోతుంది. దానంతట అదే వివిధ గ్రూపులలో ఆ ఫైల్ పంపించబడుతుంది. దింతో మన మొబైల్ లోని డేటా అంతటా సైబర్ నేరగాళ్ల చేతిలో చిక్కుతుంది.

### యాప్స్ ద్వారా పెట్టుబడి మోసాలు..

ప్రస్తుత డిజిటల్ యుగంలో పెట్టుబడి పేరుతో ఎన్నో యాప్స్ పుట్టు కొస్తున్నాయి. అధిక లాభాల ఆశ చూపుతూ యువత, గృహిణులు, ఉద్యోగులు ఇలా అన్ని వర్గాల మనుషులను లక్ష్యంగా చేసుకుని మోసాలు జరుగుతున్నాయి. మొబైల్ యాప్ ఆధారంగా నేరగాళ్లు అమాయకులను లక్షల రూపాయలు నష్టపెట్టిస్తున్నారు. ఒక చిన్న పెట్టుబడితో మొదలైన నమ్మకం చివరకు అధిక డబ్బులు నష్టానికి దారితీసే యాప్స్ ఈ మధ్య తెగ ఫేమస్ అయింది. ఈ యాప్స్ లో ముందుగా లాగిన్ చేసుకొని కొంత డబ్బును పెట్టుబడిగా పెడితే అధిక లాభాలు వస్తాయి అంటూ యాప్స్ లో ఆఫర్స్ ఇస్తారు. ఆఫర్స్ మరియు లాభాల ప్రలోభం పెట్టి రోజుకి రూ.500 వడ్డీ, 10 రోజుల్లో డబుల్ అనే వాగ్దానాలతో యాప్‌లు ప్రజలను నమ్మిస్తారు. ఆఫర్స్ ప్రకారం తక్కువ మొత్తంలో పెట్టుబడి పెట్టిన తరువాత ఒకసారి లాభం చూపించి తక్కువ మొత్తంలో లాభం వచ్చినట్టు నమ్మిస్తారు. స్క్రీన్‌షాట్లతో నమ్మకం కలిగించి, మొదట చిన్న మొత్తంలో లాభాలు చూపించి, పెద్ద మొత్తాలు డిపాజిట్ చేయిస్తారు. తర్వాత ఇతర వ్యక్తులను ఈ యాప్స్ షేర్ చేయాలని ఒకరికి షేర్ చేస్తే కొంత డబ్బులు వస్తాయంటూ చైన్ సిస్టం లాగా అందరి దృష్టిలో పడేలా చేస్తుంది. తరువాత అధిక పెట్టుబడి పెడితే అధిక లాభం అని ఆఫర్ చూపించి అధిక డబ్బులు పెట్టేలా ప్రేరేపిస్తుంది. ఇలా ఎంతోమంది పెట్టుబడులు పెట్టేలా ఆఫర్స్ ఇచ్చి పెట్టుబడి పెట్టిన తర్వాత ఒక్కసారిగా యాప్ పనిచేయక పోవడం, వెబ్‌సైట్ మూసివేయడం వంటివి చేస్తారు. ఇలాంటి ఘటనలు సంభవిస్తున్నాయి.

### బెట్టింగ్ యాప్స్ తో మోసాలు..

ఆనందం కోసం డౌన్‌లోడ్ చేసిన బెట్టింగ్ యాప్స్, ఇప్పుడు యువత జీవితాలను తీవ్రంగా ప్రభావితం చేస్తున్నాయి. ఆన్‌లైన్ బెట్టింగ్ పరికరాలుగా అవుతున్న కొన్ని యాప్స్ లో వేలాది రూపాయలు కోల్పోతూ, లక్షలాది మంది యువత మోసపోతున్నట్లు వార్తలు చూస్తున్నాం. ఈ యాప్స్ లో మొదట చిన్న మొత్తంలో బెట్టింగ్ పెట్టించి గెలుపు చూపించి మనకు ఆశ చూపి ఆకర్షింపజేసి ఆ తర్వాత పెద్ద మొత్తాలను పెట్టుబడి పెట్టించి, చివరికి లాభం లేకుండా చేస్తాయి. ఈ యాప్స్ యువతను వ్యసనంగా మార్చి నష్టాల బాటలో వదిలివేస్తుంది.

### అత్య వసరంగా డబ్బులు కావాలంటూ సందేశాలు..

సోషల్ మీడియా నేడు విపరీతంగా విస్తరించింది. ప్రతి ఒక్కరూ దీన్ని వినియోగిస్తున్నారు. ముందుగా స్కామర్లు ఒక వ్యక్తి పేరిట నకిలీ ఖాతాలను తయారుచేస్తారు. తరువాత ఆ వ్యక్తి యొక్క ఫోటోలు, పూర్తి సమాచారాన్ని చేర్చి ఆ వ్యక్తికి సంబంధించిన బంధువులు లేక తెలిసిన వారు లేక స్నేహితులకు అత్యవసరంగా డబ్బు అవసరమైందంటూ చాట్ చేసి నమ్మిస్తాడు. తమ స్నేహితులు, బంధువులే కదా అని చాలా మంది డబ్బులను పంపించి మోసపోతున్న ఘటనలు ఎన్నో జరిగాయి. ఇలాంటి సంఘటనలు తరచుగా రోజు వింటూ, స్వయంగా చూస్తూనే ఉన్నాము.

### సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి

**ఎస్సై చల్లా రాజు,**



వెంకటాపూర్‌సైబర్ నేరాలు రోజు రోజుకీ పెరుగుతున్న వేళ, ప్రతి ఒక్కరూ అప్రమత్తంగా ఉండటం చాలా అత్యవసరం. అవగాహనే మన రక్షణ. ఎలాంటి ప్రలోభం పెట్టే లాభాల హామీలను నమ్మవద్దు. గుర్తింపు పొందని యాప్‌లో కేవైసి వివరాలు ఇవ్వవద్దు. ఏదైనా యాప్ ను డౌన్ లోడ్ చేయాలని వచ్చిన అభ్యర్థనలను పట్టించుకోకూడదు. పిల్లలు, యువత అసురక్షితమైన యాప్‌లు, గేమ్‌ల ద్వారా మోసపోవద్దు, వాట్సాప్ లేదా ఫోన్ కాల్స్ ద్వారా వ్యక్తిగత సమాచారాన్ని బయటపెట్టవద్దు. అనుమానాస్పద మెయిల్స్, లింక్స్ ఓపెన్ చేయకూడదు. బ్యాంక్ ఖాతాల సమాచారం ఎవరికీ పంచకూడదు. మాధ్యమాల్లో వచ్చే అనుమానాస్పద లింక్స్‌పై క్లిక్ చేయకుండా ఉండాలి. సాంకేతికత మనల్ని ముందుకు నడిపిస్తున్నా, దానిని అపవాదులు వాడే అవకాశాలు పెరుగుతున్నాయి. ప్రతి ఒక్కరూ డిజిటల్ అవగాహన పెంచుకొని, సైబర్ నేరాల నుంచి తమను తాము రక్షించుకోవడం అత్యవసరం. చిన్న అప్రమత్తతే పెద్ద ముప్పు నుంచి మనల్ని కాపాడగలదు. ఇలాంటి మోసాల భారిన పడకుండా ఉండటానికి ప్రజలు అప్రమత్తంగా ఉండాలి. సైబర్ నేరాలపై అవగాహన కలిగి ఉండాలి. సైబర్ క్రైమ్ జరిగితే వెంటనే సైబర్ క్రైమ్ పోర్టల్ ద్వారా ఫిర్యాదు చేయాలి లేకుంటే స్థానిక పోలీస్ స్టేషన్ కి వచ్చి ఫిర్యాదు చేయాలి.

# మావోయిస్టు ఆత్మపరిరక్షణ ప్రజా ఫ్రంట్ పిలుపు పేరుతో వెలిసిన పోస్టర్లు

*ములుగు జిల్లా క్రైమ్ బ్యూరో (వెంకటాపురం) ప్రభాత వార్త,*

మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పేరుతో వెలిసిన పోస్టర్లు ఘటనతోవెంకటాపురం మండలంలో చోటు చేసుకుంది.ఆదివారం అర్ధరాత్రి మావోయిస్టు ఆత్మ పరిరక్షణ ప్రజా ఫ్రంట్ పిలుపు పేరిట మావోయిస్టులకు వ్యతిరేకంగా వాల్ పోస్టర్లు పలు గ్రామాల్లో దర్శనమిచ్చాయి. ఈ కరపత్రాలలో సిద్ధాంతం కోసం అడవి పాలైన అన్నల్లారా, అక్కల్లారా..! మీరు నమ్మిన సిద్ధాంతం సామాన్యునికి ఆశాకిరణం ఎన్నడైంది..? మీకు ఎదురైన సవాళ్లు, తద్వారా వచ్చే పరిణామాలు విశ్లేషిస్తే మీకు ఆత్మసంతృప్తిని మిగిల్చిందేంది..? ఆత్మ సంతృప్తి లేని ఆత్మగౌరవంతో ముందుకు పోతున్న మీ 40 ఏండ్ల నాటి ఉద్యమ బాట ప్రజాధరణ లేక మోడువారిన జిడ్డు భూమిలాగా అయ్యింది..! మావోయిస్టు అగ్ర నాయకుల్లారా.! ఇకనైనా మీ కాలం చెల్లిన సిద్ధాంతాన్ని వీడి కాలానుగుణంగా మారి ప్రజల జీవన విధానంలో పాత్రులు కండి.! అడవిని వీడి ప్రజల్లోకి రండి ప్రజాస్వామ్య గొంతుక కండి.! ఆయుధాలు మనకొద్దు ప్రజామోద మార్గమే మనకు ముద్దు.! ఆయుధాలు వీడండి జనజీవన స్రవంతిలోకి రండి.! మీ మేధస్సును ప్రజల అభివృద్ధికి ఉపయోగించండి అని కరపత్రాలలో ఉంది.

# ఊరట్టం బాలుడి వైద్యానికి సీతక్క హామీ

**, మేడారం ప్రభాతవార్త (జూలై 14)** ఓ పేదకుటుంబంలోని బాలుడికి అపన్నహస్తం అందించి సీతక్క ఆపరేషన్ కు అయ్యేఖర్చంతా తానేని హామీ ఇచ్చెను. ములుగు జిల్లాలోని తాడ్వాయి మండలం ఊరట్టం కు చెందిన గజ్జెల స్వాతి కి కుమారుడు, కూతురు నిరుపేద కుటుంబం, కూలీ,నాలీచేసి ఇద్దరు పిల్లలను పెంచుతుంది తండ్రిచిన్నతనంలో మృతిచెందెను గజ్జెల శ్రీరాం ఆనాగ్యానికి గురాయ్యుడు, స్తానికంగా వైద్యులతో తాత్కాలికంగా చూపించెను. రోజు,రోజుకు పెరిగి మంచంపట్టెను కొడుకు బాదను తట్టుకోలేక తల్లి కుంగిపోయెను వరంగల్ ఎం జి ఎం లో చూపించగా లివర్ ఇన్ఫెక్షన్ అయిందని వైద్యులు తెలపగా తల్లి, గ్రామస్తులు బాదపడెను, ఆపరేషన్ చేస్తె లక్షలు ఖర్చవుతాయని వైద్యులు తెలిపెను అంతడబ్బు తమకెక్కడిదని తల్లిరోదించెను అపన్నహస్తం కోసం ఎదిరి చూసెను, ఈవిషయం కాస్తవాట్సాప్ లో వచ్చింది. ఈవిషయం తెలసిన శిశు ,పంచాయతీరాజ్ శాఖల మంత్రి సీతక్క ఆరాతీసెను తన పీ ఏ ను ఆసుపత్రికి పంపించి విషయం తెల్సుకుని వైద్యులతో పోన్ లో మాట్లాడెను గజ్జెల శ్రీరాం ఆపరేషన్ కు అయ్యేఖర్చంతా తానె చెల్లిస్తాను. మెరుగైన వైద్యం అందించమని కోరెను హైద్రాబాద్ నిమ్స్ కుతరలించెను ఎన్నిలక్షలు అయినాపర్వాలేదని తెలిపెను. ఈవిషయం తెలసిన తల్లిస్వాతి, గ్రామస్తులు, బందువులు, సీతక్క రుణం ఏరూపంలో తీర్చుకోవాలని ఆనందపడ్డారు,

# ఏటూరునాగారం వార్త

## దేవాలయల హుండీ దొంగతనం కేసులో వ్యక్తి అరెస్ట్

*ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 14 :*



ఏటూరునాగారం సాయిబాబా ఆలయం, రామన్నగూడెం శివాలయం లో హుండీ లు దొంగతనం చేసిన వ్యక్తిని సోమవారం రోజున ఏటూరు నాగారం పోలిసులు ఆరెస్ట్ చేయడం జరిగిందనీ ఎస్సై రాజ్ కుమార్ తెలిపారు. నిఘా నేత్రాల ద్వారా ఆలయంలో హుండీ దొంగతనం చేసి నగదు అపహరించిన వ్యక్తి ని గుర్తించడం జరిగిందన్నారు సోమవారం రోజున ఏటూరునాగారం మండల కేంద్రంలోని బస్టాండ్ ప్రధాన రహదారి పై పోలీసులువాహన తనిఖీలు నిర్వహింస్తుడగా ఆదే సమయంలో ఆటు వైపు నుండి వస్తున్న వ్యక్తి పోలిసులను చూసి పారిపోయే ప్రయత్నం చేయగా పోలిసులు అతని పట్టుకుని విచారించగా ఏటూరునాగారం,రామన్నగూడెం ఆలయంలో దొంగతనం చేసిన వ్యక్తి పట్టుబడిన వ్యక్తి అని పోలిసుల విచారణలో వెల్లడైందని, పట్టుబడిన వ్యక్తి చేలా సందీప్ శీ/ని నర్సయ్య, వయస్సు 33 సం. లు వీరపూర్ గ్రామం తాడ్వాయి మండలంగా గుర్తించడం జరిగిందన్నారు పట్టుబడిన వ్యక్తి వద్ద నుండి 1100 రూపాయాలు స్వాధీన పరుచుకుని కేసు నమోదు చేయడం జరిగిందనీ తెలిపారు ఈ కార్యక్రమంలో ఏటూరునాగారం సీఐ అనుములు శ్రీనివాస్, కానిస్టేబుల్ సదానందం, హరిష్ తదితర పోలిస్ సిబ్బంది పాల్గోన్నారు.

## మాల మహానాడు ఆధ్వర్యంలో ఆర్థిక సాయం అందజేత



**ప్రభాతవార్త ఏటూర్ నాగారం జులై 14;** ఏటూరు నాగారం మండలం లోని గోగుపల్లి గ్రామానికి చెందిన బండారిరాజు ఇటీవలే రోడ్డు ప్రమాదానికి గురికాగా రాజు ఆర్థిక పరిస్థితిని గమనించిన మాల మహానాడు సంఘ సభ్యులు కాళ్ల రామకృష్ణ ఆధ్వర్యంలో సోమవారం రాజును పరామర్శించి(10000) పదివేల రూపాయలు , 50 కేజీల బియ్యం ,నిత్యవసర వస్తువులు ,సంఘ సభ్యులు అందజేశారు ఈ కార్య క్రమంలో మాదరి చంద్రమోళి మాదరి రాంబాబు పెంచికల లక్ష్మీ నారాయణ గోస్కుల రాంబాబు మాదరి రాజు మాదరి రాంబాబు మాదరి అశోక్ బత్తుల సుమన్ తదితరులు పాల్గొన్నారు

## గుత్తి కొయ గూడెంలలో మావోల వాల్ పోస్టర్లు.



**గోవిందరావుపేట ప్రభాతవార్త.** గోవిందరావుపేట మండల పరిధిలో దేవుని గుట్ట, ప్రాజెక్ట్ నగర్, చల్వాయి, మచ్చాపూర్ ఉన్న గుత్తి కోయగుడాలలో ఆదివారం రాత్రి సమయంలో వాల్ పోస్టర్లు వెలిశాయి. రాత్రి సమయంలో గుత్తి కోయ గూడెంలలో ఉన్న ఇండ్లకు ఆ ప్రాంతాలలో ఉన్న చెట్లకు ప్రజ ఫ్రింట్ మావోయిస్టు పార్టీకి సంబంధించిన వాల్ పోస్టర్లు వెలిసినాయి.

## 42శాతం రిజర్వేషన్లు అమలు అందరి బాధ్యత

**- డాక్టర్ సంగని మల్లేశ్వర్**

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త :




ఎవరు ఎన్ని అడ్డంకులు సృష్టించినా స్థానిక సంస్థల్లో 42శాతం రిజర్వేషన్ ఆగదని, ఆర్డినెన్స్ తెచ్చుటకు విపక్షాలు సహకరించాలని ఫూలే ఆశయ సాధన సమితి (పాస్) వ్యవస్థాపక అధ్యక్షుడు డాక్టర్ సంగని మల్లేశ్వర్ అన్నారు. సోమవారం కాకతీయ యూనివర్సిటీలోని జర్నలిజం విభాగంలో ఫూలే ఆశయ సాధన సమితి ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి ఆధ్వర్యంలో ఉమ్మడి జిల్లా సమావేశం జరిగింది. దీనికి పాస్ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ సంగని మల్లేశ్వర్ ముఖ్యఅతిధిగా విచ్చేసి మాట్లాడుతూ ఏడూ దశాబ్దాలుగా బడుగుల వెలుగులకు అడ్డంకి ఉన్న రిజర్వేషన్ల అమలుకోసం నాటి ప్రభుత్వాలు ప్రయత్నం చేయలేదని, నేడు కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు నుండి కూడా కామారెడ్డి డిక్లరేషన్ అమలుకు అనేక చర్యలు తీసుకున్నదని అందులో భాగంగా కులగణన చేసి, శాసనసభ లో తీర్మానం చేసి పంపిస్తే చట్టబద్దత చేయకుండా బీజేపీ ప్రభుత్వం నానబెట్టి కాంగ్రెస్ పై నెపం నెట్టే ప్రయత్నం చేసిందని దుయ్యబట్టారు. సీఎం రేవంత్ మాట ఇచ్చిన ప్రకారం బీసీలకు నష్టం జరుగద్దని, మంత్రిమండలి ఏర్పాటు చేసి ఆర్డినెన్స్ తెచ్చేందుకు తీర్మానం చేయడం శుభపరిణామమని కొనియాడారు. 1993లో విద్య,ఉద్యోగాలలో 69శాతం రిజర్వేషన్లు అమలు చేసినప్పుడు తమిళనాడు ప్రభుత్వం మద్దతుగా నాడు రక్షణగా కేంద్ర ప్రభుత్వం మద్దతుతో తొమ్మిదవ షెడ్యూల్‌లో చేర్చి చట్టబద్దత కల్పించిందని, ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం తొమ్మిదవ షెడ్యూల్ ల్లో చేర్చి చట్టబద్దత కల్పించి విద్యా,ఉద్యోగ రంగాల్లో రిజర్వేషన్లు అమలు చేయాలనీ, అప్పుడే మీ విశ్వసనీయతకు డోకాఉండదని ,ఆలా కాకుండా దొంగ దారుల్లో అడ్డంకులు సృష్టిస్తే వచ్చే ఎన్నికల్లో తగిన మూల్యం చెల్లించక తప్పదని హెచ్చరించారు. ఈ సమావేశం రాష్ట్ర ముఖ్యమంత్రి అనుముల రేవంత్ రెడ్డి, పీసీసీ అధ్యక్షులు బొమ్మ మహేశ్ కుమార్‌గౌడ్ ,రాష్ట్ర బిసి సంక్షేమ మంత్రి పొన్న ప్రభాకర్, తెలంగాణ ప్రభుత్వానికి కృతజ్ఞతలు తెలియజేస్తూ తీర్మాణం చేసింది. ఈ కార్యక్రమంలో పాస్, ఉమ్మడి జిల్లా అధ్యక్షులు డాక్టర్ తాడూరి శాస్త్రి. పాస్ రాష్ట్ర కార్యదర్శి డాక్టర్ చందా మల్లయ్య, ఉమ్మడి జిల్లా కార్యదర్శి డాక్టర్ నల్లాని శ్రీనివాస్, పాస్ నాయకులు శ్రీరాం వీరయ్య, డాక్టర్ వంగల సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యారంగం సమస్యలను పరిష్కరించాలి

**-పిడిఎస్‌యు జిల్లా కార్యవర్గం**

నర్సంపేట, జూలై 14, ప్రభాతవార్త

విద్యారంగం సమస్యలను పరిష్కరించాలని పిడిఎస్‌యు జిల్లా కార్యవర్గం అన్నారు.సోమవారం వరంగల్ ప్రతిశీల ప్రజాస్వామ్య విద్యార్థి సంఘం జిల్లా కార్యవర్గం ఆధ్వర్యంలో వరంగల్ జిల్లా కలెక్టర్‌ని కలిసి విద్యారంగ సమస్యలు పరిష్కరించాలని వినతి పత్రం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా జిల్లా ఉపాధ్యక్షుడు పిడిఎస్‌యు కొమ్ముకా రవి మాట్లాడుతూ ఈరోజు జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలు అనేక రకాల సమస్యలతో కొట్టుమిట్టాడుతున్నాయని ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలో త్రాగునీరు సమస్య అలాగే మరుగుదొడ్ల సమస్య అధికంగా ఉందన్నారు.తక్షణమే ప్రభుత్వం చర్యలు తీసుకొని స్కావెంజర్లను నియమించాలని వారు కోరారు.అలానే జిల్లాలోని అనేక ప్రైవేట్ జూనియర్ కళాశాలలు అకాడమిక్ పేరుతో అధిక ఫీజుల తోటి విద్యార్థులను పీడిస్తున్నాయని తక్షణమే అకాడమిల పైన చర్యలు తీసుకోవాలని వారు కోరారు.సంక్షేమ హాస్టలోని సమస్యలను పరిష్కరించి విద్యార్థులకు సంక్షేమ హాస్టల్లో వసతులను మెరుగుపరచి నూతన సంక్షేమ హాస్టల్లో కూడా విద్యార్థులకు అందుబాటులోకి తీసుకురావాలని వారు కోరారు.ఈ కార్యక్రమానికి జిల్లా నాయకులు రేవంత్, దినేష్ తదితరులు పాల్గొన్నారు.



### విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు

# ప్రభుత్వం పెద్ద ఎత్తున కృషి చేస్తుంది

**-మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలను పైలట్ ప్రాజెక్ట్‌గా తీసుకున్నాం**

**-సిఎస్ఆర్ నిధులతో 15కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం**

**-మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాల మంచి చరిత్ర కలిగి ఉంది**

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు**

**-650 మంది ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు షూస్ పంపిణీ**

మహదేవపూర్, జూలై 14, ప్రభాతవార్త






ప్రైవేటు పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలను తీర్చి దిద్దాలనే లక్ష్యంతో ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి కృషి చేస్తున్నారని రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభా వ్యవహారాల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు అన్నారు. సోమవారం మహదేవపూర్ మండలకేంద్రంలో ప్రభుత్వ పాఠశాలల ఆవరణలో గివ్ స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో, డెమొక్రటిక్ టీచర్స్ ఫెడరేషన్ సౌజన్యంతో పాఠశాలల విద్యార్థులకు షూస్ పంపిణీ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.మొదటగా పాఠశాల ఆవరణలో అటవీ శాఖ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ, ట్రేడ్ ప్రమోషన్ చైర్మెన్ అయిత ప్రకాష్ రెడ్డితో కలిసి మొక్కలు నాటారు. అనంతరం 650 మంది విద్యార్థిని, విద్యార్థులకు పాఠశాల షూస్, స్పోర్ట్స్ షూస్‌లను పంపిణీ చేశారు. ఖేల్ ఇండియా కార్యక్రమంలో భాగంగా ఉత్తమ ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు ప్రశంసా పత్రాలు అందజేశారు. ఈ సందర్భంగా మంత్రి శ్రీధర్ బాబు మాట్లాడుతూ..ప్రభుత్వం విద్యా వ్యవస్థను మెరుగు పరిచేందుకు పెద్ద ఎత్తున కృషి చేస్తుందని తెలిపారు. స్వయంగా ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి విద్యాశాఖకు ప్రాతినిధ్యం వహిస్తూ గ్రామీణ స్థాయి నుండి పాఠశాలలను బలోపేతం చేసేందుకు అమ్మ ఆదర్శ పాఠశాల కార్యక్రమం ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించారని, ప్రతి నియోజక వర్గానికి మోడల్ ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూల్ కాంప్లెక్స్‌లను నిర్మిస్తున్నారని, టీచర్ల కొరత లేకుండా నోటిఫికేషన్ వేసి టీచర్ పోస్టులు భర్తీ చేశారని తెలిపారు. విద్యార్థులకు ఉచితంగా యూనిఫామ్‌లు, పుస్తకాలు అందిస్తూ నూతన డైట్ మెనూ ను తీసుకు వచ్చి నాణ్యమైన ఆహారం అందిస్తున్నామని అన్నారు. ఇప్పటికే నియోజక వర్గంలోని పాఠశాలకు డ్యూయల్ డెస్క్‌లను పంపిణీ చేశామని తెలిపారు. మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలకు మంచి చరిత్ర కలిగి ఉందని ఈ పాఠశాల ఒక పైలెట్ ప్రాజెక్ట్‌గా తీసుకుని సి.ఎస్.ఆర్ నిధులు సుమారు 15 కోట్లతో అభివృద్ధికి ప్రణాళికలు సిద్ధం చేయడం జరుగుతుందని త్వరలోనే శంకుస్థాపన చేస్తామని అన్నారు. మహదేవపూర్ ప్రభుత్వ పాఠశాలల ఉపాధ్యాయులు ఉత్తమ ప్రతిభ కనబరుస్తూ విద్యార్థులను సొంత పిల్లలుగా భావించి మెరుగైన విద్యను అందిస్తున్నారని అభినందించారు. ఇప్పటికే ప్రైవేట్ పాఠశాల నుండి సుమారు 245 మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలలో చేరడం గొప్ప విషయం అని హర్షం వ్యక్తం చేశారు.విద్యార్థులు ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధిని గమనించాలని రాబోయే రోజుల్లో గొప్ప స్థాయిలో ఎదిగి ప్రభుత్వానికి, గ్రామానికి తల్లి దండ్రులకు మంచి పేరు తేవాలని మంత్రి కోరారు. కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ మాట్లాడుతూ..విద్యార్థులు చాలా చురుకుగా విద్యను అభ్యసిస్తున్నారని ప్రభుత్వ పాఠశాలలలో చదువుతున్న విద్యార్థిని, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించేందుకు ప్రభుత్వం కృషి చేస్తుందని విద్యార్థుల సౌకర్యార్థం అమ్మ ఆదర్శ పాఠశాల ద్వారా మౌలిక సదుపాయాలు కల్పించామన్నారు. అంతేకాకుండా బాలికల కోసం మొట్టమొదటి సారిగా మహా దేవ్ పూర్ పాఠశాలలో సానిటరీ నాప్కిన్ వెండింగ్ మిషన్ ను ఏర్పాటు చేయబోతున్నట్లు తెలిపారు. విద్యార్థులు చక్కగా చదువుకొని గొప్ప స్థాయికి ఎదగాలని జిల్లా కలెక్టర్ ఆకాంక్షి ంచారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర ట్రేడ్ ప్రమోషన్ చైర్మన్ అయితా ప్రకాష్ రెడ్డి, కాటారం సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, అదనపు కలెక్టర్ విజయ లక్ష్మీ త్రి, విద్యాశాఖ అధికారి ముద్రమళ్ల రాజేందర్, గివ్ ఫౌండేషన్ ప్రతినిధులు అరుణ్ తదితరులు పాల్గొన్నారు.



## మంత్రి శ్రీధర్ బాబును సన్మానించిన బీసీ నాయకులు

కాటారం, జూలై 14, ప్రభాతవార్త

బీసీలకు 42 శాతం రిజర్వేషన్ ప్రకటించడం పట్ల రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు, శాసనసభ వ్యవహారాల శాఖ మంత్రి శ్రీధర్ బాబును బీసీ నాయకులు సన్మానించారు. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి బీసీలకు సముచిత స్థానం కల్పించిన మంత్రి శ్రీధర్ బాబును కాటారం బీసీ నాయకులు ఘనంగా శాలువతో సన్మానించారు. సోమవారం మంత్రి శ్రీధర్‌బాబు కాటారం వచ్చిన సందర్భంగా ఆయనను అంబేడ్కర్ కూడలీ వద్ద కాటారం బీసీ నాయకులు, కాంగ్రెస్ నాయకులు సన్మానించి ఆయనకు హృదయపూర్వక కృతజ్ఞతలు చేశారు. ఎక్కడ లేని విధంగా రాష్ట్రంలో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ కల్పించి రాజకీయంగా ఎదుగుదలకు తోడ్పడిన మంత్రి శ్రీధర్ బాబును అభినందిస్తూ



శాలువాలతో సన్మానించారు. బీసీలు రాజకీయంగా ఎదుగుదలకు నిరంతరము శ్రమిస్తున్న మంత్రి శ్రీధర్ బాబు కృషిపట్ల వారు కృతజ్ఞత భావం తెలియజేశారు. గత టిఆర్ఎస్ ప్రభుత్వం లోనే శ్రీధర్ బాబు శాసనసభలో బీసీలకు సముచిత న్యాయం కల్పించాలని అదేవిధంగా మున్నూరు కాపుల కోసం ప్రత్యేకంగా కార్పొరేషన్ ఏర్పాటు చేయాలని ఆనాడే శాసనసభలో ప్రస్తావించారు. అంతేకాక అన్ని బీసీల కులాలకు ప్రత్యేక కార్పోరేషన్ ఏర్పరుస్తూ ఆయన టిఆర్ఎస్ ప్రభుత్వ హాయములోనే న్యాయంగా డిమాండ్ చేశారు. అందుకు అనుగుణంగానే కాంగ్రెస్ ప్రభుత్వం రాగానే అన్ని కులాల వరకు కార్పొరేషన్ ఏర్పాటు చేయడంతో పాటు బీసీలకు 42 శాతం కల్పించడం పట్ల ప్రత్యేకంగా శ్రీధర్ బాబుకు బీసీ నాయకులు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు వేమునూరి ప్రభాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ మంత్రి డివిజన్ అధ్యక్షులు చీమల సందీప్, కాంగ్రెస్ టౌన్ అధ్యక్షులు పసుల మొగిలి, ప్రైవేట్ పాఠశాలల అధ్యక్షుల కొట్టే శ్రీశైలం, బెల్లంకొండ రామన్న, కామిడి వెంకటరెడ్డి, దోమల రాజశేఖర్, పెండ్యాల సత్యనారాయణ, బొమ్మ సమ్మరెడ్డి తదితర బీసీ నాయకులు ఉన్నారు.

# కౌన్సిల్‌లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పై శ్రద్ధ చూపండి

**బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్**

**గ్రీవెన్స్ ఫిర్యాదుల పై వివిధ విభాగాల వారిగా సమీక్ష**

**అధికారులు క్షేత్రస్థాయిలో పరిశీలించాకే డాష్ బోర్డు నుండి తొలగించాలి**



*వరంగల్ బ్యూరో, ప్రభాతవార్త*

కౌన్సిల్ లో ప్రస్తావించిన సమస్యల పరిష్కారం పై శ్రద్ధ చూపాలని బల్దియా కమిషనర్ చాహత్ బాజ్ పాయ్ అధికారులను ఆదేశించారు. సోమవారం బల్దియా ప్రధాన కార్యాలయం లోని కౌన్సిల్ హాల్ లో ప్రజావాణి కార్యక్రమం అనంతరం నిర్వహించిన గ్రీవెన్స్ ఫిర్యాదుల సమీక్ష పై నిర్వహించిన సమావేశంలో కమిషనర్ అధికారులకు తగు సూచనలు చేశారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ ప్రజాప్రతినిధులు, కార్పొరేటర్లు వివిధ సమస్యల నిమిత్తం అధికారులకు ఫోన్ చేసే క్రమంలో అధికారులు స్పందించాలని, ఇటీవల శానిటేషన్ టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ విభాగాలలో బదిలీలు జరిగిన క్రమంలో అంతర్జాలంలో అట్టి సమాచారాన్ని సవరించాలని, గ్రీవెన్స్ కు సంబంధించిన ఫిర్యాదుల పరిష్కారంలో అట్టి సమస్య గురించి క్షేత్రస్థాయిలో అధికారులు సందర్శించి పరిశీలన చేసి పరిష్కరించిన తర్వాతనే డాష్ బోర్డు నుండి తొలగించాలని, సెల్ఫ్ అసెస్మెంట్ లు మ్యుటేషన్ లకు సంబంధించి కనీసం 5!! క్షేత్ర స్థాయి లో తనిఖీలు చేయాలని అన్నారు. ఈ సందర్భం గా టౌన్ ప్లానింగ్ ఇంజనీరింగ్ శానిటేషన్ మలేరియా విభాగాలకు సంబంధించి గత ప్రజావాణి కార్యక్రమం లో స్వీకరించిన ఫిర్యాదులు ఎంతవరకు పరిష్కారం అయ్యాయి ఎందుకు చేయలేక పోయారు అనే విషయాలను అడిగి తెలుసుకొని వేగవంతం గా పూర్తి చేయాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ జోనా సి ఎం హెచ్ ఓ డా.రాజారెడ్డి డి ఎఫ్ ఓ శంకర్ లింగం వెటర్నరీ వైద్యులు డా.గోపాల్ రావు పన్నుల అధికారి రామకృష్ణ ఇన్చార్జి ఎస్ ఈ, సిటీ ప్లానర్ లు మహేందర్ రవీందర్ రాడేకర్ హెచ్ ఓ లు రమేష్ లక్ష్మారెడ్డి డిప్యూటీ కమిషనర్ ప్రసన్న రాణి ఎం హెచ్ ఓ డా.రాజేష్ హెచ్ ఓ రమేష్ తదితరులు పాల్గొన్నారు.

# 3రోజులు బంధించి భాధించి

**ఇచ్చిన అప్పు తీర్చమంటూ కిడ్నాప్**

**మూడు రోజులు బంధించి వేధింపులు**

**కిడ్నాపర్ల చెర నుండి తప్పించుకుని వందకు డయల్**

**సకాలంలో సహాయం అందించని పోలీసులు**



*వరంగల్ క్రైం జులై 14 ప్రభాతవార్త*

వ్యాపార వాణిజ్యం కోసం అప్పు ఇచ్చిన యజమాని అప్పు తీసుకున్న వ్యక్తిని బంధించి దాడికి పాల్పడిన ఘటన వరంగల్ డివిజన్ పరిధిలో వెలుగు చూసింది. ఇచ్చిన షెడ్డుకు కిరాయి, నెల నెల మిత్తి చెల్లించినా అదనపు లాభాపేక్ష కోసం కిడ్నాప్ చేసి మూడు రోజులు బంధించిన వ్యవహారం బయటపడింది. వరంగల్ తూర్పు కేంద్రంగా జరిగిన ఈ ఘటనలో కిడ్నాపర్ల చెర నుండి భాధితుడు తప్పించుకుని వందకు డయల్ చేసిన ఉదాంతం చోటు చేసుకుంది. పోలీసుల నుండి సకాలంలో సహాయం అందక పోవడంతో బాధితుడు ఇంకనూ పోలీస్ స్టేషన్ల చుట్టూ తిరుగుతూనే ఉన్నాడు. ఫిర్యాదు దారుడు జేస్ రాజ్ తెలిపిన వివరాల ప్రకారం మిల్స్ కాలనీ పోలీస్ స్టేషన్ పరిధి ఎస్ ఆర్ నగర్ లో రఘురామ్, శెట్టి మోహన్ ఇరువురు వ్యక్తుల వద్ద నుండి సుమారు ఐదు వందల గజాల స్థలాన్ని ఐదు సంవత్సరాల కొరకు లీజుకు తీసుకున్నాడు. ఎనిమిది వేల కిరాయి, ఇరువై ఐదువేల అడ్వాన్స్, అప్పుగా ఇచ్చిన రెండు లక్షల రూపాయలకు ప్రతీ నెల మిత్తి చెల్లిస్తూ వస్తున్నాడు. అదనపు లాభాపేక్ష కోసం గత నెలలో బాధితుణ్ణి ఆటో నగర్ పరిధి ఓ గోడౌన్ లో కిడ్నాప్ చేసి చిత్రం హింసలకు గురిచేసారు. కిడ్నాప్ చెర నుండి సదరు వ్యక్తి తప్పించుకుని వందకు డయల్ చేయడంతో మట్టవాడ పోలీసులు రంగ ప్రవేశం చేశారు. పోలీసుల ధర్యాప్తు సరిగా సాగక పోవడంతో బాధితుడు మట్టెవాడ పోలీసులను నేరుగా కలిసి జూన్ 14న ఫిర్యాదు చేసాడు. ఇచ్చిన అప్పు, షెడ్డు కిరాయి, లావాదేవీల విషయం పోలీసులకు అందించారు. ఇరు వర్గాలని పిలిపించి పోలీసులు సమస్య పరిష్కారానికి చొరవ చూపారు. దీనితో ఇరు వర్గాలు ఒప్పంద పత్రం రాతపూర్వకంగా రాయించు కున్నారు. ఒప్పంద పత్రాన్ని పక్కన పెట్టి ఈ నెల 11న మిల్స్ కాలనీ పరిధిలో వ్యక్తిగతంగా మర మారు దాడి చేసి బెదిరింపులకు పాల్పడ్డారని బాధితుడు వాపోయాడు. భాధితుని ఇల్లు వ్యాపార షెడ్డు మిల్స్ కాలనీ పరిధిలో ఉండడంతో నిందితులు మిల్స్ కాలనీ పోలీసులకు ఫిర్యాదు చేసారు. కిడ్నాప్ దాడి మట్టెవాడ పరిధిలో జరగడంతో విషయం తెలుసుకున్న మిల్స్ కాలనీ పోలీసులు మట్టవాడకు తిరిగి పంపారు. నిందితులు మట్టెవాడకు రాకుండా సంభంధం లేని ఏనుమాముల పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడం హాస్యాస్పదంగా తయారయ్యింది. ఇబ్బందులు ఎదురుకుంటున్న బాధితుడు పరిష్కారం కోసం సెంట్రల్ జోన్ డీసీపీ ని ఆశ్రయించడంతో పంచాయితీ మట్టెవాడ ఎ.ఎస్.పి కార్యాలయంకు చేరింధి. ఈ ఘటనతో ఎలాంటి సంబంధం లేని ఏనుమామూల పోలీసులు నిందితుని ఫిర్యాదు మేరకు బాధితుణ్ణి పదే పదే ఠాణాకు రమ్మని పిలవడం ఎందుకో ఎవరికీ అర్థం కానీ ప్రశ్నగా మారింది.

# కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అభివృద్ధి

*నర్మెట, జూలై 14 ప్రభాతవార్త :*

కేసీఆర్ పాలనలోనే రాష్ట్రం అన్నిరంగాలలో అభివృద్ధి చెందిందని, బడుగు బలహీన వర్గాలకు కులవృత్తుల వారికి పెద్దపీట వేశారని మాజీ ఎంపీపీ తేజావత్ గోవర్ధన్, రాష్ట్ర నాయకులు ఇమ్మడి శ్రీనివాస్‌రెడ్డి అన్నారు. ఇటీవల అనారోగ్యంతో చికిత్స పొందిన అమ్మపురంకు చెందిన కుర్రి సత్యనారాయణ రూ.31 500, బర్రె మాధవి రూ.32వేలు డిసి తండకు చెందిన కుర్ర సురేష్ రూ.60వేలు, హనుమంతపురం



చెందిన మూల కిరణ్ రూ.62వేలు, రావుల లక్ష్మీ కి రూ.23వేలు, మచ్చుపాడు చెందిన అంకుజో రాజు రూ. 10వేలు, మండలకేంద్రానికి చెందిన చిల్మోజు రితీష్ రూ.11500, ఎల్.రఘు రూ.8,500విలువ చేసి చెక్కులను పార్టీ శ్రేణులతో కలిసి సోమవారం వారు అందజేశారు. కార్యక్రమంలో మాజీ ప్రజాప్రతినిధులు నాయకులు మాలోత్ శ్రీనివాస్, రాముని శివరాజు, సుధాకర్, నక్కల రవి, కుర్ర పాపన్న, ఎలా బోయిన నరేష్, గుడి కందుల నరహరి, ఇట్టబోయిన రమేష్, ముఖ్యర మహేందర్, ఖాతా పవన్ కళ్యాణ్, భూక్య పవన్, భూక్య సంతోష్, మహేష్, సోమల తదితరులు పాల్గొన్నారు.




# చర్లపల్లి లో ఈదులకుంటలో మొరం అక్రమ తవ్వకాలు

**అడ్డుకున్న ముదిరాజ్ కులస్థులు**

**అధికారులకు పిర్యాదు చేసిన చర్యలు లేవు**

*నడికూడ, జులై 14,ప్రభాతవార్త :*



ఇందిరమ్మ ఇళ్ల పేరుతో గ్రామాల్లో చెరువుల్లో అక్రమ మొరం తవ్వకాలు చేపడుతున్నారు. కొందరు ఇందిరమ్మ ఇళ్ల పేరు చెప్పి తవ్వకాలు చేపడుతూ మోరాన్ని అక్రమంగా తరలిస్తున్నారని గ్రామాల్లో ప్రజల నుండి ఆరోపణలు వినపడుతున్నాయి. చెరువుల తవ్వకాలు చేపడితే ప్రమా దకరంగా మారుతున్నాయని తవ్వకాలతో ఏర్పడిన బొందలు వర్షాకాలంలో నీరు నిండి ప్రమాదాలు జరుగుతున్నాయి. సోమవారం మండలంలోని చర్లపల్లి గ్రామంలో ఈదులకుంట లో జేసిబి తో మొరం తవ్వకాలు చేపట్టగా గ్రామంలోని ముదిరాజ్ కులస్థులు అడ్డుకున్నన్నట్టుగా సంఘం అధ్యక్షుడు రాజు తెలిపారు. వారు తెలుపుతున్న వివరాలు ఇలా ఉన్నాయి....... గ్రామంలోని ఈదులకుంటలో జెసిబి తో మొరం తవ్వకాలు జరుగుతున్నాయని ముదిరాజ్ కులస్తులు అడ్డుకోగా గ్రామంలోని కొందరు కాంగ్రెస్ లీడర్లు బెదిరింపులకు గురి చేస్తున్నారని ఎమ్మెల్యే, ఎమ్మార్వో నుండి డిపార్ట్మెంట్ నుండి ఆర్డర్ వచ్చిందని బెదిరిస్తూ తవ్వకాలు చేపడుతున్నారని ఈ విషయంపై అధికారులకు ఫిర్యాదు చేసినప్పటికీ ఎవరు పట్టించుకోవడం లేదంటూ వారు తెలుపుతున్నారు. అధికార పార్టీ నాయకులు అండదండలతోనీ మొరం తవ్వకాలు జరుగుతున్నాయని వారు ఆరోపిస్తున్నారు. మండలంలోని పలు గ్రామాల్లో కూడా ఇదే పరిస్థితి నెలకొందని గ్రామాల్లో ఆరోపణలు వినబడుతున్నాయి. చర్లపల్లి గ్రామం లో మొరం తవ్వకాల విషయంలో నడికూడ ఎమ్మార్వో రాణి కి ఫోన్ లో వివరణ కోరగా గ్రామం నుండి కూడా కంప్లైంట్ వచ్చిందని చెరువుల నుండి ఎలాంటి పర్మిషన్ లేదని అన్నారు.

# సజ్జనార్ సార్.. బస్ భవన్‌లో మా సమస్యలపై స్పందించండి

**ఆర్టీసీ కార్మికుల గోడు**

*జులై 14, ప్రభాతవార్త. హన్మకొండ టౌన్ :*

సజ్జనార్ సార్ బస్ భవన్ లో మా సమస్యల గోడు వినేవారు లేరని, సమాధానం చెప్పేవారు అంతకంటే లేరని ఆర్టీసీ కార్మికులు తమ గోడును ప్రభాతవార్త ద్వారా తెలియజేశారు. రాష్ట్రవ్యాప్తంగా 42,000 మంది ఆర్టీసీ కార్మికులు తమ పొదుపు చేసుకున్న పిఎఫ్, సిసిఎస్ , ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి తదితర వాటిలో తమ డబ్బును దాచుకొని తమ పిల్లల చదువులకు, తమ పిల్లల పెళ్లిళ్ల అవసరానికి తమ డబ్బులే తాము లోన్ గా పెట్టుకుంటే అవి ఎప్పుడు వస్తాయో ఎప్పుడు రావో తెలియని పరిస్థితిలో ఉన్నామని అన్నారు. బస్సు భవన్ కి వెళ్లాలంటే లీవులు దొరకడం లేదని , చేసేది లేక తమ లోన్లపై సంబంధిత సెక్షన్లకు ఎప్పుడు ఫోన్ చేసినా ఫోన్ కలవదని, ఎప్పుడు బిజీ టోన్ వస్తుందని, ఒకవేళ రింగ్ అయినా ఫోన్ ఎత్తరని దానివల్ల మా సమస్యలకు పరిష్కారం లేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని వారు తమ ఆవేదన వ్యక్తం చేశారు. కష్టపడి సంపాదించుకొని దాచుకున్న డబ్బుకు అవసరానికి లోన్ పెట్టి తాము ఫోన్ చేస్తే పట్టించుకునేవారు లేరన్నారు. పిల్లల చదువులకి, పెళ్లిళ్లకు లోన్లు పెట్టుకొని సమయానికి అందకపోవడంతో అప్పులు చేస్తున్నామని, చేసిన అప్పులకు వడ్డీలు కట్టలేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని, కనీసం అప్పుల వారికి కూడా సరైన సమాధానం చెప్పలేక అనేక ఇబ్బందులు గురవుతున్నామని అన్నారు. తక్షణమే బస్సు భవన్ లో ఉన్నటువంటి పి ఎఫ్, ఎస్ ఆర్ బి ఎస్, ఎస్ బి టి, తదితర సెక్షన్లలో సరైన ఫోన్లు ఏర్పాటు చేయాలని అక్కడ సమాధానం చెప్పే సరైన ఉద్యోగులను నియమించాలని, ఫోన్లకు స్పందించని ఉద్యోగులను తక్షణమే ఆ సెక్షన్ నుంచి తొలగించి ఓపికతో సమాధానం చెప్పే సరైన ఉద్యోగులను నియమించి మాకు న్యాయం చేయాలని కోరుతున్నారు.

# మన ఇసుక వాహనం ఆప్ అమలు

**- ఇసుక రవాణా, లోడింగ్..**

**ఆన్‌లోడింగ్ అధికధరలకు చెక్**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణం కోసం అవసరమైన ఇసుకను మన ఇసుక వాహనం యాప్ ద్వారా పొందాలని కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం కలెక్టరెట్‌లోని కాన్ఫరెన్స్ హాల్‌లో "మన ఇసుక వాహనం" పైన తహసీల్దార్, ఎంపీడీఓలకు హైదరాబాద్ నుండి సెంటర్ ఫర్ గుడ్ గవర్నన్స్ బృంద సభ్యులు ఒరియేంటేషన్ కార్యక్రమం ఇచ్చారు. ఈ కార్యక్రమానికి అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌లతో కలిసి జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా హాజరై తహసీల్దార్, ఎంపీడీఓలకు దిశా నిర్దేశం చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఇందిరమ్మ ఇళ్ల నిర్మాణాలకు అవసరంఅయ్యే ఇసుకకు సంబందించిన అధిక ధరలను కట్టడిచేసే విధంగా చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ఇందులో భాగంగా మన ఇసుకవాహనం పోర్టల్ ద్వారా పైలట్ ప్రాజెక్టులో భాగంగా ముందుగా పాలకుర్తి, కొడకండ్ల మండలంలోని ఇందిరమ్మ ఇళ్లకి సూర్యాపేట నుండి ఇసుకను తెప్పించి, తక్కువ ధరలకే రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ అయ్యేలా చర్యలు తీసుకుంటున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఆప్‌లో దరఖాస్తు చేసుకునే విధంగా ఎంపీడీఓ, పంచాయతీ సెక్రటరీలు ముందుగా పాలకుర్తి, కొడకండ్ల మండల లబ్ధిదారులను అవగాహన పరచాలన్నారు. ఉచితంగావచ్చే ఇసుకకి కిలోమీటర్‌లని బట్టి రవాణా, లోడింగ్ ఆన్‌లోడింగ్ ఛార్జిలు లబ్ధిదారులు చెల్లించాలిసి ఉంటుందన్నారు. మిగతా మండలాలలో 3వేలలోపే ఇసుక రవాణా, లోడింగ్, అన్‌లోడింగ్ చార్జీలు ఉండాలన్నారు. అధిక ధరలను వసూలు చేస్తే వారిపై కఠినచర్యలు తప్పవన్నారు. అనంతరం తహసీల్దార్, ఎంపీడీఓ, ఎంపీవోల పరిధిలో గలరెసిడెన్షియల్ స్కూల్స్‌లను నిరంతరం పర్యవేక్షణ చేయాలనీ, ప్రతీ శుక్రవారం అక్కడే మధ్యాహ్నం భోజనం చేయలని, మెనూ ప్రకారం విద్యార్థులకు పౌష్టికాహారం అందేలా చూడాలని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మైనింగ్ శాఖ ఏడీ విజయ్‌కుమార్, హౌసింగ్ పీడీ మాతృనాయక్, అన్ని మండలాల తహసీల్దార్‌లు, ఎంపీడీఓలు పాల్గొన్నారు.



జనగామ వార్త

## గ్రీవెన్స్ దరఖాస్తుల పరిష్కారం వేగవంతం కావాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*



ప్రజావాణిలో వచ్చే దరఖాస్తులకు అధిక ప్రాధాన్యత ఇవ్వాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా అన్నారు. సోమవారం ప్రజావాణి కార్యక్రమం సందర్భంగా అదనపు కలెక్టర్‌లు పింకేష్ కుమార్, రోహిత్‌సింగ్‌తో కలిసి జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ప్రజలనుండి 75వినతులను స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఒకే సమస్యపైన పలుమార్లు వినతిని సమర్పించకుండా, ఎప్పటికప్పుడు గ్రీవెన్స్‌లో వచ్చిన దరఖాస్తులకు సంబందించి క్షేత్రస్థాయి పరిశీలన పూర్తి కాగానే తీసుకున్న నిర్ణయన్ని సదరు వ్యక్తికి సమాచారాన్ని చేరవేయాలన్నారు. లేనిచో మళ్ళీ అదేసమస్యపైన వినతి సమర్పించేందుకు గ్రీవెన్స్‌కి ప్రజలు రావలిసిన అవసరం ఏర్పడుతుందన్నారు. పదే పదే గ్రీవెన్స్‌కి వచ్చి ప్రజలు ఇబ్బంది పడకుండా చూడాలని, వారి సమస్యపరిష్కారం జరిగే తీరును వివరించాలని కలెక్టర్ అధికారులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ డిప్యుటీ కలెక్టర్‌లు, ఆర్డీవోలు, కలెక్టరెట్ ఏఓ, వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.

## నిరుపేదలకు సంక్షేమ పథకాలు అందాలి

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :*

రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టే వివిధ సంక్షేమ పథకాల అమలులో జిల్లా అధికారులు పూర్తిగా భాగస్వామ్యమై అర్హులైన ప్రతీఒక్కరికి సంక్షేమ పథకాల ఫలాలను అందించాలని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. సోమవారం గ్రీవెన్స్ కార్యక్రమం అనంతరం వివిధ అంశాలపైన శాఖల వారీగా జిల్లాస్థాయి అధికారులతో కలెక్టర్ రివ్యూ చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ నియోజకవర్గస్థాయిలో జరిగే ఇందిరా మహిళాశక్తి సంబరాలు ఘనంగా జరిగేలా మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. అలాగే రేషన్‌కార్డ్స్ పంపిణి ప్రక్రియ సజావుగా జరగాలని ఎక్కడ ఎలాంటి ఇబ్బంది తలెత్తకూడదన్నారు. ఇందిరమ్మ ఇళ్ల గ్రౌండింగ్ వేగవంతం కావాలని, తక్కువ ఖర్చుతో నిర్మిస్తున్న ఇంకుడు గుంత నిర్మాణల లక్ష్యం చేరుకున్నామని, ఇంకనూ అవసరం ఉన్నచోట ఇంకుడు గుంతల నిర్మాణాలను చేపట్టాలన్నారు. వన మహోత్సవం కార్యక్రమం చాలా గ్రాండ్‌గా జరగాలని, నియోజకవర్గస్థాయిలో విఐపి ప్లాంటేషన్‌కు కసరత్తు పూర్తి కావాలన్నారు. మన జిల్లాలో సరిపడ యూరియ ఉన్నదని, ఎక్కడ కూడా కొరత అనే సమస్య రావద్దన్నారు. టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం పక్కాగా జరగాలని, సీజనల్ వ్యాధులు రాకుండా వివిధశాఖల అధికారులు సమన్వయంగా పనిచేయాల్సిన అవసరం ఉందన్నారు. అలాగే రెవెన్యూశాఖకు సంబంధించి భూభారతి సదస్సులో వచ్చిన దరఖాస్తుల క్షేత్రస్థాయి విచారణ పూర్తి కావాలన్నారు. విద్యశాఖకు సంబందించి 10వ తరగతి అయిపోయిన ప్రతీవిద్యార్థి ఇంటర్‌లో చేరేవిధంగా చూడాలన్నారు. ప్రతీ బుధవారం అంగన్వాడీ కేంద్రాలను, ప్రతీ శుక్రవారం మధ్యాహ్న భోజనం పథకం అమలు తీరును మండల స్పెషల్ అధికారులు పర్యవేక్షించాలన్నారు. ప్రతీశాఖకు సంబందించిన జిల్లా, మండల, గ్రామ స్థాయి అధికారులు వారి వారి బాధ్యత లను, విధులను సజావుగా నిర్వర్తిస్తు జిల్లాకి మంచి పేరు తెచ్చేవిధంగా కృషి చేయాలన్నారు. రివ్యూలో అదనపు కలెక్టర్లు పింకేష్ కుమార్, రోహిత్ సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్‌లు, ఆర్డీవోలు వివిధ శాఖలకు చెందిన అధికారులు పాల్గొన్నారు.



## పర్యావరణ పరిరక్షణ అందరి బాధ్యత

**- పాఠశాలస్థాయినుంచే మొక్కల ప్రాధాన్యత తెలుపాలి**

**- జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా**

*జనగామ టౌన్, జూలై 14 ప్రభాతవార్త :*



కాలుష్యరహితంగా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీ ఒక్కరిపై ఉందని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా తెలిపారు. సోమవారం స్త్రీ, శిశు సంక్షేమశాఖ తరపున చేపట్టిన వనమహోత్సవం కార్యక్రమంలో భాగంగా జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ బాషా పసరమడ్ల అంగనవాడి కేంద్రాల్లో మొక్కలు నాటి ప్రారంభించారు. వనమహోత్సవం కార్యక్రమాల్లో భాగంగా స్త్రీ, శిశు, సంక్షేమశాఖకు 500మొక్కలు నాటాలన్న లక్ష్యానికి అనుగుణంగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి కలెక్టర్ ముఖ్యఅతిథిగా హాజరై మొక్కను నాటారు. కాలుష్య రహితంగా మారుతున్న పర్యావరణాన్ని కాపాడుకునే బాధ్యత ప్రతీఒక్కరిపై ఉందని ఈ సందర్భంగా కలెక్టర్ తెలిపారు. అన్ని అంగన్వాడి కేంద్రాల్లో పండ్ల, ఔషధమొక్కలను నాటడం ద్వారా అంగన్వాడి కేంద్రంలకు వచ్చేపిల్లల న్యూట్రిషన్ స్థాయిని కూడా మార్పు చేయవచ్చన్నారు. అనంతరం కేంద్రంలో ఉన్న గర్భిణీలు, బాలింతలను అంగన్వాడీ సేవల గురించి అడిగి తెలుసుకున్నారు. కేంద్రంలో ఉన్న గ్రుడ్లు, పప్పునిల్వల నాణ్యతను పరిశీలించారు. ప్రీస్కూల్ పాఠ్యాంశాలు ఏ విధంగా బోధిస్తున్నారని పిల్లలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో స్త్రీ, శిశు సంక్షేమ అధికారిని ఫ్లోరెన్స్, సీడీపీఓ సత్యవతి, సూపర్వైజర్, అంగన్వాడి టీచర్లు, గ్రామ సిబ్బంది పాల్గొన్నారు.



## మంచినీటి బోరును ప్రారంభించిన మాజీ ఎమ్మెల్యే

*రఘునాథపల్లి, జూలై 14 ప్రభాతవార్త :*

రఘునాథపల్లి మండలంలోని కంచనపల్లి గ్రామంలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు త్రాగునీటి బోర్‌ను సోమవారం సిపిఐ పార్టీ జనగామ జిల్లా కార్యదర్శి, మాజీ ఎమ్మెల్యే సిహెచ్. రాజారెడ్డి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వం కంచనపల్లి గ్రామంలో నిర్మించిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లకు మంచినీరు, కరెంటు సరఫరా లేక డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న పేదప్రజలు అనేక ఇబ్బందులు ఎదుర్కొంటున్న విషయాన్ని గతనెల రోజుల క్రితం స్టేషన్గన్పూర్ ఎమ్మెల్యే కడియం శ్రీహరికి వివరించగా అయన వెంటనే స్పందించి జిల్లా కలెక్టర్‌తో మాట్లాడి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లకు మంచినీటి సదుపాయాన్ని ఏర్పాటు చేసినట్టు అయన తెలిపారు. డబుల్ బెడ్ రూమ్ ఇండ్లలో ఉంటున్న పేద ప్రజల మంచినీటి కష్టాలు తీర్చిన ఎమ్మెల్యే కడియం శ్రీహరి, జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా, ఎంపీడీవో శ్రీనివాసులుకు సిపిఐ పార్టీ తరఫున అయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి ఆది సాయన్న, జిల్లా కార్యదర్శి కార్యవర్గ సభ్యులు కావటి యాదగిరి, మండల సహాయ కార్యదర్శి కందుకూరి మల్లేశం, పసుల దానియేలు, గొంగళ్ల వెంకటయ్య, గొంగళ్ళ మహేందర్, నాల్కపల్లి దయాకర్, సుధాకర్, సుకన్య, కోమలత, శిరీష, ఐలమ్మ, ప్రవీణ్, యోసేబు, ఏలియా తదితరులు పాల్గొన్నారు.



# కాంగ్రెస్ పాలనలో వరంగల్ జిల్లాకు తగ్గిన ప్రాధాన్యత

**-మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి**

*నర్సంపేట, జులై 14, ప్రభాతవార్త*

కాంగ్రెస్ పాలనలో నర్సంపేట పట్టణానికి ప్రాధాన్యత తగ్గిందని నర్సంపేట మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్‌రెడ్డి అన్నారు. సోమవారం పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో ఎంతో ప్రాధాన్యత కలిగిన జిల్లా వరంగల్‌ను కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ప్రాముఖ్యతను తగ్గించారని, నర్సంపేటలో బిఆర్ఎస్ ప్రభుత్వంలో వచ్చిన వందల కోట్ల నిదులను పనులను ఆపి పాత పనులను మాధవరెడ్డి సొంత కాంట్రాక్టుగా మార్చుకుంటున్నాడన్నారు. వంద శాతం తండాలో కొన్ని కోట్ల బీటీ రోడ్ల పనులు రద్దు చేవారని, మీ అవగాహన లేని ప్రభుత్వం రైతు రుణమాఫీ పూర్తిగా కాలేదన్నారు. అధికార పార్టీ ఎమ్మెల్యే ఒక్క పనిచేయలేదని, ఇందిరమ్మ ఇల్లు పేరిట కాంగ్రెస్ పార్టీ వసూలుతో దోపిడి చేస్తున్నారన్నారు. వడ్ల బస్తాకి ఐదు కిలోలతో



రైతుల దగ్గర దోపిడి చేస్తున్నారని, కొనుగోలు కేంద్రాలను కాంగ్రెస్ నాయకులకు ఇచ్చి రైతులను దోపిడి చేశారన్నారు. అధికార కాంగ్రెస్ పార్టీ వరంగల్ జిల్లాలో కుక్కల పోటీతో అభివృద్ధి శూన్యమైందన్నారు. మన రాష్ట్రంలో వరంగల్ జిల్లాకు ఎంత ప్రాముఖ్యతను తగ్గించిన కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యేలు, రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజలు కోరుకున అభివృద్ధి పనులను రద్దు చేస్తుందన్నారు. గత ప్రభుత్వంలో మంజూరు చేసిన అభివృద్ధి పనులను కోరి తెచ్చుకున్న ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి మార్పు పేరుతో రద్దు చేస్తున్నారన్నారు. గ్రామంలోమ ధ్యలో కనెక్టివిట్ కోసం మంజూరు చేసిన రోడ్లను మార్పు పేరుతో అభివృద్ధిని అడ్డుకుంటున్నారన్నారు. జిల్లా వ్యాప్తంగా కాంగ్రెస్ నాయకుల మధ్య కుక్కల కొట్లాటగా మారిందని, సొంత కాంట్రాక్టు పనుల కోసం పాత పనులను రద్దు చేసి వాటినే కొత్తగా మంజూరు అంటూ ప్రచారం చేసుకుంటున్నారన్నారు. రాభోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో రెండు సంవత్సరాల కాలంలో ఎమ్మెల్యే అడ్డుకున్న పనులను, రద్దు పనులను, వాళ్ల నాచకుల అరాచకాలను ప్రజలకు వివరిస్తామన్నారు. ప్రజల తీర్పుతో అధికార పార్టీ నాయకులు అగడాలను అడ్డుకట్ల వేస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్ఎస్ఎస్ రాష్ట్ర మాజీ డైరెక్టర్, మండల పార్టీ అద్యక్షులు, మాజీ ఎంపిపి, జడ్పిటిసి, మండల పార్టీ ప్రధాన కార్యదర్శి క్లస్లర్ బాధ్యులు, మాజీ సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, మండల పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## నర్సంపేట వార్త

## ద్వారకాపేటలో ఏరువాక రైతుల సాగు బడి కార్యక్రమం

*నర్సంపేట, జులై 14, ప్రభాతవార్త*



ద్వారకాపేటలో ఏరువాక రైతులు సాగు బడి కార్యక్రమం సోమవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి నర్సంపేట కృష్ణకుమార్ మాట్లాడుతూ వరి సాగులో కలుపు నిర్వహణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు, చిద పీడల నివారణలో తీసుకోవాల్సిన జాగ్రత్తలు గురించి తెలియజేశారు. అవసరము మేరకే ఎరువు వడలి మోతదుకు మించి వాడితే పీడలు ఎక్కువగా ఆశించి పంటకు నష్టం చేకూరుతుందని తెలియజేశారు. రైతు సేంద్రియ వ్యవసాయం విధానం వైపు అడుగులు వేసి నేల ఆరోగ్యాన్ని కాపాడాలని సూచించారు. రైతుల వివిధ సందేహాలను నివృత్తి చేశారు. ఏరువాక రైతుల సాగు బడి కార్యక్రమం ప్రతి వారం ఒక్క గ్రామంలో నిర్వహిస్తామని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో ఏఈవో వినయ్, రైతులు అశోక్, కుమార్, శ్రీనివాస్, రవి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలి

**-ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్**

*నర్సంపేట, జులై 14, ప్రభాతవార్త*




గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ అన్నారు. సోమవారం భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని నర్సంపేట డిపో మేనేజర్ ప్రసన్నలక్ష్మీకి వినతిపత్రం అందించారు. అనంతం ఎస్ఎఫ్ఐ జిల్లా కార్యదర్శి యార ప్రశాంత్ మాట్లాడుతూ విద్య సంస్థలు ప్రారంభమై నెల రోజులు గడిచినప్పటికీ గ్రామాలలోకి విద్యార్థులకు బస్సు సౌకర్యం కల్పించకపోవడం సరైనది కాదని అన్నారు. ముఖ్యంగా నర్సంపేట పట్టణం చుట్టూ గ్రామీణ ప్రాంతాల నుండి పేద విద్యార్థులు నర్సంపేట పట్టణంలో వారు పై చదువుల కోసం రావానుకునే వారికి గ్రామల నుండి బస్సు సౌకర్యం లేక విద్యార్థులు అనేక ఇబ్బందులు పడుతున్నారన్నారు. రోజువారి చార్జీలు భరించలేక విద్యార్థులు పాఠశాలలకు కళాశాలలకు హాజరు కావడం లేదని ఆయన అన్నారు. ఇప్పటికైనా గ్రామాలకు బస్సు సౌకర్యం కల్పించాలని ఆయన డిఎంను కోరారు. లేనియెడల భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ ఆధ్వర్యంలో వేలాది మందితో నర్సంపేట డిపో ముందు పెద్ద ఎత్తున ధర్నాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు పైసా గణేష్, సుమన్, కిరణ్, సుశాంత్, నాగచైతన్య తదితరులు పాల్గొన్నారు.

## క్షయ వ్యాది రాకుండా జాగ్రత్తలు పాటించాలి

*దుగ్గొండి, జులై 14, ప్రభాతవార్త*



క్షయ వ్యాది రాకుండా జాగ్రత్తలు పాటించాలని పల్లెదావఖాన వైద్యాధికారి వనమాల అన్నారు. మండలంలోని మందపల్లి గ్రామంలో సోమవారం టీబీ ముక్త్ భారత్ అభియాన్ ఆధ్వర్యంలో పరీక్షలు చేశారు. ఈ సందర్భంగా రక్తపూత, బీపీ, షుగర్ పరీక్షలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ క్షయవ్యాది తుంపరుల గాలి ద్వారా సోకుతుందన్నారు. తుమ్మినప్పుడు, దగ్గినప్పుడు సోకుతుందని, తెమడలో రక్తం పడుతుందన్నారు. ఎడతెరిపి లేకుండా జ్వారం రావడం టీవీ లక్షణాలు అన్నారు. అనంతరం పలు అంశాలపై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఈవో సాంబయ్య, టీబీ సూపర్‌వైజర్ శ్రీధర్, ఏఎన్ఎం విజయలక్ష్మి, హెల్త్ అసిస్టెంట్ చాణిక్య, ఆశా కార్యకర్తలు స్మిత, పావని, భాగ్యలక్ష్మి, మౌనిక, సిహెచ్ విజయలక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

## స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయం:పెద్ది

*నర్సంపేట, జులై 14, ప్రభాతవార్త*



స్థానిక ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అన్నారు. సోమవారం నర్సంపేటలో రూరల్ మండల పార్టీ ముఖ్య నాయకుల సమావేశం ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి మాట్లాడుతూ నర్సంపేట రూరల్ మండలంలో గులాబీ జెండా ఎగరడం ఖాయం అని అందుకోసం కార్యకర్తలు అందరూ పనిచేయాలని పిలుపునిచ్చారు. కాంగ్రెస్ పార్టీ అన్ని అంశాలలో విఫలం అయింది అని చెప్పారు. తులం బంగారం ఇవ్వడం లేదని, పెన్షన్ పెంచి ఇవ్వడం లేదని, ఋణ మాఫీ అందరికి కాలేదని, రైతులకు యూరియా అందడం లేదన్నారు. మహిళలకు 2500 రూపాయలు ఇవ్వడం లేదన్నారు. ఈవిధంగా దాదాపు అన్ని రంగాలలో విఫలం చెందారని అన్ని విషయాలను ప్రజలకు అవగాహన కల్పించి స్థానిక ఎన్నికలలో విజయం సాధించాలని నాయకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు పాల్గొన్నారు.

## మృతురాలి కుటుంబానికి పరామర్శ

*దుగ్గొండి, జులై 14, ప్రభాతవార్త*

మండలంలోని తిమ్మంపేట గ్రామానికి చెందిన దండు లక్ష్మి ఇటీవల అనారోగ్యంతో మృతిచెందారు. మృతురాలి కుటుంబాన్ని ముదిరాజ్ మహాసభ ఎన్ఆర్ఐ విభాగం రాష్ట్ర అద్యక్షులు శానబోయిన రాజ్‌కుమార్, జిల్లా అధ్యక్షులు పొన్నం మొగిళి పరామర్శించారు. మృతురాలి కుటుంబానికి మనోధైర్యం కల్పించారు. ఈ కార్యక్రమంలో ముత్యాల స్వామి, పల్లె రమేష్, ఒరుగంటి తిరుపతి, మాజీ సర్పంచ్ మోడెం విద్యాసాగర్, జనార్ధన్‌రెడ్డి, దండు రవి, గిన్నె నర్సింహస్వామి, దండు నర్సయ్య, రాజు, భాస్కర్, శంకర్, మేక అనిల్, మేక రాజు, దండు సారంగం, దండు రవిలు పరామర్శించారు. బీసీ సంక్షేమ సంఘం వరంగల్ జిల్లా అధ్యక్షుడు, నర్సంపేట నియోజకవర్గ ఇంచార్జి, తెలంగాణ ముదిరాజ్ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు డ్యాగల శ్రీనివాస్‌ముదిరాజ్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళ్లర్పించారు. ఈ పరామర్శలో కడారి సురేష్‌యాదవ్, సంకటి శ్రీనివాస్ గౌడ్, కొలిపాక సుధాకర్, పైరబోయిన ఐలేష్, కొక్కు సదానందం, అశోక్, మహేందర్, సారంగం, వినయ్, రామ్‌చంద్రు, కార్తిక్ తదితరులు పాల్గొన్నారు.



## కమ్మపల్లి పాఠశాలలో గోరింటాకు ఉత్సవాలు

*నర్సంపేట, జులై 14, ప్రభాతవార్త*



నర్సంపేట మండలంలోని కమ్మపల్లి ప్రాథమిక పాఠశాలలో సోమవారం విద్యార్థులు గోరింటాకు ఉత్సవాలు నిర్వహించారు. విద్యార్థులు గోరింటాకును తన చేతులకు పెట్టుకొని సంబరాలు జరుపుకున్నారు. అనంతరం ఉపాధ్యాయులు గోరింటాకు ప్రత్యేకతను వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రధాన ఉపాధ్యాయులు ఎస్‌కే సర్ధార్, ఉపాధ్యాయులు కొంగర కవిత, బి.రమాదేవిలు పాల్గొన్నారు.

## చల్ల గోదాంలను సందర్శించిన గ్రామపంచాయతీ ఈవో

*నెక్కొండ, జులై 14, ప్రభాతవార్త*



చల్లా గోదాములను గ్రామపంచాయతీ ఈవో సదానందం సోమవారం పరిశీలించారు. నిర్వాహణలో సక్రమంగా లేదంటూ యాజమాన్యంపై అసహనం వ్యక్తం చేశారు. నెక్కొండ మండలం కేంద్ర ప్రజలు ఎదుర్కొంటున్న లక్కపురుగుల సమస్యను నామమాత్రంగా చూస్తున్న చల్లా గోదాం యాజమాన్యానికి ఇప్పటికే చాలా సార్లు లక్క పురుగుల నివారణకు పలు సూచనలు ఇచ్చినప్పటికీ వాటిని పట్టించుకోకుండా అలసత్వం ప్రదర్శిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గ్రామపంచాయతీ సిబ్బందితో కలిసి గోదాములను సందర్శించిన సందర్భంగా రెండు నిమిషాలు కూడా నిడబడలేని పరిస్థితిలో లక్కపురుగుల ప్రభావం ఉందన్నారు. లక్కపురుగుల నివారణకు తగిన చర్యలు తీసుకోకపోతే నోటీసులు ఇచ్చి తగిన చర్యలు తీసుకుంటామని గోదాం యాజమాన్యాన్ని సిబ్బందిని హెచ్చరించారు.

# నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతా

**భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు**

**రూ.52 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన ఎమ్మెల్యే**

*గణపురం జూలై 14 ప్రభాతవార్త*

భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణరావు అన్నారు.సోమవారం గణపురం మండలంలో పర్యటించి... రూ.52 లక్షలతో వివిధ గ్రామాలల్లో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు, ప్రారంభోత్సవాలు చేశారు. ముందుగా ధర్మారావుపేట గ్రామంలో ఎమ్మెల్యే



యంజీఎన్ఆర్ఈజీఎస్ నిధులు రూ.10 లక్షలతో గ్రామంలోని శివాలయం ప్రహరీ గోడ నిర్మాణ పనులు పూర్తి చేయగా, ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై ప్రారంభించారు. అనంతరం బస్వరాజు పల్లి గ్రామంలో యంజీఎన్ఆర్ ఈజీఎస్ నిధులు రూ.20 లక్షలతో నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణ పనులు, రూ.12 లక్షలతో నూతన అంగన్వాడి భవన నిర్మాణ పనులకు శంకుస్థాపనలు చేశారు. అగ్రామంలో, గొల్లపల్లి గ్రామంలో రూ.10 లక్షలతో పంచాయతీరాజ్ రోడ్డు నుండి పోచమ్మ ఆలయం వరకు సీసీ రోడ్డు నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ.. భూపాలపల్లి నియోజకవర్గంలో అన్ని గ్రామాల సమగ్రాభివృద్దే తన ధ్యేయమని ఎమ్మెల్యే అన్నారు. రాబోయే రోజుల్లో మరిన్ని అభివృద్ధి పనులు చేసి, రాష్ట్రంలోనే భూపాలపల్లి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దుతానని ఎమ్మెల్యే అన్నారు. ఈ కార్యక్రమాలల్లో వ్యవసాయ మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ , మండల అధ్యక్షుడు రేపాక రాజేందర్, పిఏసిఎస్ చైర్మన్ కన్నబోయిన కుమార్ యాదవ్, అధికారులు, కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు

జయశంకర్ వార్త

భూపాలపల్లి, కాటారం, ఏటూర్‌నాగారం, ములుగు

## మిత్రుడి కుటుంబానికి సహచరుల ఆర్థిక సహాయం

*చిట్యాల, జూలై 14 ప్రభాతవార్త :*



మండల కేంద్రానికి చెందిన కనకం తిరుపతి అనారోగ్యంతో మృతి చెందాడు. మృతుడి కుటుంబాన్ని ఆదుకునేందుకు తిరుపతి సహచరులు ఉపక్రమించారు. ఈ మేర కు సోమవారం మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు . అనంతరం రూ 23 వేల ఆర్థిక సహాయాన్ని మృతుడి తల్లికి అందజేశారు. తిరుపతి కుటుంబ సభ్యులకు ఎల్లవేళలా అండగా ఉంటామని భరోసా ఇచ్చారు. కార్యక్రమంలో గౌతం రాజు, ఆరేపల్లి రాజకుమార్, కనుమరుగుల శంకర్, జన్నె నరేష్, ఏకు కిషన్, మైదం మహేష్, చింతల రాజేందర్, కుమ్మరి రాజు, కొర్రి కుమార్, బొచ్చు రాజు, మాస్ కుమార్, పుల్ల శైలేందర్, కొయ్యాడ రాజు, పింగిలి శ్రీకాంత్, బుర్ర వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

## మృతుల కుటుంబాలను పరామర్శించిన మాజీ ఎమ్మెల్యే

*చిట్యాల, జూలై 14 ప్రభాతవార్త:*



మండలంలోని పలు గ్రామాలకు చెందిన మృతుల కుటుంబాలను మాజీ ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి సోమవారం పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన బి ఆర్ ఎస్ క్రియాశీలక కార్యకర్త కనకం తిరుపతి అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చారు. నైన్ పాక గ్రామానికి చెందిన శ్రీపతి మొండయ్య, కాసర్ల కమలమ్మ, దూతుపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ వెంకటస్వామి కుటుంబ సభ్యులను పరామర్శించి, ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. ఆయన వెంట బి ఆర్ ఎస్ జిల్లా ,మండల నాయకులు ఉన్నారు.

## తీన్మార్ మల్లన్న టీం నిరసన కార్యక్రమం

*భూపాలపల్లి, జూలై 14, ప్రభాతవార్త*

హైదరాబాదులో క్యూ న్యూస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై జరిగిన దాడిని తీవ్రంగా ఖండిస్తూ సోమవారం భూపాలపల్లి పట్టణంలో భారీ బైక్ ర్యాలీ నిర్వహించి అనంతరం చౌరస్తాలో తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత దిష్టిబొమ్మను తీన్మార్ మల్లన్న టీం జిల్లా అధ్యక్షుడు రవి పటేల్ ఆధ్వర్యంలో దహనం చేశారు. ఈ సందర్భంగా రవి పటేల్ మాట్లాడుతూ,తీన్మార్ మల్లన్న ఇటీవల బీసీల కోసం ఒక కొత్త రాజకీయ పార్టీ ఏర్పాటు చేస్తున్నట్టు ప్రకటించారు. ఈ ప్రకటనను తట్టుకోలేని కల్వకుంట్ల కవిత బీసీ ముసుగులో మళ్ళీ బీసీలను మోసం చేయాలని చూస్తున్నారు. ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన ఎమ్మెల్సీ కార్యాలయంపై దాడులకు పాల్పడిన ఘటనను బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ వర్గాల ప్రజలు తీవ్రంగా ఖండిస్తున్నారు. ప్రజల్లో మద్దతు కోల్పోయిన వారు ఇప్పుడు భౌతిక దాడులకే దిగి వస్తున్నారు. దాడులకు ప్రతిదాడులు జరుగుతాయి. మళ్లీ దొరల పాలన నడుస్తుందనే సంకేతంగా, ముందుగానే మల్లన్న మీద మండలి చైర్మన్‌కు ఫిర్యాదు చేశారు. ఇదంతా ఒక కుట్ర అని అన్నారు. నిరసన అనంతరం, భూపాలపల్లి టౌన్ సర్కిల్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ కు వినతిపత్రం అందజేసి, కల్వకుంట్ల కవితను ఏ వన్ గా గుర్తించి, జాగృతి కార్యకర్తలపై చట్టపరమైన చర్యలు తీసుకోవాలని కోరినట్లు తెలిపారు. ఈ నిరసన కార్యక్రమంలో తీన్మార్ మల్లన్న టీం సభ్యులు కరుణాకర్, సతీష్, సంతోష్, జై, చంద్రశేఖర్, శ్రీకాంత్, శ్రీనివాస్, బద్రి పాస్, రంజిత్, ప్రణీత్, సూరి, సమ్మయ్య తదితర జిల్లా నాయకులు పాల్గొన్నారు.



## అధికారం ఎవరికి కూడా శాశ్వతం కాదు

**బెదిరింపులకు భయపడే ప్రసక్తే లేదు**

**బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు కుంభం రాఘవరెడ్డి**

*మల్హార్ రావు, జూలై 14, ప్రభాతవార్త*



మండలంలోని కొయ్యూరు ప్రెస్ క్లబ్ లో సోమవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు కుంభం రాఘవ రెడ్డి మాట్లాడుతూ ఇటీవల జరిగినటువంటి పరిణామాలు చూస్తుంటే అధికారం శాశ్వతం అనే భ్రమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు ఊహించుకుంటున్నారు అని ఇటీవల రామగిరి ఎస్సై మాజీ కమాన్ పూర్ మార్కెట్ కమిటీ చైర్మన్ పూదరి సత్యనారాయణ గౌడ్ పైన వ్యవహరించిన శైలీ బాగాలేదని, కాంగ్రెస్ నాయకుల చెప్పు చేతల్లో అధికారుల నడవడిక ఉండకూడదని అధికారులను రాఘవరెడ్డి హెచ్చరించారు. ఇటీవల జరిగిన పరిణామాల చూస్తే జవాజి తిరుపతి మరియు శ్రావన్ లపై అక్రమ కేసులు బనాయించిన కూడా ఎక్కడ కూడా కోర్టులలో నిలవలేద నీ అధికారులు గుర్తుంచుకోవాలని తెలిపారు. గత మా పాలనలో చట్టానికి లోబడి పని చేశామని ఎక్కడ కూడా అతిక్రమించలేదని ఒకవేళ అధిక్రమిస్తే మీరు ఇక్కడ కాంగ్రెస్ జెండా మోసేవారేనా ఆని గుర్తు చేశారు.మీరు ఇచ్చినటువంటి 420 హామీల ల్లో కనీసం ఒకటైన పూర్తిగా చేశారా ఇటీవల రుణమాఫీ చేశామని చెప్తున్నారు కదా మన మండలంలో కనీస 50!! అయినా రుణమాఫీ చేశారా? చేయలేదు అని మేము బల్లగుద్ది చెబుతున్నాం. అవసరం అనుకుంటే మీకు పంపిస్తాం లిస్టు. 420 హామీలలో ఉచిత బస్సు ప్రయాణం తప్ప, ఏది ఆమల్లులో లేదు పూర్తిగా రాష్ట్రాన్ని నిర్వీర్యం చేస్తూ రాష్ట్ర ఆర్థిక ప్రగతిని విధ్వంసం సృష్టిస్తున్నారు.అధికారులు అనేవాళ్ళు స్థానిక ప్రజలు కట్టే పన్నుల జీతం తీసుకుంటున్నారని గుర్తుంచుకోవాలి. ప్రతి ఒక్కరికి జవాబుదారీగా ఉండాలిఇప్పటికైనా మీరు ఇచ్చిన హామీ లు నిలబెట్టుకోకపోతే మీరు రోడ్లమీద తిరిగే పరిస్థితి రాదు అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ప్రజా ప్రతినిధులు, మహిళా నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

## మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలు

*దుగ్గొండి, జూలై 14, ప్రభాతవార్త*

పట్టణంలోని ప్రభుత్వ మెడికల్ కళాశాలలో కాంట్రాక్టు పద్ధతిన ఉద్యోగాలకు దరఖాస్తులు స్వీకరించనున్నట్లు మెడికల్ కళాశాల ప్రిన్సిపాల్ డా.మోహన్‌దాస్ ఒక ప్రకటణలో తెలిపారు. ప్రొఫెసర్లు 9, అసోసియేట్ ప్రొఫేసర్లు 16, అసిస్టెంట్ ప్రొఫేసర్లు 21, సీనియర్ రిసిడెంట్‌లు 36, ట్యూటర్లు 3 పోస్టులకు కాంట్రాక్టు పద్ధతిన గౌరవ వేతనం ప్రాతిపాదికన దరఖాస్తులు స్వీకరించనున్నట్లు తెలిపారు. అర్హత గల అభ్యర్థులు ఈ నెల 16 నుంచి 19 వరకు స్థానిక మెడికల్ కళాశాలలో దరఖాస్తులు చేసుకోవాలని తెలిపారు.

## సిపిఐ జిల్లా పార్టీ నూతన కార్యవర్గ కమిటీ ఎన్నిక

*భూపాలపల్లి, జూలై 14, ప్రభాతవార్త*



భారత కమ్యూనిస్టు పార్టీ సిపిఐ నూతన జిల్లా కమిటీని జయశంకర్ భూపాలపల్లి జిల్లా రేగొండ లో జరిగిన మహాసభలు నిర్వహించారు. ఈ సభలకు సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శి తక్కల్లపల్లి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా హాజరైన మహాసభల్లో నూతన కమిటీని ఎన్నుకున్నారు. జిల్లా కార్యదర్శిగా కొరిమి రాజ్ కుమార్, జిల్లా సహాయ కార్యదర్శిలు గా గురుజపెల్లి సుధాకర్ రెడ్డి, పైళ్ల శాంతి కుమారులను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. 29 మంది కౌన్సిల్ మెంబర్స్ ,11 మంది జిల్లా కార్యవర్గ సభ్యులను ఎన్నుకున్నారు. తిరిగి కొరిమి రాజ్ కుమార్ 5 వ సారి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం జరిగింది. జిల్లా అభివృద్ధిపై, సమస్యలపై నిత్యం పోరాటాలు నిర్వహించారు. ఆయన చేసిన సేవల గుర్తింపు తో మరొక్కసారి జిల్లా కార్యదర్శిగా ఎన్నిక కావడం పట్ల పార్టీ శ్రేణులు హర్షం వ్యక్తం చేశారు. నూతనంగా ఎన్నికైన రాజ్ కుమార్ మాట్లాడుతూ జిల్లా సమగ్ర అభివృద్ధి కోసం భవిష్యత్తు కర్తవ్యాలపై కార్యాచరణ రూపొందించుకొని ప్రజా సమస్యల పరిష్కారానికి మా వంతుగా నిత్యం పోరాటాలు నిర్వహిస్తామని తెలిపారు. పార్టీ అభివృద్ధి కోసం పాటుపడతామని, నా ఎన్నికకు సహకరించిన సిపిఐ ఏఐటీయూసీ, ఏఐవైఎఫ్, ఏఐవైఎఫ్, ఎన్ ఎఫ్ ఐ డబ్ల్యు, డి హెచ్ పి ఎస్ ప్రజాసంఘాల నాయకులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## ఉచిత కంటి ఆపరేషన్లు సద్వినియోగం చేసుకోవాలి

*భూపాలపల్లి, జూలై 14, ప్రభాతవార్త*

ప్రొఫెసర్ జయశంకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఈనెల 17న నిర్వహించే ఉచిత కంటి ఆపరేషన్లు శిబిరం ను సద్వినియోగం చేసుకోవాలని ఫౌండేషన్ చైర్మన్ మారుతి కోరారు. కంటి పొరల సమస్యలతో బాధపడే వృద్ధుల ఆపరేషన్ కొరకు ప్రత్యేక బస్సు ఏర్పాటు చేసి, డాక్టర్ తో వారి కంటిని పరీక్షి ంచి, కరీంనగర్ లోని చెల్మెడ ఆనందరావు ఆస్పత్రికి తీసుకువెళ్లి వారికి కంటి లోపల 15వేల లెన్స్,(అద్దం) ఉచితంగా వేసి వారికీ కంటి ఆపరేషన్ ఉచితంగా చేయించడం జరుగుతుంది. అలాగే ఆపరేషన్ అనంతరం వారికీ నల్లటి కంటి అద్దాలు,మందులు ఉచితంగానే ఇవ్వబడును. పేషెంట్ కు మరియు పేషెంట్ తో వచ్చే వారికి కూడ భోజనం,ఉచితంగానే పెట్టబడును. అలాగే పాలు,బ్రెడ్, పండ్లు కూడా ఉచితంగానే,కంటి ఆపరేషన్ చేయించుకునే వారికోసం ఈనెల 17న భూపాలపల్లి హనుమాన్ టెంపుల్ (పాతఅంగడి) వద్దకు బస్సు సౌకర్యం కల్పించినందున ఆసక్తి కలవారు ఉదయం 10 గంటల వరకు అక్కడికి రాగలరు అక్కడినుండి కాటారం, మంథని, పెద్దపల్లి, మీదుగా కరీంనగర్ వెళ్తుంది కావున దీనిని గమనించి ఆపరేషన్ చేయించుకోవాలని అనుకునేవారు ఈ ఫోన్ నెంబర్ని 9440903023 సంప్రదించగలరు.

# ప్రజావాణి ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

**-జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్‌టొప్పొ**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: ప్రజలు ప్రజావాణిలో సమర్పించిన ధరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా అధనపు కలెక్టర్ లెనిన్ వత్సల్ టొప్పొ అన్నారు. సోమవారం జిల్లా సమీకృత కలెక్టరేట్ భవనంలో నిర్వహించిన ప్రజావాణిలో ప్రజల నుండి ధరఖాస్తులను స్వీకరించారు. ఈ సందర్భంగా గూడూరు మండలకంద్రంలోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో చదువుకోవడానికి విద్యార్థులు దూర ప్రాంతాల నుండి వస్తున్నారని బస్సు సౌకర్యం లేక ఇబ్బంది పడుతున్నారని



వారికి సెల్ఫ్ మెనేజ్‌మెంట్ హాస్టల్‌ను ఏర్పాటు చేయాలని భారత ప్రజాతంత్ర విద్యార్థి సమాఖ్య వారు కోరారు. పెద్దవంగర మండలం బొమ్మకల్ గ్రామానికి చెందిన రెడ్డబోయిన శైలజ ఇందిరమ్మ ఇల్లు మంజూరైన స్థలంలో ఇల్లు నిర్మించుటకు స్థలం సరిపోకపోవడం వలన తన పేరుమీద ఉన్న వేరే స్థలంలో అట్టి మంజూరును ఇప్పించాలని కోరారు. ఈ సందర్భంగా వివిధ శాఖలకు సంబందించి 189ధరఖాస్తులను సంబందిత శాఖ అధికారులకు పరిష్కార నిమిత్తం అందజేసినట్లు తెలిపారు. ఈ ప్రజావాణిలో జెడ్పీసీఈవో పురుషోత్తం, ఆయాశాఖల అధికారులు మధుసూదనరాజు, అశోక్, నర్సింహమూర్తి, శ్రీమన్నారయణ, నర్సింహస్వామి, శ్రీనివాస్, సురేష్, యాదగిరి, కృష్ణవేణి, శిరీష, రజిత, దేశిరాం, హరిప్రసాద్, మరియన్న, వెంకటేశ్వర్లు, శంకర్, పవన్‌కుమార్, సురేష్, ఆయా మండలాల తహశీల్దార్లు, సిబ్బంది పాల్గొన్నారు.

మహబూబాబాద్ వార్త



మహబూబాబాద్, తొర్రూరు

## పాఠశాలకు ప్రింటర్ బహుకరణ

చిన్నగూడూరు,జూలై14,ప్రభాతవార్త:



మండలంలోని గుండంరాజుపల్లి ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న పులి కృష్ణ కుమారుడు తీక్ష మౌర్య పుట్టినరోజు సందర్భంగా గుండంరాజుపల్లి పాఠశాలకు రూ.15వేల విలువైన ప్రింటర్‌ను బహుకరించారు. ఈ సందర్భంగా పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటేశ్వర్లు మాట్లాడుతూ ఈ ప్రింటర్ విద్యార్థుల చదువుకు, వివిధ అంశాలలో ప్రాక్టిస్‌కు ఎంతగానో ఉపయోగపడుతాయని ఈ సందర్భంగా వారికి కృతజ్ఞతలు తెలిపారు. రిటైర్డ్ ప్రిన్సిపల్ వీరస్వామి మాట్లాడుతూ మా మనువడి పుట్టినరోజు వేడుకలు ప్రభుత్వ పాఠశాలలో జరుపుకోవడం ఎంతగానో సంతృప్తినిస్తుందన్నారు. మా సహాయ సహకారాలు ఎల్లప్పుడు ఉంటాయన్నారు. పాఠశాల ఉపాధ్యాయ బృందం దాతలను శాలువాతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సురేష్, రాంబాబు, వీరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే చర్యలు తప్పవు

**-టిడిపి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అనంతరెడ్డి**

మహబూబాబాద్ టౌన్,జూలై14,ప్రభాతవార్త:



పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాల్పడితే ఎంతటి వారిపైన అయినా చర్యలు తప్పవని టిడిపి రాష్ట్ర ఎన్నికల పరిశీలకులు అనంతరెడ్డి అన్నారు. సోమవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఈ నెల 12న ఎన్నుకున్న మహబూబాబాద్ రూరల్, పట్టణ కమిటీలను ఏకగ్రీవంగా ఎన్నుకోవడం జరిగిందన్నారు. పట్టణ కమిటీ అధ్యక్షులుగా బొమ్మ వెంకటేశ్వర్లు, ప్రధాన కార్యదర్శిగా తల్లాడ శ్రీనివాస్, రూరల్ పార్టీ అధ్యక్షులుగా భాను హరికిషన్, ప్రధాన కార్యదర్శిగా మధుసూదన్‌రెడ్డిలను ఎన్నుకున్నట్లు తెలిపారు. ఆ కమిటీలే తుది కమిటీలని స్పష్టం చేశారు. ఇటీవల మాజీ ఎమ్మెల్యే బండి పుల్లయ్య కక్ష్యపూరితంగా వ్యవహరిస్తూ సొంత నిర్ణయాలతో కమిటీలను ఎన్నుకున్నట్లు ప్రకటించారని అది చెల్లదని అతనికి ఎన్నికలు నిర్వహించే హక్కు లేదన్నారు. పార్టీ వ్యతిరేక కార్యక్రమాలకు పాల్పడుతున్న బండి పుల్లయ్యను వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరుతూ పార్టీ అధిష్టానానికి వివరిస్తామన్నారు. ఈ సమావేశంలో పార్లమెంట్ కన్వీనర్ కొండపల్లి రాంచందర్‌రావు, మాజీ అధికార ప్రతినిధి ప్రేమ్‌చంద్‌వ్యాస్, హరికిషన్, వెంకటేశ్వర్లు, ఎల్లయ్య, రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## ఆయుష్మాన్ ఆరోగ్య మందిరానికి దాతల సహకారం

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త: జిల్లాలోని డోర్నకల్ మండలం తొడెళ్లగూడెం ఆయుష్మాన్ ఆరోగ్య మందిరంలో ఎస్.కె అగ్రోస్ ఎక్స్‌పోర్ట్స్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ సహకారంతో ఒక రిఫ్రిజిరేటర్, 10కుర్చిలు, మందులు పెట్టుకోవడానికి మూడు ర్యాకులు, ఒక స్ట్రెక్షర్ విరాళంగా అందించినందుకు ఆ సంస్థకు జిల్లా వైద్యఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ రవిరాథోడ్ కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇలాంటి కార్యక్రమాలు ఆరోగ్య రంగాన్ని బలోపేతం చేయడానికి ఎంతగానో సహకరిస్తాయన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ సద్విజ, డాక్టర్ మేఘన, ఆయుష్మాన్ ఆరోగ్యమందిర్ భవన స్థలదాత తాళ్లూరి కృష్ణారావు, అగ్రోస్ పిఆర్‌ఓ శివప్రసాద్, డిప్యూటి మాస్‌మీడియా అధికారి కొప్పు ప్రసాద్, కె.వి రాజు, మంజుల, వెంకన్న, యంజిలా, రాకేష్, ఆరోగ్య కార్యకర్తలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.



## ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమం

మహబూబాబాద్ టౌన్,జూలై14,ప్రభాతవార్త:



మహబూబాబాద్ జిల్లాలోని 15పీఎం శ్రీ పాఠశాలల్లో ఎస్.సి.ఆర్.టి ఆదేశాల మేరకు ప్రారంభించబడిన అటల్ టింకరింగ్ ల్యాబ్స్ సమర్ధవంతంగా నిర్వహించుటకు ప్రతి పాఠశాల నుండి ముగ్గురు ఉపాధ్యాయుల చొప్పున 45మంది ఉపాధ్యాయులకు స్థానిక అనంతారం ఆదర్శ పాఠశాలలో రెండు రోజుల శిక్షణ కార్యక్రమం ప్రారంభించినట్లు జిల్లా విద్యాశాఖ అధికారి డాక్టర్ రవీందర్‌రెడ్డి తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రైవేట్ పాఠశాలలకు భిన్నంగా ప్రభుత్వ పాఠశాలలో అన్ని రకాల వసతులతో పాటు వైజ్ఞానిక పరంగా, శాస్త్రసాంకేతికపరంగా విద్యార్థులలో ఆలోచనా శక్తిని, సృజనాత్మకత శక్తిని పెంపొందించాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం ప్రతి పాఠశాలలో 10లక్షలతో అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌ను ప్రారంభించినట్లు తెలిపారు. ప్రభుత్వం కలుగజేసే అన్ని రకాల అవకాశాలను, వసతులను విద్యార్థులకు అందించుటలో ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు తగిన చర్యలు తీసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో క్వాలిటి కోఆర్డినేటర్ చంద్రశేఖర్, జిల్లా సైన్స్ అధికారి అప్పారావు, మోడల్ స్కూల్ ప్రిన్సిపల్ ఉపేందర్‌రావు, ట్రైనింగ్ నిర్వహకులు శంషాద్ తదితరులు పాల్గొన్నారు.

## కేయూ కో-ఎడ్యుకేషన్ ఇంజనీరింగ్ కళాశాలలో ప్రాంగణ నియమాకాలు

ఎడ్యుకేషన్ కేయూ, జూలై 14 ప్రభాతవార్త :



కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల (కో-ఎడ్యుకేషన్) విద్యార్థులకు క్యూస్పైడర్" సంస్థలో ప్రాంగణ నియామకం కాకతీయ విశ్వవిద్యాలయ ఇంజినీరింగ్ కళాశాల (కోఎడ్యుకేషన్) బి.టెక్ చివరి సంవత్సరం చదువుతున్న 52 మంది విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ సంస్థ "క్యూ స్పైడర్"లో ప్రాంగణ నియామకం (క్యాంపస్ ప్లేస్‌మెంట్) పొందారు. ఈ విషయాన్ని విశ్వవిద్యాలయ ప్లేస్‌మెంట్ డైరెక్టర్ డా. చిర్రా రాజు ఓ ప్రకటనలో తెలిపారు. ఎంపికైన అభ్యర్థులకు జూన్ 2026లో హైదరాబాద్‌లో మూడు నెలల శిక్షణ ఇచ్చునున్నారు. శిక్షణ సమయంలో వార్షిక వేతనం 3.60లక్షలు ఉంటుంది. శిక్షణ అనంతరం ప్రతిభ ఆధారంగా ఎంపికైన కొంతమందికి వేతనం7.20లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని డా. చిర్రా రాజు వెల్లడించారు. విద్యార్థుల విజయాన్ని విశ్వవిద్యాలయ వైస్ ఛాన్సలర్ ఆచార్య కె.ప్రతాప్‌రెడ్డి, రిజిస్ట్రార్ ఆచార్య వి.రామచంద్రం, కాలేజీ ప్రిన్సిపాల్ డా.ఎన్.రమణ, ప్లేస్‌మెంట్ అధికారులు పి.సంతోష్ కుమార్, ఎ.సిద్ధార్థ అభినందించారు.

## తెలంగాణ ఉద్యమకారుడు గుంజె హన్మంతు హఠాన్మరణం

**-నివాళులు అర్పించిన డాక్టర్ నెహ్రూనాయక్**

మహబూబాబాద్ బ్యూరో,ప్రభాతవార్త:




తెలంగాణ రాష్ట్ర మలి,తొలిదశ ఉద్యమకారుడు గుంజె హన్మంతు సోమవారం రాత్రి హఠాన్మరణం పొందారు. ఈ మేరకు ప్రముఖ వైద్య నిపుణులు డాక్టర్ నెహ్రూనాయక్ హన్మంతు భౌతికకాయానికి పూలమాల వేసి నివాళులు అర్పించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ నాడు తెలంగాణ రాష్ట్ర సాధనకై ఆహోర్నిశలు కృషిచేసి జైలు జీవితాన్ని కూడా గడిపాడు. అంతేగాకుండా ఉద్యమ పోరాటంలో జరిగిన కాల్పుల్లో తన కాలుకు బుల్లెట్ దిగినా మిశ్రమించకుండా పోరాటాల్లో ముందు నిలిచారని కొనియాడారు. వారు భౌతికంగా మన మద్య లేకపోయినా వారు చేసిన పోరాటాలు ప్రజల గుండెల్లో చిరస్థాయిగా నిలుస్తాయన్నారు. అందరితో కలసిమెలసి ఉండేవారని వారి మరణం అత్యంత బాధాకరం అన్నారు. వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేస్తూ వారికి మనోధైర్యాన్ని కల్పించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. నివాళులు అర్పించిన వారిలో మండల వెంకన్న, గుగులోతు కిషన్‌నాయక్, గుగ్గిళ్ల పీరయ్య, మురళిధర్‌స్వామి, లింగన్న, పాపన్న, ప్రేమ్‌చంద్‌వ్యాస్, అయోధ్య రామయ్య, లకావత్ పద్మ, శంతన్ రామరాజు, కృష్ణమూర్తి వివిధ ప్రజా సంఘాల నాయకులు ఉన్నారు.

## షాపుల యజమానులు సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి

**-టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ మహేందర్‌రెడ్డి**

మహబూబాబాద్ అగ్రికల్చర్,జూలై14,ప్రభాతవార్త:



మహబూబాబాద్ పట్టణంలోని అన్ని షాపుల యజమానులు విదిగా సీసీ కెమెరాలు అమర్చుకోవాలని మహబూబాబాద్ టౌన్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ జి.మహేందర్‌రెడ్డి అన్నారు. సోమవారం జిల్లా ఎస్పి సుధీర్‌రాంనాథ్ కేకన్ ఆదేశాల మేరకు ఎస్సైలు శివ, ప్రశాంత్‌లతో కలసి పలు షాపులను సందర్శించి నోటీసులు ఇచ్చారు. నోటీసులు ఇచ్చిన రెండు వారాల్లోపు సీసీ కెమెరాలను షాపు లోపల, బయట బిగించుకోని నేరాల నియంత్రణలో భాగం భాగం కావాలని సూచించారు. వారి వెంట పోలీస్ సిబ్బంది ఉన్నారు.

## గ్రామానికి కీడు.. ఊరంతా ఖాళీ

*నర్సింహులపేట,ప్రభాతవార్త*

మహబూబాబాద్ జిల్లా నర్సింహులపేట మండలం వంతడపల గ్రామంలో ఇటీవల కాలంలో నెల తిరగకముందే ఎవరో ఒకరు వివిధ కారణాలతో మృత్యువాత పడుతున్నారని స్థానికుల్లో అలజడి మొదలైంది. వరస మరణాలతో బెంబేలెత్తిన గ్రామ జనం ఊరికి కీడు సోకిందని కొంత మంది భావించి ఒక రోజంతా ఊరికి దూరంగా ఉండాలని గ్రామ పెద్దలు పండితుల సూచన మేరకు..సూర్యోదయానికి ముందే లేచి వనభోజనాలకు వెళ్లారు. గ్రామస్తులు ఊళ్లో లేకపోవడంతో ఒక్కసారిగా మూగబోయింది. కొంతమంది గ్రామ ప్రజలు కీడు ఏమి లేదని కొట్టి పారేస్తుండడం గమనార్హం.

## విద్యార్థులు ఉన్నతంగా చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలి

### నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు

*ఇనుగుర్తి ప్రభాతవార్త జూలై 14*



విద్యార్థులు ప్రాథమిక స్థాయినుంచే ఉన్నతంగా చదివి భవిష్యత్తుకు బాటలు వేసుకోవాలని నెల్లికుదురు ఎస్సై రమేష్ బాబు అన్నారు సోమవారం మండలంలోని లక్షీ మ్రపురం గ్రామానికి చెందిన భూక్య ప్రభాకర్ నాయక్ ప్రభుత్వ పాఠశాలల్లోని పేద పిల్లలు ప్రైవేట్ పాఠశాలల విద్యార్థులాగా యూనిఫామ్ తో కనిపించాలనే ఉద్దేశంతో సొంత ఖర్చుతో పదివేల రూపాయల విలువ గల షూ, టై, బెల్ట్ లను స్థానిక ప్రాథమిక పాఠశాలకు అందజేశారు ఈ సందర్భంగా ఎస్ఐ వాటిని ప్రభాకర్ తో కలిసి విద్యార్థులకు పంపిణీ చేశారు అనంతరం ఆయన మాట్లాడుతూ సొంత ఊరికి తోచిన సహాయం చేయాలని స్వచ్ఛందంగా ప్రభాకర్ ముందుకు రావడం అభినందనీయమని భవిష్యత్తులో ఇలాంటి సేవా కార్యక్రమాలు మరిన్ని చేయాలని ఆయనకు ఎస్ఐ సూచించారు తమ పాఠశాలలోని పేద పిల్లలకు సహాయ సహకారాలు అందించిన ప్రభాకర్ నాయక్, ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎస్సై రమేష్ బాబు , నెల్లికుదురు ఎంఈఓ రాందాస్, గ్రామ పెద్దలకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు చైతన్య కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయుడు నాగన బోయిన రాజశేఖర్,పంచాయతీ కార్యదర్శి నరేష్, గ్రామ పెద్దలు, యూత్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

## అనారోగ్యంతో అసిస్టెంట్ ప్రొఫెసర్ మృతి

*తొర్రూరు జూలై 14 ప్రభాత వార్త*



తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో హిస్టరీ అసిస్టెంట్ ప్రొఫెసర్ గా పని చేస్తున్న చప్పిడి వెంకటేశ్వర్లు (58) సోమవారం తెల్లవారుజామున మృతి చెందాడు. కొత్తగూడెం జిల్లా చుంచుపల్లికి చెందిన వెంకటేశ్వర్లు ఖమ్మంలో స్థిర నివాసం ఏర్పరచుకొని అక్కడే ఉంటున్నాడు. సాధారణ బదిలీల్లో భాగంగా 2024 లో ఖమ్మం ఉమెన్స్ కళాశాల నుంచి తొర్రూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలకు బదిలీపై విచ్చేశారు. గత కొన్ని నెలలుగా గుండె, మూత్రపిండాల వ్యాధితో బాధపడుతున్నాడు. పరిస్థితి విషమించడంతో ఖమ్మంలోని ఓ ప్రైవేటు ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందాడు. మృతునికి భార్య ఇద్దరు కుమారులు ఉన్నారు. సోమవారం కళాశాలలో అధ్యాపకులు అధ్యాపకేతర బృందం విద్యార్థులు మోనం పాటించి నివాళులు అర్పించారు.

## బిసిలకు 42శాతం రిజర్వేషన్ పట్ల హర్షం

*నెల్లికుదురు,జులై 14, ప్రభాతవార్త*



తెలంగాణ రాష్ట్రంలో బిసిలకు 42% రిజర్వేషన్ కల్పిస్తూ రాష్ట్ర క్యాబినేట్ ఆమోదం తెలుపడం నట్ల విశ్వబ్రాహ్మణ సంఘం జిల్లా నాయకులు పత్తిపాక తిరుప తాచారీ తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ... గతంలో ఏ ప్రభుత్వాలు తీసుకొని చారిత్రాత్మక నిర్ణయాన్ని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి నాయకత్వంలోని కాంగ్రేస్ ప్రభుత్వం తీసుకోవడం వలన బిసిలకు తగిన న్యాయం జరుగుతుందన్నారు.

## జామ మస్జిద్ ఎన్నికలు నిర్వహించాలి

### నోటీసులు జారీ చేస్తూ కాలయాపన చేస్తున్న వక్ఫ్ బోర్డ్ అధికారి

### పోలీసులతో కేసులు పెట్టిస్తామని భయభ్రాంతులకు గురిచేస్తున్న జిల్లా వక్ఫ్ బోర్డు అధికారి

### మస్జిద్ మాజీ ప్రధాన కార్యదర్శి ముహమ్మద్ అమీర్

*తొర్రూరు జూలై 14 ప్రభాత వార్త*



తొర్రూర్ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మస్జిద్ కమిటీ ఎన్నికలు నిర్వహించాలని మస్జిద్ కమిటీ మాజీ ప్రధాన కార్యదర్శి మహమ్మద్ అమీర్ సోమవారం ప్రజావాణిలో మూడవసారి దరఖాస్తు చేయడం జరిగింది. ఈ సందర్భంగా అమీర్ మాట్లాడుతూ పట్టణ కేంద్రంలోని స్థానిక జమా మస్జీదులో ప్రతి రెండు సంవత్సరాలకొకసారి అధ్యక్షుని పూర్తి కమిటీని స్థానిక ముస్లింల సమక్షంలో ఎన్నికల ద్వారా కమిటీని ఎన్నుకోవడం జరుగుతుందని అన్నారు. ఎన్నికలు జరపమని ప్రస్తుతం ఉన్న మస్జిద్ అధ్యక్షున్ని అడగగా జిల్లా వక్ఫ్ బోర్డు అధికారితో నోటీసులు ఇప్పిస్తూ నోటీస్ బోర్డ్ పై అంటిస్తూ అట్టి నోటీసులను తొలగించినచో మీపై పోలీస్ కేసులు అవుతాయని జిల్లా వక్ఫ్ బోర్డు అధికారితో , పోలీసులతో ఫోన్లు చేయించి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని అన్నారు, ఎన్నికలు జరగకుండా వక్ఫ్ బోర్డ్ అధికారులు కాలయాపన చేస్తూ నోటీసులు జారీ చేస్తూ తప్పు దోవ పట్టిస్తున్నారని తెలిపారు ప్రస్తుతం ఉన్న అధ్యక్షుని పదవి కాలం ముగిసిపోయి మూడు సంవత్సరాలు అయినా అతడు తన పదవి నుండి తప్పుకోకుండా ఎన్నికలు నిర్వహించకుండా అడ్డుపడుతున్నాడని అన్నారు ప్రజావాణిలో మూడోసారి కలెక్టర్ దృష్టికి తీసుకువెళ్లాగా స్పందించి సమస్యను త్వరగా పరిష్కరించాలని అదనపు కలెక్టర్ ను ఆదేశించారు ఇప్పటికైనా,జిల్లా వక్ఫ్ బోర్డ్ అధికారులు వెంటనే స్పందించి కమిటీ ఎన్నికల నిర్వహించాలని లేనియెడల ఎన్నికలు నిర్వహించే వరకు నిరసన కార్యక్రమాలు, చేపడుతామని హెచ్చరించారు..

## నిక్షయ్ మిత్రలో బాగస్వాములౌదాం : ఎంపిఓ పద్మ

*నెల్లికుదురు,జులై 14, ప్రభాతవార్త*



టిబి బాదితులకు సహాయం చేయడానికి ముక్త్ భారత్ అభియాన్‌లో బాగంగా నిక్షయ్‌మిత్ర ప్రభుత్వ ప్రవేశపెట్టిన పథకమని ఎంపిఓ పద్మ,స్దానిక డా. శారధ తెలిపారు. సోమవారం మండల కేంద్రంలో ప్రభుత్వ అస్పత్రిలో ఏర్పాటు చేసిన ప్రత్యేక కార్యక్రమంలో వారు మాట్లాడుతూ....టిబి రోగులకు పోషక ఆహారం,ఇతన సహాయం అందించడానికి స్వచ్ఛంధ సంస్థలు,వ్యక్తులు లేదా ఇతర సంస్థలు ముందుకు వచ్చి మద్దతు ఇచ్చి ప్రోత్సహాం అందించాలని,క్షయవ్యాది (టిబి) వ్యాది పట్ల సామాజిక కళంకాన్ని తొలగించడానికి ఈ పథకం సహాయ పడ్తుందని సూచించారు. అక్షయ్‌మిత్ర పథకంలో బాగ్యస్వాములు కావడానికి వ్యక్తులు,సంస్థలు నిక్షయ్ సహాయం కార్యక్రమంలో నమోదు చేసుకొవడం ద్వార నిక్షయ్‌మిత్రగా మారవచ్చునని,టిబి రోగులకు దత్తత తీసుకుని వారికి ఆహారం ఇతరత్రా సహాయం అందించే సామాజిక స్వచ్ఛంధ పథకమని,ఈ పథకానికి మండలంలోని సహృదయులు మంచి మనస్సుతో ముందుకొచ్చి కార్యక్రమంలో బాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డా. చైతన్య,పంచాయతీ కార్యదర్శి సలుగు శోభ,అస్పత్రి సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## మాకే నామ్‌సే ఏక్ పేడ్ లగావో

*నెల్లికుదురు,జులై 14, ప్రభాతవార్త*



ప్రపంచ పర్యావరణ దినోత్సవం సందర్భంగా భారత ప్రదాని నరేంద్రమోడీ తన తల్లి పేరుతో మొక్కను నాటి ప్రతి ఒక్కరు మొక్కను నాటాలని పిలుపునిస్తూ ప్రారంభించిన మాకే నామ్‌సే ఏక్ పేడ్ లగావో (మీ పేరుమీద ఒక మొక్కను నాటండి) అనే కార్యక్రమంలో బాగంగా మండల కేంద్రంలోని మోడల్ స్కూల్‌లో మొక్కలు నాటే కార్యక్రమాన్ని చేపట్టినట్లు పాఠశాల ప్రిన్సిపాల్ ఉపేందర్‌రావు తెలిపారు. సోమవారం విలేకరులతో మాట్లాడుతూ....పర్యావరణాన్ని సమతుల్యం చేయడానికి ప్రతి ఒక్కరు మొక్కలు నాటి పచ్చధనాన్ని పెంపొందించుకోవడం మంచిదని,విద్యార్దులు చిన్న తనం నుండే మొక్కలు నాటడం వాటిని సంరక్షించుకోవడం వంటి పర్యావరణ కార్యక్రమాలు చేపట్టాలని సూచించారు. ఉపాద్యాయులు ఎండి నూరుద్దీన్,రాం నర్సయ్య, సతీష్, సిఎచ్‌హ జ్యోతి,నాగ మోహాన్,ఎల్ యుగేందర్, కుటుంబరావు ,సక్రం, కవిత, నభీ,నవీన్‌కుమార్, షహనాజ్,లక్ష్మన్ సింగ్,అజయ్ సుల్దానా, వ్యాయామ ఉపాద్యాయులు కొంరయ్యలతోపాటు విద్యార్దులు తల్లితండ్రులు స్వర్ణలత నాగేంద్రప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# తొర్రూరు వార్త

## కార్యకర్తలు కష్టం వస్తే కంటికి రెప్పలా కాపాడుకుంటా

### మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్

*నరసింహుల పేట... జూలై 14 ప్రభాతవార్త*



డోర్నకల్ నియోజకవర్గంలో కార్యకర్తలకు కష్టం వస్తే కంటికి రెప్పలా కాపాడుకొని ఆదుకుంటానని మాజీ ఎమ్మెల్యే డీఎస్ రెడ్యానాయక్ అన్నారు. సోమవారం మండలంలోని పడమటి గూడెం గ్రామానికి చెందిన పిట్టల లచ్చమ్మ మృతి చెందడంతో వారి భౌతికయానికి పూలమాలలు వేసి నివాళులర్పించి అనంతరం ఆయన మాట్లాడుతూ అధికారంలో ఉన్నా లేకపోయినా పదవులు ఉన్నా లేకపోయినా డోర్నకల్ నియోజకవర్గంలోని కార్యకర్తకు ఎలాంటి కష్టం వచ్చినా తాను ముందు ఉండి ఆదుకుంటానని కార్యకర్తలకు భరోసా కల్పించారు ఈ పరామర్శ కార్యక్రమంలో టిఆర్ఎస్ నాయకులు చిమ్మల వెంకట్ రెడ్డి మేకల వెంకన్న మధు రెడ్డి శ్రీశైలం వేదయ్య వీరు లఘుపతి యుగంధర్ యాకన్న రైమాన్ రాములు రజియా ఏకాంతం తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిరంతర ప్రక్రియ

### కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జినుకల రమేష్

*నర్సింహులపేట... జూలై 14 ప్రభాతవార్త*



ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిరంతర ప్రక్రియ అని కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జెనకాల రమేష్ అన్నారు సోమవారం మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఆయన మాట్లాడుతూ గత టిఆర్ఎస్ ప్రభుత్వం అధికారంలో ఏ ఒక్కరికి కూడా రేషన్ కార్డు అందలేదని కాంగ్రెస్ ప్రభుత్వం గత ఎన్నికల్లో ఇచ్చిన హామీ మేరకు హారతి కలిగిన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందిస్తామని ఇచ్చిన మాట ప్రకారం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు అందించడం జరుగుతుందని కేవలం రాజకీయ లబ్ధి కోసం ప్రభుత్వాన్ని బదనం చేయడం కోసం నేటితో రేషన్ కార్డు ప్రక్రియ ముగిస్తుందని ప్రజలను భయభ్రాంతులకు గురి చేస్తున్నారని దీనిని ఎవరు కూడా నమ్మవద్దని ప్రభుత్వం అందించే ప్రతి సంక్షేమ పథకం నిరంతర ప్రక్రియ అని ఆయన ప్రజలకు భరోసా కల్పించారు.

## ప్రజా పాలనలో నూతన రేషన్ కార్డులు మంజూరు

*నర్సింహులపేట... జూలై 14... ప్రభాత వార్త...*



కాంగ్రెస్ పార్టీ ప్రజా పాలనలో గత పది సంవత్సరాల నుండి రేషన్ కార్డు కోసం ఎదురుచూస్తున్న లబ్ధిదారులకు రేషన్ కార్డు మంజూరు చేసి వారి కళ్ళల్లో ఆనందం చూసిన ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని మండల కాంగ్రెస్ పార్టీ యూత్ ఉపాధ్యక్షులు ఓరుగంటి శ్రీకాంత్ రజక అన్నారు. సోమవారం మండలంలోని ఒక ప్రకటనలో ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో ఇచ్చిన ఎన్నికల హామీలో భాగంగా ఇచ్చిన మాట ప్రకారం దరఖాస్తు చేసుకున్న ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసి నేడు పంపిణీ చేయడం పట్ల మండల యూత్ కాంగ్రెస్ పార్టీ పక్షాన కాంగ్రెస్ పార్టీకి కృతజ్ఞతలు తెలియజేశారు.




# మాయమాటలతో మోసం చేస్తున్న కాంగ్రెస్

## మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్

*కేసముద్రం, జూలై 14, ప్రభాతవార్త*

రాష్ట్రంలో అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రభుత్వం మాయమాటలతో ప్రజలను మోసం చేస్తున్నదని మహబూబాబాద్ మాజీ ఎమ్మెల్యే బానోతు శంకర్‌నాయక్ ఆరోపించారు. కేసముద్రంలోని బిఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో సోమవారం నిర్వహించిన కార్యకర్తల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఎన్నికల ముందు ఇచ్చిన హామీలు మరచిపోయి కేవలం కేసిఆర్ కుటుంబంపై ఆరోపణలు చేయడమే పనిగా సిఎం రేవంత్‌రెడ్డి ఆయన మంత్రివర్గం పని చేస్తున్నదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం 18 నెలల కాలంలో రాష్ట్ర ప్రజలకు చేసింది శూన్యమన్నారు. ఎన్నికల ముందు మాజీ సిఎం, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ పలు పార్టీ సభల్లో కాంగ్రెస్ మాయమాటలకు మోసపోవద్దని ప్రజలను హెచ్చరించినా ప్రజలు పెడచెవిన పెట్టి కాంగ్రెస్‌ను గద్దెనెక్కించారని, నేడు అందుకు అవస్థలు పడుతున్నారని అన్నారు. రాష్ట్రంలో 18 నెలల కాలంలో 600 మంది రైతులు మృత్యువాత పడ్డారన్నారు. ఎన్నో పోరాటాలు, ఎందరో అమరవీరుల త్యాగాలతో, కెసిఆర్ పట్టుదలతో సాధించుకున్న తెలంగాణ రాష్ట్రంలో బిఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో ఎంతో అభివృద్ధిని సాధించి అనేక ప్రజా సంక్షేమ పథకాలు అమలు చేయడం జరిగిందన్నారు. రేవంత్‌రెడ్డి ఈరోజు సిఎంగా ఎలా అయ్యాడో ఆత్మవిమర్శ చేసుకోవాలన్నారు. బిఆర్ఎస్ అభివృద్ధిపై రాష్ట్రంలో ఏ సెంటర్‌లోనైనా చర్చకు సిద్ధమన్నారు. గ్రామాలలో కూడా బిఆర్ఎస్ ప్రభుత్వంలో జరిగిన అభివృద్ధి గురించి పార్టీ కార్యకర్తలు ప్రజల ముందు



చర్చించాలన్నారు. స్థానిక ఎన్నికల్లో లబ్ధి పొందేందుకు హడావిడిగా ఇందిరమ్మ ఇళ్లను ప్రారంభించారే తప్ప వాటిని పూర్తి చేసే పరిస్థితులు లేవన్నారు. కొంతమంది నాయకులు బిఆర్ఎస్‌లో పార్టీ పదవులు అనుభవించి కన్నతల్లి లాంటి పార్టీని నేడు విమర్శిస్తున్నారని, అలాంటి వారిని వదిలే ప్రసక్తి లేదని అన్నారు. పార్టీ కొరకు పని చేసే కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని, తగిన గుర్తింపునిస్తామని అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవితపై తీన్మార్ మల్లన్న చేసిన వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. ఇటీవల కేసముద్రం మండలంలో కాంగ్రెస్ పాలకులు చేసిన శంకుస్థాపనలకు సంబంధించిన అభివృద్ధి పనులు బిఆర్ఎస్ ప్రభుత్వంలో మంజైరైనవేనన్నారు. వచ్చే స్థానిక ఎన్నికల్లో బిఆర్ఎస్ జెండా ఎగురవేయాలన్నారు. ఈ సమావేశంలో పార్టీ మండల అధ్యక్షుడు ఎండి నజీర్‌అహ్మద్, కార్యదర్శి కమటం శ్రీనివాస్‌లతో పాటు నీలం దుర్గేష్, రావుల శ్రీనాథ్‌రెడ్డి, ఊకంటి యాకుబ్‌రెడ్డి, గుగులోత్ వీరు, మోడెం రవీందర్, జాటోతు హరీష్, చిర్ర యాకాంతం, అన్నెపాక వెంకన్న, గుంజపడుగు కొమ్మన్న, తార్‌సింగ్, వివిధ గ్రామాల పార్టీ నాయకులు పాల్గొన్నారు.

## ఎంపి హామీల మేరకు నిధుల విడుదల

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*

పార్లమెంటు ఎన్నికల సందర్భంగా ప్రజలకు ఇచ్చిన హామీలను నెరవేర్చే దిశగా ఎంపి బలరాంనాయక్ కృషి చేస్తున్నారని బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు కత్తి స్వామి, మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ అన్నారు. గూడూరులో సోమవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. రాష్ట్రంలోని ప్రజాపాలన ద్వారా అన్ని వర్గాల వారు సంక్షేమ ఫలాలు పొందుతున్నారని, రాష్ట్ర ఏర్పాటు తార్వత పదేళ్లపాటు పాలన కొనసాగించిన బిఆర్ఎస్ రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మారిస్తే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చిన తర్వాత రేవంత్‌రెడ్డి ప్రభుత్వం ఒక్కొటొక్కటిగా చక్కదిద్దుకుంటూ వస్తున్నదన్నారు. మహబూబాబాద్ నియోజకవర్గంలో ఎంపి బలరాంనాయక్, ఎమ్మెల్యే మురళీనాయక్‌లు ప్రజా సంక్షేమం, అభివృద్ధి కొరకు కృషి చేస్తున్నారన్నారు. గత పార్లమెంటు ఎన్నికల ముందు ఆ తర్వాత గూడూరు మండల ప్రజలకు ఎంపి బలరాంనాయక్ ఇచ్చిన హామీలకు సంబంధించిన పనులు చేపట్టేందుకు ప్రభుత్వ నిధులు మంజూరు చేయించారని తెలిపారు. అభివృద్ధి పనులకు నిధులు విడుదల చేసేందుకు డిప్యూటీ సిఎంను, ఇతర మంత్రులను ఎంపి బలరాంనాయక్ కలిసి మాట్లాడారని, తాము కూడా ఎంపి వెంట వారి వద్దకు వెళ్లామని తెలిపారు. స్థానిక బస్‌స్టాండ్ ప్రాంగణాన్ని సిసి చేసేందుకు రూ.75 లక్షలు, సిహెచ్‌సిని 50 పడకల ఆసుపత్రిగా అభివృద్ధి పరచేందుకు రూ.80 లక్షలు మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా స్థానిక అటవీ కార్యాలయం నుండి



బ్రాహ్మణపల్లి వరకు బిటి రోడ్డు నిర్మాణం కొరకు రూ.2.60 కోట్లు, వెంగంపేట నుండి కోమటిపల్లితండా, మారంగిబోడు తండాలకు రోడ్ల నిర్మాణాల కొరకు రూ.1.60 కోట్లు, భూపతిపేట నుండి సీతానాగారం, లైన్‌తండా మీదుగా గూడూరు వరకు బిటి రోడ్డు పనులకు రూ.7 కోట్లు మంజూరు చేయించినట్లు తెలిపారు. అదేవిధంగా రాళ్లవాగుకు సంబంధించిన మెడిపల్లి కట్టు కాలువ అభివృద్ధికి నిధుల కేటాయింపు కొరకు ఐటిడిఎ పిఒకు ప్రతిపాదించినట్లు తెలిపారు. ఇందిరమ్మ ఇళ్లకు సంబంధించి ఎంపి కోటాలో కూడా త్వరలో నియోజకవర్గానికి 15 వందల ఇందిరమ్మ గృహాలు మంజూరు కానున్నాయని తెలిపారు. ఎంపి చొరవతోనే పెండింగ్‌లో ఉన్న ఎన్‌హెచ్-365 నిర్మాణ పనులు పునఃప్రారంభమయ్యాయని, మండల అభివృద్ధి కొరకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్న ఎంపి బలరాంనాయక్‌కు మండల ప్రజల పక్షాన కృతజ్ఞతలు తెలుపుతున్నామన్నారు. ఈ సమావేశంలో ఎండి యాకుబ్‌పాషా, ఎం అమరేందర్‌రెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు పెసరి శివ, కన్నబోయిన వెంకన్న, హెచ్ శివకృష్ణ, కట్ల విష్ణు, పెదకాసు కుమారస్వామి, కిషన్ తదితరులు పాల్గొన్నారు.

## దాడికి పాల్పడిన వారిని శిక్షించాలి

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*

బిసి బిడ్డ, ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నను టార్గెట్ చేస్తూ అతని క్యూన్యూస్ కార్యాలయంపై దాడి చేసి భయభ్రాంతులకు గురి చేసిన దుండగులను కఠినంగా శిక్షించాలని బిసి రాజ్యాధికార సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి పెద్దకాసు కుమారస్వామి డిమాండ్ చేసారు. ఈ దాడిని యావత్ బిసి సమాజంపై జరిగిన దాడిగా భావిస్తున్నామన్నారు. బిసి సమాజాన్ని చైతన్య పరుస్తున్న తీన్మార్ మల్లన్నను టార్గెట్ చేస్తూ అగ్రవర్ణపార్టీ నాయకురాలు కల్వకుంట్ల కవిత నేతృత్వంలోని జాగృతి సంస్థకు సంబంధించిన



మనుషులు మేడ్చల్ జిల్లా మేడిపల్లిలోని క్యూ న్యూస్ కార్యాలయంపై చేసిన దాడిని తీవ్రంగా ఖండిస్తున్నామన్నారు. దాడులు చేయడం సరైన పద్ధతి కాదని, ఇలాంటివి పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకోవాలని ఆయన డిమాండ్ చేసారు.

## రైతులు అధైర్య పడొద్దు

*కొత్తగూడ ఆగస్టు 14 ప్రభాతవార్త*

గతంలో కంటే ఇప్పుడే ఎక్కువ యూరియా సౌకర్యం కల్పిస్తున్న కాంగ్రెస్ పార్టీపై తప్పుడు ప్రచారాలు చేసి రైతులను ఉసిగొలుపుతున్న బిఆర్ఎస్ పార్టీ నాయకులు మానుకోవాలని బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సుంకరమైన మూవీ అన్నారు. సోమవారం మండల కేంద్రంలో గ్రామపంచాయతీ ఆవరణలో ఆయన మాట్లాడుతూ కొత్తగూడ,గంగారం ఉమ్మడి మండలాల లో ఏకైక సొసైటీ కార్యాలయం ( పోగుళ్ల పల్లి )కలదు ప్రతిరోజు రైతులకు సరిపడా యూరియా దిగుమతి అవుతుంది తెలంగాణ రాష్ట్రం ములుగు నియోజకవర్గంలో తెలంగాణ రాష్ట్ర మంత్రివర్యులు డాక్టర్ అనసూయ సీతక్క ఉమ్మడి మండలాలలో వందల కోట్ల ప్రభుత్వ నిధులతో పలు అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టి పనులు చేస్తుంటే జీర్ణించుకోలేని బిఆర్ఎస్ పార్టీ నాయకులు వారికి విమర్శించే సబ్జెక్టు పరంగా ఏమి దొరకక ఈ ఒక్క యూరియా అనే విషయాన్ని రైతులకు తప్పుడు మాటలు చెప్పి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని ప్రజా నాయకురాలు సీతక్కను ప్రజలలో మంచి పేరును మానసికంగా దెబ్బతీయాలని ఇలా దిగజారుడు రాజకీయాలు చేస్తున్నారన్నారు.గతంలో కంటే నేటికీ యూరియా సౌకర్యం ఉన్నప్పటికీ ముందుగా రానున్న రోజుల్లో ఉపయోగపడే యూరియాను రైతుల కుటుంబంలో ఎన్ని ఆధార్ కార్డులు ఉంటే అన్ని కార్డులను లైన్లో పెట్టి ఇక యూరియా రాదేమోనని అపోహతో నిల్వ చేసుకోవడం కోసం సొసైటీ కార్యాలయం వద్ద బారులు తీరుతున్న రైతులు బిఆర్ఎస్ పార్టీ నాయకులు మాటలు పట్టుకుని రైతులు అధైర్య పడొద్దు మనకు కావలసినంత సౌకర్యంగా యూరియా అందుబాటులో ఉంటుంది అన్నారుతెలిపారు

## అంత్యక్రియలకు ఆర్థికసాయం

*కేసముద్రం, జూలై 14, ప్రభాతవార్త*



కేసముద్రం మున్సిపాలిటీ పరిధిలోని అమీనాపురం శివారు హనుమంతరావు కాలనీకి చెందిన చిరు వ్యాపారి బోశెట్టి శ్రీనివాస్ గుండెపోటుతో మృతి చెందగా ఆయన కుటుంబ సభ్యులను గోపా డివిజన్ అధ్యక్షుడు చిలువేరు సమ్మయ్యగౌడ్ పరామర్శించారు. చిరువ్యాపారి మృతదేహాన్ని సందర్శించి నివాళులర్పించారు. అంత్యక్రియల ఖర్చుల నిమిత్తం రూ.5వేలు ఆర్థికసాయమందించారు. ఈ కార్యక్రమంలో ఎర్రంశెట్టి అశోక్, ఎండి పాషా, నరేష్, సాంబ, ఇమ్రాన్, సురేష్, పవన్, వెంకట్, మహేష్, గణేష్ తదితరులు పాల్గొన్నారు.

## అభివృద్ధి పనుల కోసం పిఓకు వినతి

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*



ఏజెన్సీ ప్రాంతంలోని గూడూరు మండలంలోని వివిధ గ్రామాల్లో అభివృద్ధి పనుల మంజూరు కొరకు ఐటిడిఎ పిఒ చిత్రమిశ్రాకు మాజీ ఎంపిపి నూనావత్ రమేష్‌నాయక్ విజ్ఞప్తి చేసారు. ఈమేరకు సోమవారం పిఒను కలిసి వినతిపత్రం అందజేసారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గూడూరుతో పాటు పలు గ్రామాలు, తండాల్లో దాదాపు కోటి రుపాయల వ్యయంతో సిసి రోడ్డు నిర్మాణాలకు రూపొందించిన ప్రతిపాదనల ప్రకారం ఐటిడిఎ ద్వారా మంజూరు కోరుతూ పిఒకు విజ్ఞప్తి చేసినట్లు తెలిపారు. తమ ప్రతిపాదన పట్ల పిఒ సానుకూలంగా స్పందించి చర్యలు తీసుకుంటామని చెప్పారని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు ఎండి యాకుబ్‌పాషా, మాధవపెద్ది అమరేందర్‌రెడ్డిలు పాల్గొన్నారు.

## అభివృద్ధిని జీర్ణించుకోలేకనే విమర్శలు

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*

పదేళ్లుగా కేంద్రంలో అధికారంలో ఉన్న బిజెపి, రాష్ట్రంలో అధికారంలో ఉన్న బిఆర్ఎస్ ప్రభుత్వాలు చేయలేని పనులను నేడు కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తుంటే జీర్ణించుకోలేక ఇష్టానుసారంగా మాట్లాడుతున్నారని కాంగ్రెస్‌పార్టీ మండల అధ్యక్షుడు చిట్టె వెంకటేశ్వర్లు, డిసిసి కార్యదర్శి కొమ్మాలు విమర్శించారు. బిఆర్ఎస్ ప్రభుత్వ హయాంలో ఏ ఒక్క కుటుంబానికి రేషన్‌కార్డు ఇవ్వలేదని, నేడు కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం రాష్ట్ర వ్యాప్తంగా 3 లక్షలకు పైగా రేషన్ కార్డులు కొత్తగా ఇస్తున్నదన్నారు. ఎమ్మెల్మే మురళీనాయక్ గూడూరు మండల అభివృద్ధిపై ప్రత్యేక ధృష్టి సారించారన్నారు. మండలానికి రూ.200 కోట్లతో ఇంటిగ్రేటెడ్ స్కూల్ మంజూరు చేయించారని, ఎస్సీ సబ్‌ప్లాన్ తదితర నిధులతో సిసి రోడ్లు, డ్రెయిన్స్, పైపులైన్, జిపి, అంగన్వాడీ భవనాలు నిర్మాణాలు చేపట్టారని తెలిపారు. గూడూరు-కేసముద్రం మధ్య ఫోర్‌లైన్ రోడ్డు నిర్మాణం, పాకాల వాగుపై వంతెన నిర్మాణం చేపట్టేందుకు కృషి చేస్తున్నారన్నారు. నాయకపల్లి-పెనుగొండ డబుల్ రోడ్డు, జగన్నాయకులగూడెం-అర్పనపల్లి రోడ్డు మంజూరు చేయించినట్లు తెలిపారు.

## పుస్తకాలు పంపిణి చేసిన పూర్వ విద్యార్థి

*గూడూరు, జూలై 14, ప్రభాతవార్త*

మండలంలోని చిన్నఎల్లాపురం గిరిజన ప్రాథమిక పాఠశాలకు చెందిన పూర్వ విద్యార్థి యాకుబ్ పాఠశాల విద్యార్థులకు పలకలు, నోట్‌బుక్స్ పంపిణి చేసారు. ఈమేరకు సోమవారం ఆ పాఠశాలలో జరిగిన కార్యక్రమంలో పాల్గొన్న యాకుబ్ పాఠశాల నిర్వహణ తీరును అభినందించారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ బాలు, హెచ్ఎం గుగులోతు నర్సింహ, ఉపాధ్యాయులు పాపారావు, వినోద, గ్రామస్తులు వెంకట్రాం, కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

# ఎన్ఏఎస్ ఫలితాల్లో జనగామకు చోటు

**- జిల్లా విద్యాశాఖను బలోపేతం చేసిన కలెక్టర్**

**- ఘనంగా సన్మానించిన విద్యాశాఖ అధికారులు**

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

రాష్ట్ర ప్రభుత్వం విద్యా, వైద్యానికి అధిక ప్రాధాన్యత ఇస్తుందని, ప్రైవేటుకు దీటుగా





ప్రభుత్వ పాఠశాలలో మెరుగైన విద్య అందిస్తున్న క్రమంలో విద్యార్థుల్లో దాగి ఉన్న ప్రతిభను వెలికి తీయాల్సి న అవసరం ఉన్నదని జిల్లా కలెక్టర్ షేక్ రిజ్వాన్ భాషా అన్నారు. ఎన్ఏఎస్ ఫలితాల్లో దేశవ్యాప్తంగా అత్యుత్తమ ప్రతిభ కనబర్చిన 50జిల్లాలో జనగామకు చోటు దక్కిన నేపథ్యంలో నిత్యం సమీక్షలు, సందర్శనలతో జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువుతున్న విద్యార్థుల ఉజ్వల భవిష్యత్తుకు దిశా నిర్దేశంచేస్తున్న కలెక్టర్ రిజ్వాన్ భాషాను సోమవారం కలెక్టరేట్‌లోని కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా విద్యాశాఖ అధికారులు ఘనంగా సన్మానించారు. నిరంతరం సమీక్షలు, పరిశీలనలతో జిల్లా విద్యాశాఖకు దేశ వ్యాప్తంగా వివిధ అంశాల్లో మంచి ర్యాంకులు వచ్చేలా చేసిన కలెక్టర్‌కు డీఈవో దర్శనం భోజన్న, జిల్లావిద్య శాఖ సిబ్బంది ధన్యవాదాలు తెలిపారు. అనంతరం కలెక్టర్, అదనపు కలెక్టర్లతో కేక్‌ను కట్ చేశారు. అనంతరం శాలువలతో ఘనంగా సత్కరించారు. ఎన్ఏఎస్ ఫలితాల్లో జనగామ 50ఉత్తమ జిల్లాల్లో చోటు రావడానికి గల కారణాలను కలెక్టర్ రిజ్వాన్‌బాషా వివరిస్తూ ప్రభుత్వ పాఠశాలలో చదివే నిరుపేద విద్యార్థులకు బంగారు భవిష్యత్తు కల్పించాలన్న ప్రభుత్వ సంకల్పానికి అనుగుణంగా పాఠ్యాంశాల బోధన తీరు ఉండాలని, కార్యాచరణ రూపొందించామని, ప్రతి విద్యార్థిలో అంతర్గతంగా ప్రతిభ దాగి ఉంటుందన్నారు. ఉపాధ్యాయులు వారి బోధన తీరుతో వారిలో ఉన్న సామర్థ్యాలు గుర్తించినప్పుడు అవి బయటకు వస్తాయన్నారు. ఇందులో భాగంగానే ఎన్ఏఎస్ పరీక్ష కోసం ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామని, వివిధ శిక్షణా కార్యక్రమాల ద్వారా ఉపాధ్యాయులకు సాధికారత కల్పించి ప్రశ్నల నిధిని తయారీ చేసి సబ్జెక్ట్ ఫోరమ్‌ల ద్వారా ఉపాధ్యాయులకు క్రమం తప్పకుండా ఆన్‌లైన్ సెషన్‌లను ఏర్పాటు చేశామన్నారు. పాఠశాల స్థాయిలో నిర్వహించిన ఎన్ఏఎస్ సంసిద్ధత కార్యక్రమాలను నిర్వహించి నిరంతర మూల్యాంకనం కోసం వారాంతపు స్లిప్‌టెస్ట్‌లు నిర్వహించి తరగతి స్థాయిలో ప్రతీరోజు నమూనా ప్రశ్నలు చర్చించడం, ఉపాధ్యాయులచే విద్యార్థుల దత్తత, మార్గదర్శకత్వం, ఎన్ఏఎస్ పై ప్రత్యేక తరగతులు నిర్వహించామని తెలిపారు. ప్రతి నెలా పాఠశాల సముదాయస్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి ఈ సమావేశాలలో ఎన్ఏఎస్ మోడల్ ప్రశ్నపత్రాల తయారీ అలాగే చర్చ, ముఖ్యమైన అధ్యాయాలపై విద్యార్థులు దృష్టి సారించేలా చేశామన్నారు. ప్రతి నెలలో మండలస్థాయి సమీక్ష సమావేశాలు నిర్వహించి జిల్లా స్థాయిలో అధికారుల నిరంతర పర్యవేక్షణ ఉండాలని ఆదేశించామన్నారు. ఎన్ఏఎస్ సర్వే కోసం నిర్దేశించిన మూల్యాంకన పద్ధతులను అనుసరించి ఎన్ఏఎస్ రాష్ట్ర స్థాయి మాక్‌టెస్ట్‌ల నిర్వహణ జరిగిందన్నారు. డీఆర్‌పీలు రూపొందించిన ప్రత్యేక సాధన సామగ్రి చాలా ఉపయోగ పడిందన్నారు. సీనియర్ ప్రధానోపాధ్యాయులు, డీఆర్‌పీలతో కూడిన ప్యానెల్ పర్యవేక్షణ బృందాలతో ఎప్పటికప్పుడు తనిఖీలు నిర్వహించి వారితో ఎన్ఏఎస్ పరీక్షలపై సంపూర్ణ అవగాహన పరిచామన్నారు. ప్యానెల్ తనిఖీ సభ్యుల ద్వారా (ఆన్ ది స్పాట్)లో ఎన్ఎఎస్ ప్రశ్నల సరళిపై చర్చించి వారి ద్వారా విద్యార్థుల్లో సామర్థ్య నిర్మాణం చేశామన్నారు. లెర్నింగ్ మేనేజ్‌మెంట్ సిస్టమ్, ఓపెన్ ఎడ్యుకేషన్ రిసోర్సెస్, టీ-సాట్ లైవ్ ఎక్స్‌పర్ట్ మార్గదర్శకత్వంతో ఎన్ఏఎస్ సంసిద్ధత కోసం ఐసీటీ పరిజ్ఞానాన్ని వినియోగాన్నీ పెంచామని తెలిపారు. తల్లిదండ్రులు- ఉపాధ్యాయ సమావేశాలలో (పీటీఎంలు) తల్లిదండ్రులలో ఎన్ఎఎస్ పై అవగాహనను పెంపొందించి వారి పిల్లలు ఇంటి వద్ద చదివేటట్లుగా తీరిదిద్దామన్నారు. అదేవిధంగా విద్యార్థుల గైర్హాజరు తగ్గించి ఎన్ఎఎస్ సంసిద్ధత కోసం విద్యార్థులను ఉపాధ్యాయులు దత్తత తీసుకున్నారన్నారు. ఉపాధ్యాయులచే క్రమం తప్పకుండా పర్యవేక్షణ కోసం విద్యార్థులతో వాట్సాప్ గ్రూపులను సృష్టించి ఎన్ఏఎస్‌పరీక్ష పట్ల భయాన్ని తగ్గించడానికి ప్రత్యేక కార్యక్రమాలను నిర్వహించామన్నారు. జిల్లాస్థాయిలో ప్రత్యేకంగా నమూనా పరీక్షలు నిర్వహించి విద్యార్థులతో నేరుగా సంభాషించడానికి వర్చువల్ సమావేశాలు నిర్వహించామని తెలిపారు. ముఖ్యంగా 3వ తరగతి విద్యార్థులలో పఠన నైపుణ్యాలను పెంపొందించడానికి రీడింగ్ రైటింగ్ ఎక్సలెన్స్ ప్రోగ్రామ్‌లు ఏర్పాటు చేశామన్నారు. నవంబర్ 15, 2024 నుండి ప్రత్యేక అధ్యయన తరగతులు నిర్వహించి ఆ సమయంలో అన్ని పాఠశాలల్లో ఎన్ఎఎస్ నమూనా ప్రశ్నలను రోజువారీ సాధన చేపించామన్నారు. ఈ సందర్భంగా ఈ మంచి ఫలితాలు రావడానికి క్షేత్ర స్థాయిలో కృషి చేసిన ఉపాధ్యాయులను, ప్రధానోపాధ్యాయులను అభినందించారు. అలాగే డీఈఓ భోజన్న, జిల్లా విద్య శాఖ ధికారులను కూడా కలెక్టర్ ప్రత్యేకంగా అభినందనలు తెలిపారు.

## ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తే కఠిన చర్యలు

**-జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే**

*ప్రభాతవార్త, జయశంకర్ భూపాలపల్లి జిల్లా బ్యూరో*



అనధికార చిట్ ఫండ్స్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం చేస్తూ, ప్రజలను ఇబ్బందులకు గురిచేస్తున్న సంబంధిత వ్యక్తులపై చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పీ కిరణ్ ఖరే హెచ్చరించారు. సోమవారం ప్రజా దివాస్ కార్యక్రమంలో భాగంగా జిల్లా నలుమూల నుంచి వచ్చిన 24 మంది బాధితులు ఎస్పీని కలిసి తమ సమస్యలు తెలిపారు. ఈ సందర్భంగా పలువురు బాధితులు అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ ఆగడాలపై ఎస్పీకి పిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ..జిల్లాలో అనుమతుల్లేని, అనధికార చిట్ ఫండ్ ఫైనాన్స్, దందాలు చేసే వారిపై కేసుల నమోదుతో పాటు చట్ట పరంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనధికార చిట్ ఫండ్, అక్రమ ఫైనాన్స్ వ్యాపారం వల్ల ఇబ్బందులు ఎదుర్కొనే జయశంకర్ భూపాలపల్లి జిల్లా ప్రజలు తమ సమస్యలను సిసిఎస్/ టాస్క్ ఫోర్స్ ఇన్స్‌పెక్టర్‌కు 8712658108కు ఫోన్ ద్వారా తెలుపవచ్చని ఎస్పీ పేర్కొన్నారు. పేదలు, సామాన్య ప్రజలు ఇబ్బందులకు గురికావద్దనేది పోలీసు శాఖ అభిమతమని ఎస్పీ స్పష్టం చేశారు.

## కలెక్టరేట్ విచ్చేసిన సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ

*ప్రభాతవార్త ప్రతినిధి, జనగామ :*

జనగామ జిల్లా కలెక్టర్ కార్యాలయానికి సోమవారం సీఎం ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రి విచ్చేసారు. ఈసందర్భంగా కలెక్టర్ షేక్ రిజ్వాన్‌బాషా ప్రిన్సిపల్ సెక్రటరీ శేషాద్రికి ఘనస్వాగతం పలికారు. అనంతరం అనంతరం ఇటీవల ఎన్ఎఎస్ ఫలితాల్లో దేశంలో ఎంపిక అయిన 50జిల్లాలో జనగామకు చోటు దక్కిన నేపథ్యంలో నాస్(ఎన్ఎఎస్) పరీక్ష కోసం కలెక్టర్ ఆదేశాల మేరకు రూపొందించిన కార్యాచరణను, క్షేత్ర స్థాయిలో వివిధ పాఠశాలలో ఎలా అమలు చేసారో పీపీటీ ద్వారా విద్యాశాఖ అధికారులు ప్రిన్సిపల్ సెక్రటరీకి తెలియజేశారు. అనంతరం కలెక్టర్ ప్రిన్సిపల్ సెక్రటరీకి స్వయంగా కలెక్టరెట్‌లోని వివిధ విభాగాల అధికారులను, ఎక్కడెక్కడ ఏశాఖకి ఛాంబర్‌లు కేటాయించారో తదితర అంశాలను వివరించారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్లు పింకేష్‌కుమార్, రోహిత్‌సింగ్, స్పెషల్ డిప్యూటీ కలెక్టర్లు సుహాసిని, ఆర్డీవోలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.



# మండల పరిపాలనకు ఆధునిక భవనాలు నిలవనున్నాయి

**-రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు**

**-ఎంపిడిఓ, పిఏసిఎస్ కార్యాలయాల నూతన భవనాలు ప్రారంభం**

**-అటవీ శాఖ ఆధ్వర్యంలో వన మహోత్సవం**

**-మండల పరిషత్‌లో శ్రీపాదరావు విగ్రహా ఆవిష్కరణ**

*మహాముత్తారం, జూలై 14, ప్రభాతవార్త*

రాష్ట్ర ఐటీ, పరిశ్రమలు మరియు శాసనసభా వ్యవహారాలు శాఖల మంత్రి దుద్దిళ్ళ శ్రీధర్ బాబు



మహాముత్తారం మండలంలో పలు అభివృద్ధి కార్యక్రమాల్లో పాల్గొన్నారు. ఈ సందర్భంగా రూ.1.20 కోటి వ్యయంతో నూతనంగా నిర్మించిన ఎంపీడీవో కార్యాలయ భవనాన్ని, అలాగే 73.50 లక్షలతో నిర్మించిన సహకార గోదాము, కార్యాలయ నూతన భవనాన్ని మంత్రి, జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ ప్రారంభించారు. మండల పరిషత్ కార్యాలయంలో దివంగత నేత ఉమ్మడి రాష్ట్ర మాజీ శాసన సభాధిపతి దుద్దిళ్ల శ్రీపాదరావు విగ్రహాన్ని మంత్రి శ్రీధర్‌బాబు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ..ఆధునిక సదుపాయాలతో రూపొందిన ఈ భవనాలు మండల పరిపాలనకు, వ్యవసాయ సహకార సేవలకి ఎంతో ఉపయోగకరంగా నిలవనున్నాయని మంత్రి తెలిపారు. అంతకు ముందు అటవీశాఖ ఆధ్వర్యంలో వనమహోత్సవం కార్యక్రమంలో మంత్రివర్యులు పాల్గొని మొక్కలు నాటి, పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ బాధ్యతగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు. అనంతరం మహిళా శక్తి కుట్టు కేంద్రాన్ని పరిశీలించారు. మహిళలకు టైలరింగ్ లో మెలకువలు నేర్పేందుకు అనుభవజ్ఞులతో శిక్షణా కార్యక్రమాలు నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమాలలో సబ్ కలెక్టర్ మయాంక్ సింగ్, తహసీల్దార్ శ్రీనివాస్, ఎంపిడిఓ శ్రీనివాస రావు, సహకార అధికారి వాలియా నాయక్, అసిస్టెంట్ రిజిస్టర్ రాజు, సీనీయర్ ఇన్స్‌పెక్టర్ రిలీజ్ రెడ్డి, జూనియర్ ఇన్స్‌పెక్టర్ ఎల్లయ్య, వ్యవసాయ శాఖ ఏడీఏ బాబు, వ్యవసాయ శాఖ అధికారి గడ్డం అనూష, కెడిసిసి కాటారం బ్రాంచ్ మేనేజర్ హరి రామ్ నాయక్, సూపర్‌వైజర్ వెన్నపురెడ్డి రాజిరెడ్డి, పిఏసీఎస్ వైస్ చైర్మన్ అనిల్ రెడ్డి, పిఏసిఎస్ డైరెక్టర్‌లు ఇనుగొండ వెంకటరెడ్డి, తూటి భాస్కర్ రెడ్డి, కొడపర్తి శ్రీశైలం, లింగమల్ల చిన్న రాజయ్య, అజ్మీర సుజాత, సిఈఓ మార్క శ్రీధర్, శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.